శుక్రవారం
21•2•2020
కరీంనగర్
• వెల. రూ. 6.50
• సంపుటి 9 • సంచిక 237
• పేజీలు : 14 + 16

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

మీ ఊరికి మీరే కేసీఆర్

ముఖ్యమంత్రి ఆలోచనా విధానంతో మీరు పనిచేయాలి • సర్పంచ్‌లు క్రియాశీలకంగా వ్యవహరించాలి • మార్పును శాశ్వతం చేయాలి

రాజన్నసిరిసిల్ల జిల్లాకేంద్రంలో నిర్వహించిన పంచాయతీరాజ్ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

సేవచేస్తేనే ప్రజలు శాశ్వతంగా గుర్తుంచుకొంటారు

- పనిచేయకుంటే పదవులు ఊడుతాయి
- ప్రభుత్వంపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉన్నది
- మార్చిలో గ్రామాల్లో సీఎం కేసీఆర్ ఆకస్మిక తనిఖీలు
- సిరిసిల్ల పంచాయతీరాజ్ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్

సిరిసిల్ల, నమస్తే తెలంగాణ:

'అభివృద్ధి విషయంలో మీ ఊరికి మీరే ఓ కేసీఆర్ కావాలి. గ్రామాలను బాగుచేసుకోవాలనే పట్టుదల ఉండాలి. బాగుచేస్తేనే ప్రజలు హర్షిస్తారు. సీఎం కేసీఆర్ ఆలోచనావిధానంతో పని చేయాలి. 70 ఏండ్లుగా పల్లెలన్నీ చెత్తకుప్పలుగా మారాయి. పల్లెప్రగతితో గ్రామాల్లో మార్పు వచ్చింది. ఈ మార్పును శాశ్వతంగా కొనసాగించాలి. ముఖ్యంగా గ్రామాల్లో సర్పంచ్‌లు క్రియాశీలకంగా వ్యవహరించాలి. అంకితభావంతో పని చేయాలి. గ్రామాల్లో అన్ని రకాల సేవలను అందిస్తేనే ప్రజలు శాశ్వతంగా గుర్తుంచుకొంటారు' అని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కే తారకరామారావు ఉద్బోధించారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పంచాయతీరాజ్ సమ్మేళనానికి మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులకు దిశానిర్దేశంచేశారు. స్వరాష్ట్ర సాధన అనంతరం కొత్త జిల్లాలను, కొత్త డివిజన్లను, కొత్త మండలాలను ఏర్పాటుచేసుకొని బ్రహ్మాండంగా ముందుకు వెళ్తున్నామన్నారు. వీటికోసం శాశ్వత భవనాల నిర్మాణం, పాలనా యంత్రాంగం సమకూర్చుతో ప్రజలకు పాలన చేరువయ్యేలా సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని చెప్పారు. ప్రజలకు సీఎం కేసీఆర్ పాలనపై సంపూర్ణ విశ్వాసం ఉన్నదని.. పనిచేసే ముఖ్యమంత్రిగా ప్రజల హృదయాల్లో సీఎం

మిగతా 2వ పేజీలో

పారిశ్రామిక కారిడార్లకు ఏదీ మద్దతు?

కొత్త రాష్ట్రమైనా ఊతమివ్వని కేంద్రప్రభుత్వం

- రహదారి పారిశ్రామికవాడలకోసం రాష్ట్ర విజ్ఞప్తులు బుట్టదాఖలు
- పలుమార్లు కేంద్రానికి సీఎం కేసీఆర్ లేఖలు
- కేంద్ర మంత్రులు, అధికారులకు విజ్ఞప్తులు చేసిన మంత్రి కేటీఆర్
- రెండు కారిడార్లకోసం రూ.69 వేల కోట్ల అంచనాలతో సమగ్ర ప్రణాళిక
- 16 జిల్లాల్లో లక్షలమందికి ఉపాధి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

ఒక రాష్ట్రం ఏర్పడిన అనతికాలంలోనే వివిధ రంగాల్లో సమాంతరంగా పురోగమించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తుంటే.. ఆ రాష్ట్రానికి అన్నివిధాల చేయూతనివ్వడం సమాఖ్య వ్యవస్థలో కేంద్రం విధి. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితే.. అది దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక భూమిక నిర్వహిస్తుందన్నది నిర్వివాదం. కానీ, దురదృష్టవశాత్తూ.. మనదేశంలో కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రాలను రాజకీయకోణంలో చూడటం తప్ప సమాఖ్యస్ఫూర్తిని ప్రదర్శించడంలేదు. తెలంగాణ రాష్ట్రం 2014లో ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆరున్నర దశాబ్దాల వంచిత

మిగతా 4వ పేజీలో

వేగంగా డౌన్‌లోడ్

బ్రాడ్‌బ్యాండ్ డౌన్‌లోడ్‌లో 66వ స్థానంలో భారత్

మొబైల్ బ్రాడ్‌బ్యాండ్, ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్ డౌన్‌లోడ్‌లో హైదరాబాద్‌ది మూడోస్థానం

ఓక్లా స్పీడ్‌టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్ అధ్యయనంలో వెల్లడి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:



ఇంటర్నెట్ అనేది ప్రస్తుతం ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగమైపోయింది. మొబైల్, టీవీలు, కంప్యూటర్ల ద్వారా ఇంటర్నెట్ వినియోగం ప్రజలకు అత్యంత చేరువైంది. ఈ క్రమంలో ఇంటర్నెట్ స్పీడ్ విషయంలో వినియోగదారులు ఎంతో శ్రద్ధ వహిస్తుంటారు. ఇంటర్నెట్ స్పీడ్ ఏమాత్రం తగ్గినా అసంతృప్తి వ్యక్తం చేస్తారు. ఈ మేరకు ప్రపంచవ్యాప్తంగా దేశాలు, రాష్ట్రాలవారీగా ఇంటర్నెట్ ద్వారా డౌన్‌లోడ్‌చేసే వేగంపై ఓక్లా స్పీడ్‌టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్ అధ్యయనంచేసింది. 87.01 ఎంబీపీఎస్ స్పీడ్‌తో మొబైల్ డౌన్‌లోడ్ క్యాటగిరీలో యూఏఈ మొదటిస్థానంలో నిలువగా, 202.21 ఎంబీపీఎస్ స్పీడ్‌తో ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్ డౌన్‌లోడ్ క్యాటగిరీలో సింగపూర్ మొదటిస్థానంలో నిలిచినట్టు సర్వేలో వెల్లడైంది. భారత్ మాత్రం మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ క్యాటగిరీలో 128వ స్థానంలో, ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్ క్యాటగిరీలో 66వస్థానంలో నిలిచింది. ఈ సర్వే ప్రకారం ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్ డౌన్‌లోడ్ స్పీడ్ క్యాటగిరీలో దేశంలో చెన్నై నగరం మొదటిస్థానంలో నిలువగా, బెంగళూరు రెండోస్థానంలో, హైదరాబాద్ మూడోస్థానంలో నిలిచాయి. చెన్నైలో 51.07 ఎంబీపీఎస్ నమోదుకాగా, బెంగళూరులో 42.50 ఎంబీపీఎస్, హైదరాబాద్‌లో 41.68 ఎంబీపీఎస్ నమోదైంది. ఈ క్యాటగిరీలో 20.10 ఎంబీపీఎస్‌తో నాగ్‌పూర్, 22.78 ఎంబీపీఎస్‌తో పుణె, 23.20 ఎంబీపీఎస్‌తో కాన్పూర్ నగరాలు చివరి మూడుస్థానాల్లో నిలిచాయి. మొబైల్ డౌన్‌లోడ్ క్యాటగిరీలోనూ హైదరాబాద్ (11.48 ఎంబీపీఎస్‌తో) మూడోస్థానంలోనే నిలిచింది. 11.87 ఎంబీపీఎస్‌తో ముంబై నగరం

మిగతా 4వ పేజీలో

గురువారం బేగంపేటలో వేములవాడకు హెలికాప్టర్ సర్వీసును ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్. చిత్రంలో వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ దంపతులు, పర్యాటకసంస్థ చైర్మన్ పన్యాల భూపతిరెడ్డి, ఏవియేషన్ డైరెక్టర్ భరత్‌రెడ్డి

వేములవాడకు హెలికాప్టర్ సేవలు

- మహాశివరాత్రి కోసం అందుబాటులోకి తెచ్చిన పర్యాటకశాఖ
- ప్రారంభించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మూడు ప్యాకేజీలుగా 23వరకు సర్వీసులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మహాశివరాత్రిని పురస్కరించుకొని రాష్ట్రప్రభుత్వం తొలిసారి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడకు హెలికాప్టర్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ.. తెలంగాణ స్టేట్ ఏవియేషన్ కార్పొరేషన్ సహకారంతో ఈ సర్వీసును ప్రారంభించింది. గురువారం బేగంపేట విమానాశ్రయంలో పర్యాటక అభివృద్ధిసంస్థ చైర్మన్ పన్యాల భూపతిరెడ్డి, వేములవాడ

మిగతా 4వ పేజీలో

గోడకు తలబాదుకున్న వినయ్

జైల్లో నిర్భయ దోషి మరో ఎత్తుగడ.. స్వల్పగాయాలు

ఆరోగ్యపరిస్థితిపై నివేదిక కోరిన ఢిల్లీ కోర్టు

5

చికెన్ ధరలు (వెన్‌కాబ్) (రూ.)			
ఫారంధర	54.00	రిటైల్ లైవ్	76.00
డ్రెస్‌డ్	110.00	స్కిన్‌లెస్	125.00

గుడ్ల ధరలు (వందకు) (రూ.)			
హైదరాబాద్	340.00	రంగారెడ్డి	340.00
మెదక్	340.00	కరీంనగర్	343.00
వరంగల్	343.00	డజన్ ధర	60.00

సహకార బ్యాంకుల ఎన్నికలకు షెడ్యూల్

28న డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్ల ఎన్నిక

29న కొలువుదీరనున్న పాలకవర్గాలు

2

గవర్నర్ మహాశివరాత్రి శుభాకాంక్షలు

ప్రేమానురాగాలతో ముందుకుసాగాలని ఆకాంక్ష

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ శుభాకాంక్షలు తెలిపారు. లక్షల మంది శివభక్తులకు అత్యంత ముఖ్యమైన పండుగ మహాశివరాత్రి అని పేర్కొన్నారు. అందుకే ఈ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొంటారని తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అందరూ ప్రేమానురాగాలు, సోదరభావం, మంచి ఆలోచనతో ముందుకుసాగాలని ఆకాంక్షించారు.

వేములవాడకు శివరాత్రి శోభ

పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

వేములవాడ, నమస్తే తెలంగాణ/కల్లరల్: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న సన్నిధిలో గురువారం శివరాత్రి జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. మొదటిరోజు దాదాపు 50 వేల మందికిపైగా దర్శించుకొన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా స్వామివారి గర్భాలయంలో జరిగే అభిషేక పూజలను రద్దు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి శుక్రవారం పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఉదయం 8 గంటలకు మంత్రులు కే తారకరామారావు, వీ శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్‌తోపాటు వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబుతో కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

పార్కుల్లో 'పంచతత్వ వాక్' ఏర్పాటుచేయండి

ట్విట్టర్ ద్వారా అధికారులకు మంత్రి కేటీఆర్ సూచన

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన మున్సిపల్ పార్కుల్లో పంచతత్వ వాక్ (ఆక్యుప్రెషర్ వాక్)ను ఏర్పాటుచేయాలని అధికారులకు మంత్రి కేటీఆర్ సూచించారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులో మొదటిసారి పంచతత్వ వాక్‌ను ఏర్పాటుచేయడాన్ని ట్విట్టర్ ద్వారా అభినందించారు. 'హైదరాబాద్ పరిధిలో ఉన్న అన్ని జోన్లలోని పార్కులతోపాటు ఇతర ప్రధాన మున్సిపల్ కార్పొరేషన్లలోని పార్కుల్లో కూడా పంచతత్వ వాక్‌లను ఏర్పాటుచేసేందుకు ప్రణాళిక రూపొందించాలని ట్వీట్ చేశారు.

రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు

మీ ఊరికి మీరే కేసీఆర్

రాజేశ్వరరావు పెద్దకర్మకు హాజరైన సీఎం కేసీఆర్

అల్వాల్: ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు గురువారం తన రెండో సోదరి భర్త దివంగత రాజేశ్వరరావు పెద్దకర్మకు హాజరయ్యారు. హైదరాబాద్ ఓల్డ్ అల్వాల్ సాయిబాబాకాలనీ గరుడాద్రి నిలయంలో నివాసం ఉండే పర్వతనేని రాజేశ్వరరావు ఈ నెల 8న కన్నుమూశారు. ఆయన స్వగృహంలో నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజ్యసభసభ్యుడు సంతోష్‌కుమార్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

సహకారబ్యాంకుల ఎన్నికలకు షెడ్యూల్

- 28న డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్ల ఎన్నిక
- 29న కొలువుదీరనున్న పాలకవర్గాలు
- సహకారశాఖ నోటిఫికేషన్ జారీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: జిల్లా కేంద్ర సహకారబ్యాంకు పాలకవర్గాల ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర సహకారశాఖ షెడ్యూల్ నోటిఫికేషన్‌ను విడుదలచేసింది. డీసీసీబీలలో 16 మంది, డీసీఎంఎస్‌లలో ఆరుగురు డైరెక్టర్లను ఎన్నుకొనేందుకు ఈ నెల 28న పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ నెల 25న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉంటుంది. అదే రోజు మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు నామినేషన్ల పరిశీలన, మధ్యాహ్నం 3:30 నుంచి సాయంత్రం 5 గంటలవరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువిస్తారు. అనంతరం అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తారు. ఈ నెల 28న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు పోలింగ్, అనంతరం ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తారు. 29న జిల్లా కేంద్ర సహకారబ్యాంకు (డీసీసీబీ)ల పాలకవర్గాలను ఎన్నుకోనున్నారు. రాష్ట్రంలోని 9 డీసీసీబీ, జిల్లా కేంద్ర సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీసీఎంఎస్)లకు ఎన్నికలు జరుగనున్నాయి. షెడ్యూల్ ప్రకారం డీసీసీబీ, డీసీఎంఎస్ పాలకవర్గాల ఎన్నికకు ఈ నెల 22న జిల్లాలవారీగా జిల్లా సహకార సంఘాలు నోటీసులు జారీచేయనున్నాయి. ఈ ఎన్నికల నిర్వహణకు జిల్లాలవారీగా ఎన్నికల అధికారులను నియమిస్తూ గురువారం సహకార శాఖ ఉత్తర్వులను జారీచేసింది. ప్రతి డీసీసీబీ పాలకవర్గంలో 20 మంది డైరెక్టర్లు ఉండగా.. వీరిలో పీఏసీఎస్, ఎఫ్ఎస్‌సీఎస్, ఎల్ఎస్‌సీఎస్‌ల నుంచి 16 మంది డైరెక్టర్లను ఎన్నుకుంటారు. ఎస్సీ 3, ఎస్టీ 1, బీసీ 2, జనరల్ 10 స్థానాలు కేటాయించారు. మరో నలుగురు డైరెక్టర్లను జిల్లాలో క్రియాశీలకంగాఉన్న ఈసీఎస్, సీహెచ్ఎస్, పీడబ్ల్యూసీఎస్, ఎఫ్‌సీఎస్, టీటీసీఎస్, ఎస్‌బీసీఎస్‌లకు కేటాయించారు. వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్‌కు ఒక్కొక్కటి చొప్పున రిజర్వ్‌చేశారు.

జిల్లాలవారీగా సహకార ఎన్నికల అధికారులు

ఆదిలాబాద్	: వీ మురళీధర్‌రావు, డీ కృష్ణ
కరీంనగర్	: సీహెచ్ చంద్రశేఖర్‌రెడ్డి, బుద్ధానాయక్
వరంగల్	: ఎం మద్దిలేటి, పుల్లారావు
ఖమ్మం	: కే మైఖేల్ బోసు, ఏ శ్రీనివాసులు
రంగారెడ్డి	: కే జనార్దన్‌రెడ్డి, పీ నర్సింహారెడ్డి
మహబూబ్‌నగర్	: వై రాజేందర్‌రెడ్డి, ఎం ప్రసాద్‌రెడ్డి
నల్లగొండ	: ఆర్ శ్రీనివాస్‌మూర్తి, వై పరిమళాదేవి
సంగారెడ్డి	: టీ ప్రసాద్, వై పద్మ
నిజామాబాద్	: కే సింహాచలం, మహాత్మ

మొదటిపేజీ తరువాయి...

ఉండిపోయారన్నారు. అభివృద్ధి అంటే కేవలం నిధులు మంజూరుచేయడం కాదని.. ప్రజలకు తగిన మౌలిక వసతులు కల్పించి తద్వారా సుపరిపాలన అందించడమని పేర్కొన్నారు. గ్రామాలను బాగుచేసుకోవడాన్ని ప్రజాప్రతినిధులు బాధ్యతగా భావించడంకోసమే కొత్త పంచాయతీరాజ్ చట్టం, మున్సిపల్ చట్టాలను సీఎం కేసీఆర్ రూపొందించారన్నారు. పల్లెప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలతో గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో అమలుచేస్తే రాష్ట్రం మరింతగా ముందుకు వెళ్తుందని చెప్పారు. పంచాయతీరాజ్ చట్టాన్ని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పూర్తిగా అవగాహన చేసుకోవాలని సూచించారు. ప్రజలకు సేవచేయాలనే పట్టుదల ఉండాలని, పనిచేసిన పాలకులనే ప్రజలు శాశ్వతంగా గుర్తుంచుకొంటారని పేర్కొన్నారు. పనిచేయకుంటే నూతన చట్టం వల్ల పదవి ఊడుతుందని హెచ్చరించారు. ప్రజలకు ప్రభుత్వం ఆశించిన సేవలు అందించకుంటే చట్టం ఊరుకోదని, పదవి పోతే కోర్టులు, సీఎం కేసీఆర్ కూడా కాపాడలేరని స్పష్టంచేశారు. సర్పంచ్‌లు వైకుంఠధామాలు, డంపింగ్‌యార్డ్‌లు, చెత్త తరలించడానికి ట్రాక్టర్లు, నాటిన మొక్కలు బతికించేందుకు చర్యలు, పారిశుద్ధ్యం వంటి పనులను సమర్థంగా చేపట్టాలన్నారు. ప్రతి ఇంటినుంచి తడి, పొడి చెత్తను సేకరించి ట్రాక్టర్లద్వారా డంపింగ్ యార్డ్‌కు తరలించాలని .. వ్యర్థాలనుంచి విద్యుదుత్పత్తిచేసే ప్లాంట్‌కు సీఎం యోచిస్తున్నారని మంత్రి కేటీఆర్ తెలిపారు.

మోహినికుంట మహిళా సంఘం తయారు చేసిన బట్టసంచిని సిరిసిల్ల పంచాయతీరాజ్ సమ్మేళనంలోచూపుతున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో ఎమ్మెల్యేలు రవిశంకర్, బాలకిషన్ తదితరులు

సిరిసిల్లలో నిర్వహించిన పంచాయతీరాజ్ సమ్మేళనానికి హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు

పనిచేయకుంటే తొలగింపే

గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత మెరుగుపడితే ఆహ్లాదంగా ఉంటుందని మంత్రి కేటీఆర్ చెప్పారు. పంచాయతీలకు ప్రభుత్వం ప్రతి నెలా రూ.339 కోట్లు అందిస్తున్నదని గుర్తుచేశారు. ప్రభుత్వ విధానాన్ని పట్టించుకోని పాలకులను తొలగిస్తామని, దీంట్లో రాజకీయ కక్ష సాధింపు లేదని స్పష్టంచేశారు. ముందుగా పనిచేయని టీఆర్ఎస్ పాలకులను తొలగిస్తామన్నారు. గ్రామాల్లో చేపట్టే పనుల విషయంలో యువత, మహిళా, కుల సంఘాలకు బాధ్యతలను అప్పగించాలని సూచించారు. 'గంగదేవిపల్లి, అంకాపూర్ ఆదర్శ గ్రామాల జాబితాలో మీ గ్రామం కూడా చేరాలి. అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషిచేయాలి. ప్రతి ఇంటికీ తాగునీరు, ప్రతి పంటకు సాగునీరు, 24 గంటల కరంట్‌ను అందిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషిచేస్తున్నది. అదేబాటలో ప్రతి గ్రామంలోని పంచాయతీ పాలకవర్గం పనిచేయాలి' అని మంత్రి కేటీఆర్ తెలిపారు. పంచాయతీ పరిధిలో నిర్మాణపనులకు పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేసుకోవాలని, దీని ద్వారా ఇసుక రవాణాకు కళ్లెం వేసినట్లవుతుందన్నారు. ఎన్నికల సీజన్ ముగిసినందున.. పరిపాలనపైనే సీఎం కేసీఆర్ దృష్టి సారించారని చెప్పారు.

1988లోనే హరితహారం చేపట్టిన సీఎం కేసీఆర్

సీఎం కేసీఆర్ 1985లో సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్నకాలంలోనే హరితహారం నిర్వహించేందుకు కృషిచేశారని మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. సిద్దిపేటలో మొక్కలు నాటాలని అకుంఠితదీక్షతో ప్రయత్నించినా నర్సరీలు లేకపోవడంతో, పట్టుబట్టి అటవీశాఖతో మొక్కలను పెంచి 1988లో పదివేల మొక్కలను సిద్దిపేటలో నాటారని వివరించారు. నాటినుంచే పచ్చదనంపై ఆయన ప్రత్యేక శ్రద్ధ కనబరిచారన్నారు. నేడు కేసీఆర్ సంకల్పంతో గ్రామగ్రామానా నర్సరీలను ఏర్పాటుచేసి హరితహారాన్ని పండుగలా నిర్వహిస్తున్నారని తెలిపారు.

మార్చిలో సీఎం ఆకస్మిక తనిఖీ

పల్లెప్రగతి పూర్తయిన గ్రామాల్లో సీఎం కేసీఆర్ మార్చి మొదటివారంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని మంత్రి కేటీఆర్ తెలిపారు. గ్రామాలకు సరిపడా నిధులు అందిస్తుంటే పంచాయితీ పాలకవర్గం తమ వంతు బాధ్యతను తప్పకుండా నిర్వర్తించాలని, లేకుంటే కఠినచర్యలుంటాయని మరోసారి హెచ్చరించారు. ఆయా గ్రామాల అభివృద్ధి రిపోర్టులను సంబంధిత ఎమ్మెల్యేలకు పంపిస్తామని, గ్రామాల అభివృద్ధిపై ఎమ్మెల్యేల బాధ్యత ఉంటుందని స్పష్టంచేశారు. జిల్లా అధికారుల సహకారంతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. అసంపూర్తిగా ఉన్న డంపింగ్‌యార్డ్‌లు, వైకుంఠధామాలను రానున్న వేసవిలో పూర్తిచేయాలన్నారు.

మిషన్ భగీరథ నీరే ముద్దు

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కోట్లు వెచ్చించి మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన తాగునీరు అందిస్తున్నదని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. డబ్బులు ఖర్చుచేసి మినరల్ వాటర్ తాగవద్దని, మిషన్ భగీరథ నీరును తాగాలని ప్రజలకు సూచించారు. దీంతో ప్లాస్టిక్ వాడకం తగ్గించవచ్చని గుర్తుచేశారు. ముస్తాబాద్ మండలం మోహినికుంటలో సర్పంచ్ కల్వకుంట్ల వనజ అధ్వర్యంలో మహిళాసంఘాలు చేసిన బట్టసంచుల గురించి కేటీఆర్ ప్రజాప్రతినిధులకు వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి బట్టసంచులు వాడాలని, అవసరమైతే ప్రజలకు పంపిణీచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, కలెక్టర్ కృష్ణభాస్కర్, జిల్లా రైతు సమన్వయసమితి కన్వీనర్ గడ్డం నర్సయ్య, సెస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు, జిల్లా అధికారులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అత్యవసర వీసాకు సాయం చేయండి

మంత్రి కేటీఆర్‌ను కోరిన గజ్వేల్‌వాసి

యూఎస్ ఎంబసీకి కేటీఆర్ రిక్వెస్ట్ ట్వీట్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: అత్యవసరంగా సహాయం కావాలంటూ ట్విట్టర్‌లో చేసిన విజ్ఞప్తిపై మంత్రి కేటీఆర్ తక్షణమే స్పందించారు. 'అమెరికాలోని డల్లాస్‌లో గుండెపోటుతో నా స్నేహితుడు ప్రశాంత్ మృతిచెందాడు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు ప్రశాంత్ సోదరుడు డల్లాస్ వెళ్లాల్సి ఉంది. వీసాకోసం అతను బేగంపేటలోని యూఎస్ ఎంబసీ వద్ద ప్రయత్నం చేస్తున్నాడు. వీసా త్వరగా వచ్చేలా సహకరించండి' అంటూ మంత్రి కేటీఆర్‌ను గజ్వేల్‌కు చెందిన ఎన్‌సీ సంతోష్ ట్విట్టర్‌లో కోరారు. అత్యవసరాన్ని గుర్తించి వారి కుటుంబానికి సహాయం చేయాలంటూ యూఎస్ ఎంబసీకి మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో విజ్ఞప్తిచేశారు.

గురువారం సిరిసిల్లలో ప్రభుత్వ బాలికల వసతిగృహం సందర్శనకు వెళ్తున్న మంత్రి కేటీఆర్

విద్యార్థులను వేధిస్తే సహించం

- సిరిసిల్ల ఘటన దురదృష్టకరం
- విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉంటది
- మనోధైర్యం కల్పించేందుకు హాస్టళ్లలో ప్రత్యేక శిక్షణ
- సిరిసిల్ల ప్రభుత్వ బాలికల వసతిగృహాన్ని సందర్శించిన పురపాలకశాఖ మంత్రి కేటీఆర్

సిరిసిల్ల టౌన్/ సిరిసిల్ల క్రైం: సిరిసిల్ల బాలికల వసతిగృహంలో ఇటీవల జరిగిన ఘటన దురదృష్టమని.. ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకొన్నదని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కే తారకరామారావు అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పర్యటించిన ఆయన ప్రభుత్వ బాలికల వసతిగృహాన్ని సందర్శించారు. అక్కడి విద్యార్థినులతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఘటనకు సంబంధించిన వివరాలను కనుగొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వసతిగృహంలో జరిగిన ఘటన సభ్యసమాజం హర్షించేది కాదన్నారు. దోషులు ఎవరైనా ఉపేక్షించేదిలేదని స్పష్టంచేశారు. ఈ ఘటనలో నిందితుడైన.. దేవయ్యను వెంటనే పార్టీనుంచి బహిష్కరించామని, పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారని తెలిపారు. వసతిగృహంలో బాలికలకు భరోసా కల్పించామని చెప్పారు. అమ్మాయిలు సమస్యలపై గొంతెత్తి మాట్లాడితేనే ఇటువంటి ఘటనలు పునరావృతం కావని సూచించారు. నిందితుడైన దేవయ్యను కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం చొరువ తీసుకొంటుందని తెలిపారు. దేవయ్యకు పడే శిక్ష.. ఇతరులకు సందేశంగా మారుతుందని చెప్పారు. విద్యార్థినులు కోరినట్టుగా వారికి పక్కాభవనం కట్టిస్తామని, దీంతోపాటు జిల్లాలోని అన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బాలికల వసతిగృహాల్లో ఆత్మరక్షణ కోసం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని కలెక్టర్, ఎస్పీలను ఆదేశించినట్టు వివరించారు. బాలికల వసతిగృహాల్లో ఆత్మస్థైర్యం పెంపొందించేవిధంగా మహిళా అధికారులతోపాటు కామారెడ్డి ఎస్పీ సౌమ్య, ఇతర అధికారులతో శిక్షణ కార్యక్రమాలు నిరంతరం కొనసాగేలా చూస్తామని మంత్రి కేటీఆర్ హామీఇచ్చారు.

త్వరలోనే శిక్షణ ప్రారంభిస్తాం

వేధించినవారికి ఘాటుగా సమాధానం చెప్పటమే కాకుండా దీటుగా ఎదుర్కొనేలా విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యం నింపేలా ఈ శిక్షణ కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి కేటీఆర్ స్పష్టంచేశారు. హాస్టల్ నుంచి వెళ్లిపోయిన అమ్మాయిలు హాస్టల్‌కు తిరిగివచ్చారని, త్వరలోనే పరీక్షలు ఉన్నందున వీరికి ప్రభుత్వపరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరుగకుండా ప్రభుత్వం కఠినచర్యలు తీసుకొంటుందని పేర్కొన్నారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ అంశాన్ని రాజకీయం చేయడం సరికాదని, దుర్మార్గపు చర్యలను ఖండించాల్సిందేనని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ వెంట జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, కలెక్టర్ కృష్ణభాస్కర్, ఎస్పీ రాహుల్‌హెగ్డే, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, టీఆర్ఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి గూడూరి ప్రవీణ్, టీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి తోట ఆగయ్య, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ, తదితరులు ఉన్నారు.

ముహూర్తం

సూర్యోదయం: 6.40 గంటలకు

సూర్యాస్తమయం: 6.12 గంటలకు

వికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, కృష్ణపక్షం త్రయోదశి సాయంత్రం 5.22 వరకు, తదుపరి చతుర్దశి, నక్షత్రం: ఉత్తరాషాఢ ఉదయం 9.14 వరకు, తదుపరి శ్రవణం, అమృతఘడియలు: లేవు, రాహుకాలం: ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 12.27 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 8.58 నుంచి 9.45 వరకు, తిరిగి మధ్యాహ్నం 12.50 నుంచి 1.35 వరకు, వర్జ్యం: మధ్యాహ్నం 1.35 నుంచి 3.19 వరకు.

లోకం పోకడ

కొత్తగా ఈ రోజు జాగారం ఏంది స్వామీ? ఇంటర్‌నెట్, స్మార్ట్ ఫోన్లతో భక్తులకు రోజూ జాగారమే!

పల్లెప్రగతి స్ఫూర్తితో పట్టణప్రగతి

- గొప్ప సంస్కరణల ఘనత సీఎం కేసీఆర్‌దే
- 10% నిధులు పచ్చదనానికి కేటాయించాలి
- పట్టణప్రగతి సమ్మేళనంలో మంత్రి కే తారకరామారావు
- సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ అధికారులు, పాలకవర్గంతో భేటీ

వేములవాడ, నమస్తే తెలంగాణ:

వార్డు సభ్యుని నుంచి మొదలుకొని సీఎం కేసీఆర్ వరకు అందరి ఎజెండా ప్రజా సంక్షేమమేనని ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. 30 రోజుల్లో పల్లెప్రగతిపై ప్రభుత్వం దృష్టిసారించి పరిపాలనలో కొత్త రూపాన్ని పరిచయం చేసిందని చెప్పారు. పల్లెప్రగతి స్ఫూర్తితో పట్టణ ప్రగతిని అమలుచేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని తెలిపారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని మహారాజా ఫంక్షన్‌హాల్‌లో వేములవాడ–సిరిసిల్ల పురపాలక సంఘాల పాలకవర్గం, అధికారులతో పట్టణప్రగతి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎక్కడాలేని పాలనాసంస్కరణలను సీఎం కేసీఆర్ అమలుచేశారని చెప్పారు. 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చడంతోపాటు రాష్ట్రంలో 68 పురపాలక సంఘాలుంటే, 141కి పెంచామని తెలిపారు. 400 ఉన్న మండలాలను 580కి పెంచామని, 12,700 పంచాయతీలను ఏర్పాటుచేశామని గుర్తుచేశారు. సాధ్యమైనంత త్వరగా సంక్షేమపథకాలు క్షేత్రస్థాయికి చేరాలనే ధృడ సంకల్పంతో సీఎం కేసీఆర్ పరిపాలనను చేరువచేశారని కొనియాడారు. దేశంలోనే గొప్ప సంస్కరణలు అమలుచేసిన ఘనత సీఎంకే దక్కుతుందని కొనియాడారు.

వేములవాడ పట్టణ ప్రగతి సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ తదితరులు ఉన్నారు.

పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యం

పురపాలక సంఘం బడ్జెట్‌లో 10 శాతం నిధులను పచ్చదనానికి వెచ్చించాలని మంత్రి కేటీఆర్ సూచించారు. పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలు తడి, పొడిచెత్తను వేరుచేసేలా వార్డుసభ్యులు అవగాహన కల్పించాలని కోరారు. నూతన నిర్మాణాల సమయంలో పాతభవనాల శిథిలాలను రోడ్లపై వేయకుండా చూడాలని చెప్పారు. కూడళ్లలో చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచి ముగ్గులు వేసి మళ్లీ చెత్తవేయకుండా చూడాలని కోరారు. ఆస్తిపన్ను వందశాతం వసూలుచేసి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో మరుగుదొడ్ల నిర్మాణానికి తొలిప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, దవాఖానలు, పాఠశాలల్లోనూ మరుగుదొడ్లను పురుషులకు, మహిళలకు వేర్వేరుగా నిర్మించాలని కోరారు. ఇంటి నుంచి బయటికి వెళ్లేటప్పుడు చేతి సంచి తీసుకెళ్లేలా అలవాటు చేసుకోవాలని ప్రజలకు సూచించాలని అన్నారు. మిషన్‌భగీరథ నీటినే తాగేలా అవగాహన కల్పించాలని చెప్పారు. మాంసం విక్రయదారులతో సమావేశం ఏర్పాటుచేసి వినియోగదారులు స్టీల్ డబ్బాలు తెచ్చుకొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పట్టణప్రగతిపై మున్సిపల్ చైర్మన్లు దృష్టిసారించాలి

వార్డుల్లో సమస్యలను, అభివృద్ధి విషయాలను కౌన్సిలర్లు అధ్యయనం చేస్తారని.. పట్టణప్రగతిపై పురపాలక సంఘం చైర్మన్లు దృష్టిపెట్టాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు. ఆధునిక కూరగాయల మార్కెట్, మాంసం దుకాణాలు, పూల మార్కెట్ ఇలా పరిశుభ్రమైన వాతావరణంలో ప్రజలకు అందేలా చేపట్టాల్సిన పనులపై అధ్యయనం చేయాలని అన్నారు. వైకుంఠధామాల నిర్మాణం స్థలాలను గుర్తించి పూర్తిస్థాయిలో సేవలను అందుబాటులోకి తేవాలని కోరారు. పురపాలక సంఘాల్లో కొత్తచట్టాన్ని అమలుచేశామని గుర్తుచేశారు. ఎన్నికలకు ముందే చట్టంపై అవగాహన తెచ్చుకొని పోటీచేయాలని వివరించామని చెప్పారు. కౌన్సిలర్ తప్పనిసరిగా వార్డు సమగ్రస్వరూపంపై అవగాహన కలిగి ఉండాలని, కొత్త చట్టంలో వార్డు పరిధిలో నాటిన మొక్కల్లో 85 శాతం బతికించాల్సిన బాధ్యత కౌన్సిలర్‌పైనే ఉందని పేర్కొన్నారు. ఇందులో ఒక్కటి తక్కువయినా, మొత్తానికి నాటకపోయినా పదవులు ఊడుతాయని హెచ్చరించారు. వార్డు పరిధిలో వందశాతం పన్నుల వసూలు బాధ్యత కూడా కౌన్సిలర్‌పైనే ఉన్నదని వివరించారు.

75 గజాల్లోపు నిర్మాణానికి అనుమతులు అవసరం లేదు

పురపాలక సంఘం పరిధిలోని 75 గజాలలోపు స్థల యజమాని వ్యక్తిగతంగా స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని పురపాలక సంఘానికి అందజేస్తే ఎలాంటి అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని మంత్రి కేటీఆర్ పునరుద్ఘాటించారు. 75 నుంచి 600 గజాల్లోపు నిర్మాణాలకు కూడా స్వీయధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని, సెట్‌బ్యాక్ సైతం అందులో పొందుపరుచాలని చెప్పారు. స్వీయ ధ్రువీకరణ పత్రం అందజేసి, నిబంధనలను అతిక్రమిస్తే నోటీసులు లేకుండానే భవనాన్ని కూల్చివేసే అధికారం అధికారులకు కొత్త చట్టంలో కట్టబెట్టినట్టు వివరించారు.

రాష్ట్రంలోనే జిల్లాను నంబర్‌వన్ చేద్దాం

రాజకీయాలు ముగిశాయని, నాలుగేండ్ల వరకు ఎలాంటి ఎన్నికలూ లేవని.. ముందున్నది ప్రజాసంక్షేమం, అభివృద్ధేనని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పట్టణ ప్రగతిలో చేపట్టాల్సిన వాటిన్నంటిని 24 నుంచి మార్చి 4 వరకు ప్రతి వార్డులో వార్డుసభ్యులు తిరిగి అధ్యయనం చేయాలని కోరారు. అభివృద్ధి సంక్షేమంతోపాటు పట్టణ ప్రగతిలో రాజన్నసిరిసిల్ల జిల్లాను రాష్ట్రంలో నంబర్‌వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని అన్నారు. వేములవాడను గొప్ప పుణ్యక్షేత్ర పట్టణంగా మార్చుతానని, రాబోయేరోజుల్లో వేములవాడ–సిరిసిల్ల జ

87 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

- అనుభవంలేని లాయర్లకు అవకాశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: 2020 సంవత్సరానికిగాను తెలంగాణ స్టేట్ జుడిషియల్ సర్వీస్ కింద 87 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి హైకోర్టు గురువారం నోటిఫికేషన్ జారీచేసింది. 87 పోస్టుల్లో 70 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా, 17 పోస్టులను బదిలీ ద్వారా భర్తీచేస్తారు. మార్చి 13 నుంచి ఏప్రిల్ 13 వరకు వెబ్‌సైట్ 'tshc.gov.in'లో ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. మే మూడున కంప్యూటర్ బేస్డ్ స్క్రీనింగ్ టెస్ట్‌ను నిర్వహిస్తారు.

రిజర్వేషన్లవారీగా పోస్టులు

డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీచేసే 70 పోస్టుల్లో ఓపెన్ క్యాటగిరీలో 31 (11 మహిళా), ఓపెన్ క్యాటగిరీ (దివ్యాంగులు) 1, బీసీ-ఏ 6 (2 మహిళా), బీసీ-బీ 8 (4 మహిళా), బీసీ-సీ 1, బీసీ-డీ 05(2 మహిళా), ఎస్సీ 10 (3 మహిళా), ఎస్టీ 5 (3 మహిళా) పోస్టులు ఉన్నాయి. బదిలీ ద్వారా భర్తీచేసే 17 పోస్టుల్లో ఓపెన్ క్యాటగిరీలో 13, ఎస్సీ 3 (1 మహిళా), ఎస్టీ 1 (మహిళా) పోస్టులు ఉన్నాయి. న్యాయవాదులుగా మూడేండ్లపాటు ప్రాక్టీస్ చేసిన అనుభవం ఉన్న అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఈసారి అనుభవం లేని న్యాయవాదులకు కూడా అవకాశం కల్పించారు. ప్రెష్ లా గ్రాడ్యుయేట్ క్యాటగిరీలో వీరిని పరీక్షకు అనుమతిస్తారు.

సుజనా ఆస్తుల వేలానికి నోటీసులు

జారీచేసిన బ్యాంక్ ఆఫ్ ఇండియా

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ రాజ్యసభసభ్యుడు సుజనా చౌదరి ఆస్తుల వేలానికి బ్యాంక్ ఆఫ్ ఇండియా గురువారం నోటీసులు జారీచేసింది. సుజనాచౌదరికి చెందిన సుజనా యూనివర్సల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దాదాపు రూ.400 కోట్ల మేర బకాయిలు పడింది. తీసుకున్న రుణానికి గ్యారంటర్లుగా మొత్తం 11 మంది ఉన్నట్టుగా అందులో పేర్కొన్నారు. రుణ బకాయిలు చెల్లించాలని నోటీసులిచ్చినా పట్టించుకోకపోవడంతో తనఖా ఆస్తులను ఈ-వేలం వేయడానికి బ్యాంక్ ఆఫ్ ఇండియా చర్యలు చేపట్టింది.

రాబోయే రోజుల్లో విద్యుత్ ఉత్పత్తి రెట్టింపు

- కళాశాల విద్యార్థులు కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించాలి
- జాతీయ సదస్సులో ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు వినోద్

ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో గురువారం జాతీయ సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: రాబోయే ఐదేండ్లలో తెలంగాణ రెట్టింపు విద్యుత్‌ను ఉత్పత్తిచేసే స్థితికి చేరుకోనుందని రాష్ట్ర ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం 7,800 మెగావాట్లు ఉత్పత్తవుతుండగా, రాబోయే రోజుల్లో 16 వేల మెగావాట్లకు చేరుకోనున్నదని చెప్పారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ తెలంగాణ సెంటర్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో నిర్వహించిన 'పాలసీస్ ఆఫ్ గవర్నమెంట్స్ పారడైమ్స్ చాలెంజెస్ అండ్ అపార్చునిటీస్ ఫర్ సస్టెయినబుల్ ఎలక్ట్రికల్ పవర్ ఇన్ ఇండియా' అంశంపై నిర్వహించిన రెండురోజుల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమానికి గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సదస్సులో చర్చించిన అంశాలను, సిఫారసులను ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడి హోదాలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. విద్యుత్, వ్యవసాయ రంగాల సమస్యల పరిష్కారానికి తాను కృషిచేశానని, 2004లో విద్యుత్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా సైతం పనిచేశానని వినోద్‌కుమార్ చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో కోటి ఎకరాల సాగవుతుందని, ప్రపంచంలోనే అతిపెద్ద మోటర్లను కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో వినియోగించి చరిత్ర సృష్టించామని, కళాశాలల విద్యార్థులంతా స్టడీటూర్ కోసం కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించాలని, ఇందుకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ చొరవ తీసుకోవాలని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఇంజినీర్లు, విశ్రాంత ఇంజినీర్లు అన్న తేడాల్లేకుండా పాలు పంచుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ చైర్మన్ జీ రామేశ్వర్‌రావు, కార్యదర్శి టీ అంజయ్య, ప్రొఫెసర్ జీ తులసీరాం దాస్, ప్రొఫెసర్ సీ రామానుజాచార్యులు, డాక్టర్ ఎన్ యాదయ్య, ప్రొఫెసర్ ఏ జయలక్ష్మి, జంబుల్‌రెడ్డి, టీ వెంకటేశం, విద్యాసాగర్, బీ రమణనాయక్, డాక్టర్ ఎస్ఎన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లు పొందడం ఇక సులువు!

మంజూరు నిబంధనల్లో డిస్కం మార్పులు
అధీకృత డీలర్లనుంచి పొందే వెసులుబాటు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: విద్యుత్ సరఫరాలో కీలకమైన ట్రాన్స్‌ఫార్మర్ల సరఫరాలో టీఎస్ఎస్పీడీసీఎల్ మార్పులు చేసింది. వినియోగదారులు సులువుగా ట్రాన్స్‌ఫార్మర్లు పొందే అవకాశాన్ని కల్పించింది. డిస్కం నుంచే కాకుండా అధీకృత డీలర్లనుంచి పొందే వెసులుబాటునిచ్చింది. బహుళ గృహసముదాయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, ప్రైవేట్ సంస్థలు, ఇతర వినియోగదారులు విద్యుత్ సరఫరాకు 25 కేవీఏ, 63 కేవీఏ, 100 కేవీఏ, సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చుతారు. రుసుము చెల్లిస్తే డిస్కం అధికారులే వీటిని సమకూర్చేవారు. సాంకేతిక కారణాలతో ట్రాన్స్‌ఫార్మర్ల తయారీలో వాడే అమార్ఫోస్‌కోర్ ముడిపదార్థం చైనా నుంచి సరఫరాలో జాప్యమౌతున్నది. తాజా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ట్రాన్స్‌ఫార్మర్ల సరఫరాలో డిస్కం అధికారులు మార్పులు చేశారు. వినియోదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అధీకృత డీలర్ల నుంచి సైతం ట్రాన్స్‌ఫార్మర్లు పొందే అవకాశాన్ని కల్పించినట్టు టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి తెలిపారు. అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, కేబుళ్లు అందుబాటులో ఉన్నాయని, ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని 200, 160 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధంచేశామని చెప్పారు. ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమున్న వినియోగదారులు అధీకృత డీలర్ల నుంచి కొనుగోలు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం ఎస్ఈ ఆపరేషన్స్‌ను సంప్రదించాలని తెలిపారు.

ఎడ్‌సెట్ నోటిఫికేషన్ 24కు వాయిదా

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో బీఈడీ కాలేజీలలో సీట్లభర్తీకి మే 23న నిర్వహించనున్న ఎడ్‌సెట్-2020 షెడ్యూల్‌లో స్వల్పమార్పులు చేశారు. వెబ్‌సైట్‌లో తలెత్తిన కొన్ని సాంకేతికకారణాల వల్ల గురువారం విడుదల కావాల్సిన ఎడ్‌సెట్ నోటిఫికేషన్‌ను ఈ నెల 24వ తేదీకి వాయిదావేశామని సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ మృణాళిని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 27 నుంచి స్వీకరించనున్నామన్నారు. రూ.2,000 ఆలస్య రుసుంతో మే 4 వరకు దరఖాస్తుకు గడువు ఉన్నదని.. ఇతర తేదీలు యథాతథంగా ఉంటాయన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ఎంసీహెచ్చార్డీలో మొక్కనాటిన అడిషనల్ డైరెక్టర్ హర్‌ప్రీత్‌సింగ్ తదితరులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పర్యావరణ పరిరక్షణకు మొక్కలునాటడం చాలా అవసరమని ఎంసీఆర్‌హెచ్చార్డీ అడిషనల్ డైరెక్టర్ హర్‌ప్రీత్‌సింగ్ అన్నారు. గురువారం సంస్థ ప్రాంగణంలో అధికారులతో కలిసి మూడు మొక్కలునాటారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఎంసీహెచ్చార్డీలో శిక్షణ తీసుకుంటున్న 172 మంది ఐఏఎస్, ఐఎఫ్ఎస్,ఎంఈసీ అధికారులకు తెలియజేస్తామన్నారు. గ్రీన్‌చాంలెంజ్‌ను చేపట్టిన ఎంపీ సంతోష్‌కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఐటీ శ్రీదేవి, సీనియర్ ఫ్యాకల్టీ అబ్బాస్ అలీ తదితరులు పాల్గొన్నారు.

అద్దెగర్భం ముసుగులో అకృత్యం!

- సహజ పద్ధతిలో కనివ్వాలంటూ ఒత్తిడి
- ఒప్పందానికి విరుద్ధంగా వేధింపులు
- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

నిందితుడు స్వరూప్‌రాజ్

ఖైరతాబాద్: వారసుడి కోసం అద్దెగర్భం (సరోగసీ) పద్ధతిలో కృత్రిమంగా ఓ బిడ్డను కనివ్వాలని ఒప్పందం చేసుకొన్న ఓ వ్యక్తి, శారీరకంగా కలువాలంటూ ఒత్తిడిచేయడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. పంజాగుట్ట పోలీసుల వివరాల ప్రకారం.. సోమాజిగూడలోని ధ్రువతార అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న స్వరూప్‌రాజ్ (64), కపాడియా లేన్‌లో హైడ్రాలిక్ పవర్‌షాప్ నిర్వహిస్తున్నాడు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తె.. కుమార్తెలకు వివాహాలై పిల్లలు ఉన్నారు. మగ సంతానం లేకపోవడంతో నూర్ అనే మహిళను సంప్రదించాడు. అద్దెగర్భం ద్వారా బిడ్డను కనేందుకు ఓ యువతిని ఒప్పిస్తే డబ్బిస్తానని చెప్పాడు. దీంతో ఆమె ఓ వివాహిత (22)ను సంప్రదించి, గతేడాది డిసెంబర్ 24న స్వరూప్‌రాజ్‌కు పరిచయం చేసింది. అద్దెగర్భం ద్వారా బిడ్డను కనిస్తే రూ.5 లక్షలు ఇస్తానని, ప్రసవం జరిగేవరకు ప్రతినెలా రూ.పదివేల చొప్పున చెల్లిస్తాననడంతో అంగీకారం కుదిరింది. ఈ నెల 11న కొడుకు పుట్టాలని ప్రార్థించాలంటూ వివాహితను బిర్లామందిర్‌కు తీసుకెళ్లాడు. సరోగసీ ద్వారా కాకుండా శారీరకంగా కలిసి కనివ్వాలని, ఇందుకు అదనంగా రూ.50 వేలు ఇస్తానని ఆశచూపాడు. ఈ ప్రతిపాదనకు వివాహిత నిరాకరించడంతో తరచూ ఫోన్‌చేస్తూ వేధిస్తున్నాడు. దీంతో భర్తతో కలిసి ఆమె పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదుచేయగా, నిందితుపై సెక్షన్ 354 కింద కేసు నమోదుచేసి అరెస్టుచేశారు.

పానీపూరి ఆశచూపి బాలికపై లైంగికదాడి

- నిందితుడిపై 'పోక్సో' కేసు నమోదు

నిందితుడు నాగరాజు

వెంగళరావునగర్: పానీపూరి, సమోసా ఇప్పిస్తానని ఆశచూపి ఎనిమిదేండ్ల బాలికపై లైంగికదాడికి పాల్పడిన నిందితుడిని ఎస్సార్‌నగర్ పోలీసులు అరెస్టుచేశారు. హైదరాబాద్ బీకేగూడలో తాత్కాలిక గుడారంలో నివసించే దంపతులు చెత్త ఏరుకొని జీవనం సాగిస్తున్నారు. బుధవారం ఉదయం చెత్త సేకరించిన తర్వాత మూడో కూతురితో కలిసి తల్లి నిద్రించింది. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో లేచిచూడగా కూతురు కనిపించలేదు. దీంతో కూతురి జాడ వెతుకుతూ సమీపంలోని పార్కుకు వెళ్లి సెక్యూరిటీగార్డును విచారించింది. ఓ వ్యక్తి బాలికను, మరో బాలుడిని వెంటబెట్టుకుని పార్కులోని బాత్రూం వద్ద కనిపిస్తే బయటకు పంపించానని చెప్పాడు. బాలికను వెతుక్కుంటూ ఈఎస్ఐ సమీపంలోకి వెళ్లగా నిర్మానుష్య ప్రదేశంలో తన కూతురు, మరో బాలుడితోపాటు నాగరాజు అనే వ్యక్తి మద్యం తాగుతూ కనిపించాడు. కూతురిని ఏం జరిగిందని తల్లి ప్రశ్నించగా.. పానీపూరి, సమోసా ఇప్పిస్తానని పార్కులోని బాత్రూంలోకి తీసుకెళ్లి లైంగికదాడి చేశాడని చెప్పింది. ఎస్సార్‌నగర్ పోలీసులకు బాలిక తల్లి ఫిర్యాదుచేయగా, నిందితుడు నాగరాజు(30)ను అరెస్టుచేసి ఐపీసీ 376(ఎ)(బీ), సెక్షన్‌తో పాటు 5,6 పోక్సో చట్టం కింద కేసు నమోదుచేశారు.

భక్తులు సమర్పించిన కానుకల్లో నాణేలు

మేడారం హుండీల్లో నోట్ల లెక్కింపు పూర్తి

సమకూరిన ఆదాయం రూ.11.17 కోట్లు.. ఇంకా మిగిలిన నాణేలు, ఆభరణాల లెక్కింపు

వరంగల్ కల్చరల్: మేడారం జాతరలో వనదేవతలకు భక్తులు చెల్లించుకున్న కానుకల లెక్కింపు గురువారం దాదాపు పూర్తయింది. నోట్ల లెక్కింపు ముగిసినా.. ఇంకా వెండి నాణేలు, బంగారు ఆభరణాలు లెక్కించాల్సి ఉన్నది. మొత్తం 502 హుండీల్లోని నోట్లను లెక్కించగా రూ.11,17,99,885 ఆదాయం సమకూరినట్టు మేడారం ఆలయ ఈవో టీ రాజేంద్రం చెప్పారు. జాతరలో ప్రారంభ సమయానికి 494 హుండీలను, జాతర ముగిశాక జరిగే తిరుగువారం సంబురాల్లో మరో ఎనిమిది హుండీలను ఏర్పాటుచేసినట్టు తెలిపారు. భక్తులు సమర్పించుకున్న కానుకల్లో కేవలం నోట్ల లెక్కింపే తొమ్మిదిరోజులపాటు సాగిందని, ఇంకా కానుకల్లో వెండి నాణేలు, బంగారు ఆభరణాలు లెక్కించాల్సి ఉన్నదని పేర్కొన్నారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం కావడంతో లెక్కింపును ఆపామని చెప్పారు. శనివారం నుంచి యథావిధిగా లెక్కిస్తామని, ఆదివారం వరకు మేడారం హుండీల మొత్తం ఆదాయం వివరాలు తెలుస్తాయని రాజేంద్రం తెలిపారు.

ST డ్రైవర్ల సాధికారత (ఎంపవర్‌మెంట్) ప్రోగ్రాం-2019-20 క్రింద ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ కొరకు పత్రికా ప్రకటన

తేది: 20-02-2020

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ST డ్రైవర్ల సాధికారత (ఎంపవర్‌మెంట్) కొరకు తెలంగాణ షెడ్యూల్ తెగల ఆర్థిక సహకార సంస్థ లిమిటెడ్ (ట్రైకార్) ద్వారా ''డ్రైవర్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రాం''ను అమలు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా, డ్రైవర్స్ యొక్క నైపుణ్యతను పెంచడం, ఉపాధి కల్పనకు సహకారం అందించడం మరియు వాహనాల కొనుగోలుకై ఆర్థిక సహకారం అందించడంతోపాటు సుస్థిర ఆదాయం కల్పించడం కొరకు ఉబర్ సంస్థతో అనుసంధానం చేయడం జరుగుతుంది. అర్హతలు: 1) కనీసం 8వ తరగతి పాస్ మరియు ఆపై విద్యార్హత కలిగి ఉండాలి. 2) వయస్సు21 నుండి 40 సంవత్సరాలు (31-01-2020), 3) 31 జనవరి 2020నకు ముందు జారీ చేయబడిన లైట్ మోటార్ వెహికిల్ (LMV) లైసెన్స్ కలిగి ఉండాలి, 4) ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1.50 లక్షలు మరియు పట్టణ ప్రాంతాల వారికి రూ. 2.00 లక్షలు మించకుండా ఉండాలి. 5) లైట్ మోటార్ వెహికిల్ (LMV) లైసెన్స్ కలిగిన గిరిజన మహిళా డ్రైవర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును. కావున అర్హత, ఆసక్తి కలిగిన గిరిజన డ్రైవర్లు www.tsobmms.cgg.gov.in వెబ్ పోర్టల్ నందు తేది: 15-03-2020 లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరు. పూర్తి వివరాలకు https://tsobmms.cgg.gov.in నందు సంప్రదించగలరు.

DIPR R.O.No.687-PP/CL/Advt/1/2019-20 తేది:20-02-2020 సం/- మేనేజింగ్ డైరెక్టర్, ట్రైకార్, హైదరాబాద్

JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD
KUKATPALLY, HYDERABAD - 500 085, TELANGANA STATE
ADMISSION NOTIFICATION
Ph.D / M.S RESEARCH PROGRAMS 2020-21

Advt. No.: JNTUH/Ph.D.M.S./Admissions/2020 Dt: 19.02.2020

Applications are invited from interested and eligible candidates for admissions into following PhD programs in the faculties of Engineering and Science & Technology.

1) Part time Ph.D (Externally registered) Program
2) Full time Ph.D (Regular) Program in Research Centres, affiliated to JNTUH
3) Part time Ph.D Program for Industrial Executives

Eligibility criteria, application form, specializations and other information can be downloaded from JNTUH web site www.jntuh.ac.in. Filled in application form with photo copies of certificates and Registration fee should reach The Directorate of Admissions JNTUH, Kukatpally, Hyderabad -85 on or before 04.04.2020 by 4.00 PM without late fee.

Sd/- REGISTRAR

TELANGANA STATE BOARD OF INTERMEDIATE EDUCATION
'VIDYA BHAVAN', NAMPALLY, HYDERABAD
Tender No. : 225/D2/TS/2019-20, Dated : 19-02-2020
NOTIFICATION

Secretary, TSBIE desires to select an agency for Disposal of Old Answer Books & Office Sweep for the year 2019-20. Bidders willing to participate in this e-Tender may visit e-procurement portal. https://tender.telangana.gov.in

PARTICULARS	DETAILS
Date of commencement of Bid submission	21-02-2020, 10.00 AM
Last Date of Submit the bids through e-portal	28-02-2020, 03.00 PM

Sd/- Sri Syed Omer Jaleel, I.A.S., Secretary

TSPECET-2020
Under the aegis of TSCHE, Hyderabad
Conducted by Mahatma Gandhi University, Nalgonda-508254.
(In terms of G.O. Ms .No. 164 Education (SE) Department, dated 17.11.2004)

Telangana State Physical Education Common Entrance Test - 2020 (TSPECET-2020) will be conducted for admission into the B.P.Ed & D.P.Ed courses offered by the Universities and affiliated colleges in Telangana State for the Academic Year 2020-21. Eligible candidates, who wish to apply for TSPECET-2020, may submit their applications through ONLINE MODE only. The detailed information regarding eligibility, age, submission of online application & related instructions etc are available in the website https://pecet.tsche.ac.in. The registration fee @ Rs. 400/- for SC & ST and Rs. 800/- for others should be paid at TS/APOnline centers in TS and AP, and also through payment gateway (Credit card/Debit Card/Net Banking).

Date of Commencement of Registration of Applications online	Last date for Online Registration without late fee	Date of Physical Efficiency Tests
21.02.2020	13.04.2020	13.05.2020 onwards

Date : 19.02.2020 Prof. V.Satyanarayana CONVENER, TSPECET - 2020

JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD
KUKATPALLY, HYDERABAD - 500 085, TELANGANA STATE
NOTIFICATION IX CONVOCATION

The IX Convocation of the JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD (JNTUH) is likely to be held in the month of May-2020 (Actual date will be notified later). The candidates who are qualified for the award of Degree/Diploma during the academic year 2018-19 & PG degree completed or going to be completed on or before 24/02/2020 are eligible to apply.

The eligible candidates are hereby informed to visit the Convocation Registration Portal https://epayments.jntuh.ac.in/convocation and submit the application online from 11/03/2020 to 16/04/2020. Those who have applied for the degree in the Pre-convocation mode need not apply again. The application fee of Rs. 600/- will be accepted through online mode only. The students who have already paid need not pay the fee. However, they have to register compulsorily. For more details, refer the above mentioned Registration Portal. Help desk is available at the Student Service Section (Ground floor) of the Examination Building of JNTUH (Helpline No. 9491283135 / 9491293135) during 10:30 AM to 5:00 PM, on all working days.

The Degree Certificates of all the Bachelor Courses, Master Courses, M.S. & M.Phil. Courses will be sent only by registered post to the individuals to the address given in their online application. Only Gold medal recipients and Ph.D. degree awardees can receive their certificates in person at the Convocation. The provisional list of Gold medal recipients for academic year 2018-19 will be placed in the JNTUH website (https://jntuh.ac.in) on 22/04/2020.

Date: 19-02-2020 Sd/- REGISTRAR

ఏడుపాయల జాతరకు భారీ ఏర్పాట్లు

మెదక్ జిల్లాలోని ఏడుపాయల వనదుర్గామాత దేవాలయంలో శుక్రవారం నుంచి మూడురోజుల పాటు జరుగనున్న జాతరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు ఉపవాసదీక్షలు, రెండోరోజు బండ్లు తిరిగే కార్యక్రమం, మూడోరోజు రథోత్సవం నిర్వహించనున్నారు. ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత, ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి హాజరుకానున్నారు.

– మెదక్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ

సింగరేణిని స్ఫూర్తిగా తీసుకోవాలి

కోలిండియా థర్మల్ విద్యుత్‌రంగంలోకి విస్తరించాలి ■ కేంద్ర బొగ్గుశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి సూచన

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కోలిండియా కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థగానే కాకుండా థర్మల్, సోలార్ విద్యుత్ రంగాల్లోకి విస్తరించి ముందుకుసాగాలని కేంద్ర బొగ్గుగనులశాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి సూచించారు. 2024 నాటికి 1000 మిలియన్ టన్నుల బొగ్గుతోపాటు 1000 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను గనుల సమీప ఖాళీ ప్రదేశాల్లో నెలకొల్పాలని సూచించారు. ఇందుకు సింగరేణిని స్ఫూర్తిగా తీసుకొని ఆ సంస్థ తరహాలో కోలిండియా కూడా వ్యాపార విస్తరణలో వ్యూహాలు అనుసరించాలని చెప్పారు. 2024 నాటికి దేశంలోని బొగ్గు సంస్థలు 1000 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణపై కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మంగళ, బుధవారాల్లో గుజరాత్‌లోని కేవడియాలో నిర్వహించిన మేధోమథన సదస్సులో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ 2023-24 నాటికి 85 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధంచేసుకొన్నదని, ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా ముందుకుపోతున్నదని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో సింగరేణి పాత్ర, ఇంధన అవసరాలు తీర్చడంలో చేస్తున్న కృషి తదితర విషయాలను సింగరేణి చైర్మన్, ఎండీ ఎన్ శ్రీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సదస్సులో కోలిండియా చైర్మన్ ప్రమోద్‌కుమార్ అగర్వాల్‌తోపాటు, తెలంగాణ రాష్ట్రం నుంచి సీఎంవో ముఖ్య కార్యదర్శి ఎస్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడకు హెలికాప్టర్ సేవలు

మొదటిపేజీ తరువాయి...

ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్, ఏవియేషన్ డైరెక్టర్ భరత్‌రెడ్డితో కలిసి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హెలికాప్టర్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేడారం జాతరకు హెలికాప్టర్ సర్వీసులను విజయవంతంగా నడిపామని.. ఇప్పుడు దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడకు శివరాత్రి సందర్భంగా ప్రత్యేక హెలికాప్టర్ సర్వీసు నడిపిస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. ఇందులోభాగంగానే వేములవాడకు గతంలో ఎన్నడూ లేనివిధంగా హెలికాప్టర్ ప్యాకేజీని ప్రవేశపెట్టినట్టు తెలిపారు. భవిష్యత్‌లో అన్ని పర్యాటకప్రాంతాలకు ఈ సేవలను విస్తరిస్తామని చెప్పారు. హైదరాబాద్ నుంచి సోమశిల, నల్లమల, శ్రీశైలం, కాళేశ్వరం, బాసర టెంపుల్ తదితర ప్రాంతాలకు హెలికాప్టర్ సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధి చెందేందుకు చాలా అవకాశాలున్నాయని తెలిపారు. హైదరాబాద్ నుంచి వేములవాడకు పర్యాటక ఏసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి వివరించారు. ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ మాట్లాడుతూ.. ఘనచరిత్ర ఉన్న వేములవాడ ఆలయ అభివృద్ధిపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. ఏవియేషన్ డైరెక్టర్ భరత్‌రెడ్డి మాట్లాడుతూ.. మేడారానికి హెలికాప్టర్‌ను విజయవంతంగా నడిపించామని, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ఇప్పుడు వేములవాడకు అందుబాటులోకి తెచ్చినట్టు పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు హెలికాప్టర్ సేవలు అందుబాటులో ఉంటాయని.. భక్తులు వినియోగించుకోవాలని కోరారు.

రాజన్న ఆలయ గుడికట్టపై ల్యాండింగ్

బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరిన హెలికాప్టర్ వేములవాడలో ఆలయ గుడిచెరువు కట్టపై ల్యాండ్ అయింది. హెలికాప్టర్ ద్వారా వేములవాడకు చేరుకోవడం ఎంతో అనుభూతిని మిగిల్చిందని ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు అన్నారు. సతీమణి మరియాతో కలిసి ఆయన హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో వేములవాడకు వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సారార్ జలాశయం, కొండలు, గోదావరి నీటినిల్వ దృశ్యాలు.. ఎంతో అనుభూతిని కలిగించాయని.. సముద్రంపైనుంచి ప్రయాణించినట్టుగా అనిపించిందని తెలిపారు.

ప్యాకేజీలవారీగా టికెట్ ధరలు

వేములవాడ నుంచి హెలికాప్టర్ సేవలు మొత్తం మూడురకాల ప్యాకేజీలుగా ఉన్నాయి. బుకింగ్ కోసం 9400399999, 9880505905, 7994481767 నంబర్లలో సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

ప్యాకేజీ-1: వేములవాడ నుంచి వేములవాడ వ్యూపాయింట్. 7 నిమిషాల రైడ్‌కు టికెట్ ధర రూ.3 వేలు.

ప్యాకేజీ-2: వేములవాడ, మిడ్‌మానేరు పరిసర ప్రాంతాల వ్యూ. టికెట్ ధర ఒక్కొక్కరికి రూ.5,500. కనీసం ఆరుగురు ఉండాలి. 16 నిమిషాల విహంగ వీక్షణం.

ప్యాకేజీ-3: హైదరాబాద్ నుంచి వేములవాడకు తిరిగి హైదరాబాద్‌కు. టికెట్ ధర ఒక్కొక్కరికి రూ. 30వేలు. కనీసం ఐదుగురు ఉండాలి.

ఆవిష్కరణల్లో ముందడుగు

- రాష్ట్రం ఏర్పడిన ఐదేండ్లలోనే ఆవిష్కరణలకు పెద్దపీట
- ప్రభుత్వ సంస్థలు, స్టార్టప్‌ల మధ్య అనుసంధానం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రత్యేకరాష్ట్రంగా ఆవిర్భవించాక ఐదేండ్లలోనే తెలంగాణ ఆవిష్కరణలకు కేంద్రంగా మారింది. తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్‌ను ప్రారంభించి.. టీ-హబ్, వీ-హబ్, రిచ్, టీ వర్క్స్, టాస్క్ వంటివాటిని ఏర్పాటుచేసింది. ఐటీశాఖ మంత్రి కేటీఆర్ మార్గదర్శకంలో ఆవిష్కరణల్లో తెలంగాణ తన ప్రత్యేకతను చాటిచెప్పింది. కొత్తరాష్ట్రం ఏర్పడిన తొలిఏడాదిలోనే ఆవిష్కరణల విధానాన్ని ఐటీశాఖ అమల్లోకి తెచ్చింది. ఆవిష్కరణలకు సంబంధించి విభిన్నమైన అంశాలను అధ్యయనం చేసింది. స్టార్టప్‌ల కోసం గచ్చిబౌలిలో 2015లో భారతదేశంలోనే ప్రప్రథమంగా ప్రభుత్వ ఆధారిత స్టార్టప్ హబ్‌ను అయిన టీహబ్ ప్రారంభించింది. సుమారు 1,100కుపైగా స్టార్టప్‌లకు అత్యుత్తమ పరిజ్ఞానం, మెంటార్లు, కస్టమర్లు, పెట్టుబడిదారులను అందజేసింది. రిచ్ (రిసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్)ను ఏర్పాటుచేసి, జాతీయ సంస్థలు, పరిశోధనాకేంద్రాలు, స్టార్టప్‌ల మధ్య అనుసంధానం ఏర్పాటుచేసింది. పరిశోధన కేంద్రాలు, విద్యా సంస్థలు, పరిశ్రమలను పెట్టుబడిదారులు, ఇంక్యుబేటర్లతో అనుసంధించడంలో 'రిచ్' ముఖ్యభూమిక పోషించింది.

ప్రభుత్వం, స్టార్టప్‌లు కలిసికట్టుగా..

తెలంగాణలో ఆవిష్కరణలకు రాష్ట్రప్రభుత్వమే కస్టమర్‌గా మారింది. ప్రభుత్వం, స్టార్టప్‌లు కలిసికట్టుగా పనిచేయడంలో ఇబ్బందులు ఎదరవడంతో.. వాటిని అధిగమించడానికి 'తెలంగాణ ప్రభుత్వం మెంటార్ కార్యక్రమం' (జీఎంపీ)కి శ్రీకారం చుట్టింది. వాస్తవానికి, స్టార్టప్‌లు ప్రభుత్వం నిర్దేశించే టెండర్ల ప్రక్రియకు అర్హత సాధించవు. వీటికి పనిని అప్పచెప్పడం రిస్క్‌తో కూడుకున్న పని అని భావిస్తాయి. మరోవైపు, స్టార్టప్‌లు ప్రభుత్వం, బ్యూరోక్రాట్ల వ్యవస్థను అర్థం చేసుకుని, సరికొత్త పరిష్కార మార్గాలను అందించడం కష్టమైన ప్రక్రియ. ఈ రెండింటినీ అనుసంధానం చేయడంతో కొత్త ఐడియాలు పుట్టుకొచ్చాయి. నేరాలు తగ్గేందుకు పరిష్కారాలు కనుగొనడం, తప్పుడు వార్తల పర్యవేక్షణ, శాంతిభద్రతలను కాపాడటం, ట్రాఫిక్ నిర్వహణ వంటి ఆసక్తికరమైన థీములతో తెలంగాణ పోలీసుశాఖ ముందుకొచ్చింది. దీంతో, ప్రభుత్వ, స్టార్టప్‌ల మధ్య సయోధ్య కుదిరి, రెండుభిన్నమైన సంస్థలు కలిసి పనిచేయడం ఆరంభించాయి. ఇందుకుగాను దేశవ్యాప్తంగా సుమారు 200 దరఖాస్తులు వచ్చాయి. అందులో నుంచి పదింటిని ఎంపిక చేశారు. ఉదాహరణకు.. లెగిట్‌డాక్ అనే బ్లాక్‌చైన్ స్టార్టప్ ఫోర్జరీ డాక్యుమెంట్లను ఇట్టే పసిగట్టేస్తుంది. తప్పుడు డ్రువపత్రాలు, మార్కుల కార్డులు, బీమా పత్రాలు, భూరికార్డులు వంటివాటిని సులువుగా పట్టేస్తుంది. ప్రతిభగల యువతను చాంపియన్లుగా తీర్చిదిద్దడానికి లకీర్, తక్కువ ఆదాయం గలవారికి విద్యా అవకాశాల్ని కల్పించేందుకు కార్మిక్ ఎడ్యుకేషన్ సర్వీస్ వంటివి మంచి ఫలితాలను అందించాయి.

మూడునెలలు మార్గదర్శకత్వం

టీ హబ్ ఏర్పడిన తొలినాళ్లలో.. బ్యూరోక్రాట్లు, పోలీసు అధికారులు స్టార్టప్‌లకు మూడునెలల పాటు మార్గదర్శకత్వం చేశారు. ప్రతివారం కలుస్తూ లక్ష్యాలు, ప్రాధాన్యం గురించి చర్చించేవారు. నెలకోసారి సవాళ్లకు పరిష్కార మార్గాలపై చర్చలుండేవి. దీంతో, ప్రభుత్వ లక్ష్యాలను గుర్తించి, అర్థం చేసుకోవడంలో స్టార్టప్‌లు విజయం సాధించాయి. ట్రాఫిక్ విధానాలను క్షుణ్ణంగా గమనించి.. తక్కువ సిబ్బందిని వినియోగించి మెరుగైన ఫలితాల్ని అందుకునే దిశగా తెలంగాణ పోలీసుశాఖ ముందడుగేసింది. హైదరాబాద్‌లో రద్దీప్రాంతాల్లో ప్రతిరోజూ 2,600 గంటలు ఆదాచేసింది. యువత, పౌరులు కలిసికట్టుగా ప్రభుత్వంతో కలిసి పనిచేస్తే క్లిష్టమైన సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే ధీమా పోలీసుశాఖలో కనిపించింది.

ఆవిష్కరణల్లో ప్రప్రథమం

ప్రభుత్వరంగ సంస్థల్లో ఆవిష్కరణలను ప్రవేశపెట్టడం సులువైన విషయమేం కాదని ప్రభుత్వం భావించింది. టీహబ్, వీహబ్, టాస్క్, రిచ్, టీఎస్ఐసీ వంటి ఆవిష్కరణల సంస్థలకు ప్రభుత్వ అధికారుల బదులు నిపుణులను నియమించింది. వీరికి పూర్తిస్థాయి స్వేచ్ఛ లభించడంతో అనూహ్యమైన ఫలితాలొచ్చాయి. బ్యూరోక్రాట్లకు సలహాలిచ్చేందుకు కన్సల్టెంట్లను నియమించకుండా.. ఐటీ విభాగంలోనే 24 మంది చురుకైన అధికారులను నియమించి ప్రత్యేక శిక్షణను అందజేసింది. వీరిని 35 విభాగాల్లో పొందుపర్చింది. సీనియర్ ప్రభుత్వ అధికారులు, వారి సిబ్బంది వెంబడి ఉంటూ, రోజువారీ నిర్వహణలో ఎదుర్కొనే సమస్యలను అర్థం చేసుకునేవారు. దీంతో, పలు ప్రభుత్వ విభాగాలు వినూత్నసేవలను పౌరులకు అందించాయి. ఉదాహరణకు.. ఆర్టీఏలో కాగితపురహిత సేవలు అందుబాటులోకి వచ్చాయి. బ్లాక్‌చైన్ పరిజ్ఞానంతో కారు దొంగతనాలకు అడ్డుకట్ట పడింది. డ్రోన్ల సాయంతో రైతులకు కొన్ని పంటల విషయంలో సాయం లభించింది. భూముల రిజిస్ట్రేషన్ల కోసం బ్లాక్‌చైన్ పరిజ్ఞానం దోహదపడింది. పర్యాటకశాఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, చాట్‌బోట్లను వినియోగిస్తున్నది. న్యాయ విభాగంలో ఈ-కోర్టులు, ఈ- ట్రిబ్యునళ్లను ప్రవేశపెట్టారు. తెలంగాణ ఆవిర్భవించిన తొలి ఐదేండ్లలోనే ఆధునిక ఆవిష్కరణల్ని ప్రభుత్వం విజయవంతం అమల్లోకి తెచ్చింది.

వేగంగా డౌన్‌లోడ్

మొదటిపేజీ తరువాయి...

మొదటిస్థానంలో, 11.80 ఎంబీపీఎస్‌తో విశాఖపట్నం రెండోస్థానంలో నిలిచాయి. మొబైల్ బ్రాడ్ బ్యాండ్ ద్వారా డౌన్‌లోడ్ స్పీడ్ క్యాటగిరీలో 8.94 ఎంబీపీఎస్‌తో లక్నో నగరం చివరిస్థానంలో ఉన్నది.

మొబైల్ బ్రాడ్ బ్యాండ్ స్పీడ్ 11.58 ఎంబీపీఎస్

గత ఏడాది డిసెంబర్‌లో దేశవ్యాప్తంగా ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్ ద్వారా డౌన్‌లోడ్ స్పీడ్ 40.11 ఎంబీపీఎస్ ఉండగా, అది ఈ ఏడాది జనవరిలో 38.84 ఎంబీపీఎస్‌కు తగ్గింది. ఇదే సమయంలో మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ డౌన్‌లోడ్ స్పీడ్ మాత్రం స్వల్పంగా పెరిగింది. డిసెంబర్‌లో మొబైల్ బ్రాడ్ బ్యాండ్ డౌన్‌లోడ్ స్పీడ్ 11.46 ఎంబీపీఎస్ కాగా, జనవరినాటికి 11.58 ఎంబీపీఎస్‌కు పెరిగింది. పొరుగు దేశాలతో పోలిస్తే బ్రాడ్ బ్రాండ్ ద్వారా ఇంటర్నెట్ స్పీడ్ అందించడంలో భారత్ ముందంజలో ఉన్నట్టు తాజా సర్వే స్పష్టంచేసింది.

కేటీఆర్ కృషితో తెలంగాణలో ఐటీ అభివృద్ధి

- ఏపీ డిప్యూటీ సీఎం అమ్జద్‌బాషా ప్రశంస

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ కృషి, ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్ తోడ్పాటుతో తెలంగాణలో ఐటీరంగం ఎనలేని అభివృద్ధి సాధిస్తున్నదని ఏపీ డిప్యూటీ సీఎం అమ్జద్ బాషా కితాబిచ్చారు. హైదరాబాద్‌లో ఐటీకంపెనీ 'విస్సెన్ ఇన్ఫోటెక్' 20వ వార్షికోత్సవం సందర్భంగా తమ కొత్త కార్యాలయాన్ని గురువారం హైటెక్‌సిటీలోని సైబర్‌టవర్స్‌లో ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి అమ్జద్ బాషా, జయేశ్‌రంజన్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ఏపీ అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషిచేస్తున్నారని, ఐటీరంగ పురోగతికి ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు.

విస్సెన్ ఇన్ఫోటెక్ నూతన శాఖను ప్రారంభిస్తున్న ఏపీ డిప్యూటీ సీఎం అమ్జద్‌బాషా, ఐటీశాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్ తదితరులు

విస్సెన్ ఇన్ఫోటెక్ సంస్థ ఏపీలోనూ కార్యాలయాన్ని ప్రారంభిస్తే ప్రభుత్వం నుంచి పూర్తిసహకారం అందిస్తామని తెలిపారు. జయేశ్‌రంజన్ మాట్లాడుతూ.. కొత్త ఐటీ కంపెనీల ఏర్పాటుకు, కంపెనీల విస్తరణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకరిస్తుందన్నారు.కార్యక్రమంలో ఇన్ఫోటెక్ సీఈవో అశోక్ తాటిపల్లి, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పట్టణ ప్రగతి ప్రణాళిక నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న సీఎస్ సోమేశ్‌కుమార్

పట్టణప్రగతికి ఏర్పాట్లుచేయండి

- అధికారులకు సీఎస్ సోమేశ్‌కుమార్ ఆదేశం
- కార్యక్రమ నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పట్టణప్రగతి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడానికి కావాల్సిన ఏర్పాట్లుచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 24 నుంచి ప్రారంభమయ్యే పట్టణప్రగతి కార్యక్రమంపై గురువారం బీఆర్కే భవన్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. పురపాలకశాఖ అధికారులు పట్టణప్రగతిపై రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను సీఎస్ పరిశీలించి తగిన సూచనలుచేశారు. ప్రతివార్డుకు నోడల్ అధికారిని నియమించాలని చెప్పారు. పట్టణప్రగతిలో పాల్గొనేందుకు అధికారులు ఒక బృందంగా ఏర్పడాలని అన్నారు. ప్రతివార్డులో 15 మంది సభ్యులతో నాలుగు కమిటీలు ఉండాలని తెలిపారు. అన్ని జిల్లాల్లో వందశాతం ఈ కమిటీలు ఏర్పాటుచేసి, సంబంధిత డాటాను ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్‌లో పొందుపరుచాలని చెప్పారు. కొన్ని జిల్లాలు ఈ ప్రక్రియను ఆలస్యం చేస్తున్నాయని, వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. హరితహారం, పరిశుభ్రత, కమ్యూనిటీ టాయ్‌లెట్లు, శ్మశాన వాటికలు, నర్సరీలు, సమీకృత వెజ్-నాన్ వెజ్ మార్కెట్లు, క్రీడా మైదానాలు, పార్కులపై దృష్టి సారించాలని సూచించారు. నిరక్షరాస్యులను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే నిర్వహించాలని తెలిపారు. ఈ సర్వేను జీహెచ్ఎంసీ, కంటోన్మెంట్ ఏరియాల్లో కూడా చేపట్టాలని స్పష్టంచేశారు. ఫిబ్రవరి, మార్చి నెల గ్రాంట్లుగా 14వ ఆర్థిక సంఘం జీహెచ్ఎంసీకి రూ.156 కోట్లు, మున్సిపాలిటీలకు రూ.140 కోట్లు వచ్చాయని చెప్పారు. నూతనోత్సాహంతో పట్టణప్రగతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి అర్వింద్‌కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్‌కుమార్, సీడీఎంఏ డైరెక్టర్ సత్యనారాయణ, టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఎండీ రఘుమారెడ్డి పాల్గొన్నారు.

పారిశ్రామిక కారిడార్లకు ఏదీ మద్దతు?

మొదటిపేజీ తరువాయి...

ప్రాంతాన్ని.. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రేయింబవళ్లు కృషిచేస్తున్నారు. ఒకవైపు పేదలకు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూనే.. మరోవైపు పారిశ్రామీకరణను ప్రోత్సహించారు. టీఎస్ఐపాస్ పేరుతో తీసుకొచ్చిన నూతన పారిశ్రామిక విధానం యావత్‌దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచింది. రహదారి పారిశ్రామికవాడలను అభివృద్ధిచేయడంద్వారా తెలంగాణ ఉద్యమ ప్రధాన లక్ష్యాలలో ఒకటైన ఉపాధికల్పనను పెద్ద ఎత్తున కల్పించవచ్చని మౌలిక సదుపాయాలను కల్పించవచ్చని సంకల్పించారు. ఇందులో భాగంగానే హైదరాబాద్ – వరంగల్ (హెచ్‌డబ్ల్యూఐసీ), హైదరాబాద్ – నాగపూర్ (హెచ్ఎన్ఐసీ), హైదరాబాద్ – బెంగళూరు (హెచ్‌బీఐసీ) రహదారి పారిశ్రామిక కారిడార్లను మంజూరుచేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. గత ఐదేండ్లలో సీఎం కేసీఆర్ స్వయంగా ప్రధాన మంత్రిని అనేకమార్లు కలిసి ఈ విషయమై సానుకూలంగా స్పందించాలని లిఖితపూర్వకంగా కోరారు. కానీ.. ఈ పారిశ్రామిక కారిడార్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి మద్దతు లభించలేదు. పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా వేగంగా అనుమతుల ప్రక్రియను పూర్తి చేయడంకోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన టీఎస్ఐపాస్ విధానానికి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు లభించాయి. మిషన్ భగీరథ ద్వారా పరిశ్రమలకు నీటిసౌకర్యం కల్పించారు. మౌలిక సదుపాయాలను కల్పించడంకోసం టీఎస్ఐఐసీకి అవసరమైన నిధులు కేటాయించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో ఐటీ, పరిశ్రమలశాఖల మంత్రి కే తారకరామారావు రాష్ట్రంలో పారిశ్రామీకరణకు అలుపెరుగకుండా శ్రమిస్తున్నారు. సీఎం సంకల్పానికి అనుగుణంగా రహదారి పారిశ్రామికవాడలను సాధించడానికి చాలాసార్లు కేంద్ర మంత్రులు, అధికారులను కలిసి వినతిపత్రాలు ఇచ్చివచ్చారు. కానీ కేంద్రం నుంచి ఒక్కటంటే ఒక్క సానుకూల సంకేతం రాలేదు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత సాయమందించాల్సిన కేంద్రం అందుకు విరుద్ధంగా వ్యవహరించడం గమనార్హం. గత ఐదేండ్లుగా పారిశ్రామిక కారిడార్ల గురించి ఎన్ని విజ్ఞప్తులు చేసినా మంజూరుచేయలేదు. ఫార్మాసిటీ, జహీరాబాద్, వరంగల్ టెక్స్‌టైల్ పార్క్ లాంటివాటికి నిధులు ఇవ్వాలని కోరినా పట్టించుకోలేదు. కేంద్రం నుంచి రాజ్యాంగబద్ధంగా వచ్చిన నిధులే తప్ప ఒక్కపైసా కూడా అదనంగా మంజూరుచేయకుండా తెలంగాణ పట్ల కేంద్రం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నది.



హైదరాబాద్ - వరంగల్ ప్రతిపాదిత పారిశ్రామిక కారిడార్..



హైదరాబాద్ నాగపూర్ పతిపాదిత పారిశ్రామిక కారిడార్

హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్ (హెచ్‌డబ్ల్యూఐసీ)

హెచ్‌డబ్ల్యూఐసీ పరిధిలోకి రానున్న పారిశ్రామికవాడలు

1) హైదరాబాద్ ఫార్మా సిటీ
2) చందన్‌వెల్లి టెక్నికల్ టెక్స్‌టైల్ హబ్
3) ఫ్యాబ్ సిటీ (ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్)
4) మహేశ్వరం సైన్స్‌పార్క్ (ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్)
5) ఉప్పల్ ఐటీపార్క్
6) దండుమల్కాపురం పారిశ్రామిక పార్క్
7) భువనగిరి డ్రై పోర్ట్
8) కళ్లెం ఆగ్రో, ఫుడ్ ప్రాసెసింగ్‌పార్క్
9) స్టేషన్ ఘన్‌పూర్ (మల్టీ ప్రోడక్ట్ పార్క్)
10) వరంగల్ ఎయిర్‌పోర్ట్
11) కాకతీయ మెగా టెక్స్‌టైల్‌పార్క్

ఈ కారిడార్‌లో పరిధిలో రానున్న జిల్లాలు

1) హైదరాబాద్ 2) రంగారెడ్డి 3) మేడ్చల్ 4) యాదాద్రి 5) జనగామ 6) వరంగల్ రూరల్ 7) వరంగల్ అర్బన్

ఈ పారిశ్రామిక కారిడార్ అంచనా వ్యయం రూ.29,676 కోట్లు

మౌలిక సదుపాయాల కోసం అంచనా వ్యయం రూ.8499 కోట్లు

మొత్తం అంచనా వ్యయం రూ.38,175 కోట్లు

కేంద్రం నుంచి సహాయం కోరుతున్న మొత్తం రూ.9,507 కోట్లు

రూ.69 వేల కోట్లతో రెండు కారిడార్లు

హెచ్‌డబ్ల్యూఐసీ, హెచ్ఎన్ఐసీలకు సంబంధించిన సమగ్ర ప్రణాళికను రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఐఐసీ) గతంలోనే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ రెండు కారిడార్లకు కలిపి మొత్తం అంచనా వ్యయం రూ.69,083 కోట్లు కాగా (వరంగల్ కారిడార్ రూ.38,175 కోట్లు, నాగపూర్ కారిడార్ రూ.30,908 కోట్లు), ఇందులో దాదాపుగా 25 శాతం నిధులు (రూ.17,229 కోట్లు) కేటాయించాల్సి ఉన్నది. మిగిలిన మొత్తం రూ.51,854 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చుచేస్తుంది. ఐదున్నరేండ్లపాటు వినతులు ఇచ్చిన తర్వాత నిరుడు అక్టోబర్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలపై కేంద్రం చర్చించింది. ఈ ఏడాది జనవరి 7న ఢిల్లీ – ముంబై ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (డీఎంఐసీడీసీ) ఎండీ, సీఈవోలతో రాష్ట్ర అధికారులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వచ్చిన సూచనల ఆధారంగా సవరించిన ప్రతిపాదనలను డీఎంఐసీడీసీకి పంపించారు. ఈ సంస్థ ఆమోదం లభించిన తర్వాత జాతీయ పారిశ్రామికవాడల అభివృద్ధి, అమలు ట్రస్ట్ (ఎన్ఐసీడీఐటీ) బోర్డు తుది ఆమోదానికి పంపిస్తారు. ఈ రెండు కారిడార్లకు ఆమోదం లభిస్తే.. రాష్ట్రంలోని 16 జిల్లాలు వీటి పరిధిలోకి రానున్నాయి. పారిశ్రామికవాడ పరిధిలోని 50 కిలోమీటర్ల వరకు ఉన్న ప్రాంతాలను పరిగణనలోకి తీసుకొనే వెసులుబాటు ఉంటుంది. వరంగల్ కారిడార్‌లో మొత్తం 11 పారిశ్రామిక పార్కులు రానుండగా.. నాగపూర్ కారిడార్‌లో 20 వాడలు రానున్నాయి. ఫార్మాసిటీ, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, జహీరాబాద్ నిమ్జ్ వంటి పలు పార్కులు ఇందులో భాగంకానున్నాయి.

లక్షల మందికి ఉపాధి అవకాశాలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కారిడార్లు కార్యరూపం దాలిస్తే.. పెద్ద ఎత్తున పరిశ్రమలు తరలివస్తాయి. లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. కారిడార్లు ఉన్న ప్రాంతాల్లో మౌలిక వసతులు అభివృద్ధి చెందుతాయి. ముడిసరుకులు, ఉత్పత్తులకోసం రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి. దేశవ్యాప్తంగా రవాణా అనుసంధానమవుతుంది. జాతీయ రహదారులను ఆనుకొనే పారిశ్రామిక పార్కులను ఏర్పాటుచేస్తారు. ఒకవేళ జాతీయ రహదారికి దూరంగా ఏర్పాటుచేయాల

చితికిన బతుకులు

రోడ్డు ప్రమాదంలో తుక్కుతుక్కయిన కేరళ బస్సు

- తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం
- కేరళకు చెందిన 20 మంది దుర్మరణం
- కేరళ ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంటైనర్ లారీ
- టైరు పగిలి లారీ అదుపుతప్పడమే కారణం

కోయంబత్తూరు/తిరువనంతపురం, ఫిబ్రవరి 20: తమిళనాడులో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తప్పుడు మార్గంలో వచ్చిన కంటైనర్ లారీ కేరళ రాష్ట్ర ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సు నామరూపాలు లేకుండా తునాతునకలైంది. సేలం-కోచి రహదారిలోని తిరుప్పూర్ సమీపంలోని అవినాషి వద్ద జరిగిన ఈ దుర్ఘటనలో 20 మంది దుర్మరణం చెందగా, 28 మంది గాయపడ్డారు. మరణించిన వారిలో ఆరుగురు మహిళలతోపాటు బస్సు డ్రైవర్ వీడీ గిరీశ్, కండక్టర్ వీఆర్ బైజు కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతులంతా కేరళకు చెందినవారేనని చెప్పారు. బెంగళూరు నుంచి ఎర్నాకుళం వెళ్తున్న కేరళ ఆర్టీసీ బస్సులో 48 మంది ప్రయాణికులున్నారని, ప్రమాదం జరిగినప్పుడు వారిలో చాలా మంది నిద్రలో ఉన్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రుల్లో కొందరిని తిరుప్పూర్ ప్రభుత్వ దవాఖానకు, మరికొందరిని కోయంబత్తూరు దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో కొందరు ప్రమాదం షాక్ నుంచి తేరుకోలేకపోతున్నారు. కేరళ సీఎం పినరాయి విజయన్ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారికి సాయంగా ఉండటానికి రవాణా మంత్రి ఏకే శశింద్రన్, వ్యవసాయ మంత్రి వీఎస్ సునీల్‌కుమార్‌ను ఘటనా స్థలానికి పంపించారు. మృతుల కుటుంబాలకు రూ. పది లక్షల చొప్పున పరిహారాన్ని చెల్లిస్తామన్నారు. కాగా, కంటైనర్ లారీ టైరు పగలడంవల్లనే ఈ ప్రమాదం జరిగిందని, మృతులంతా కేరళకు చెందినవారేనని తమిళనాడు సీఎం కే పళనిస్వామి తెలిపారు. మరోవైపు ప్రమాదం అనంతరం పారిపోయిన కంటైనర్ లారీ డ్రైవర్ హేమరాజ్‌ను అనంతరం పోలీసులు అరెస్ట్ చేశారు. అతడు ఎర్నాకుళంకు చెందిన వ్యక్తి అని, టైల్స్ లోడుతో వెళ్తున్న కంటైనర్ లారీ టైరు పేలడంతో నియంత్రణ కోల్పోయి తప్పుడు మార్గంలోకి వచ్చి కేరళ ఆర్టీసీ బస్సును వేగంగా ఢీకొన్నదని పాలక్కాడ్ ఎస్పీ శివ విక్రమ్ తెలిపారు. కేరళ బస్సు ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

లింగాయత్ మఠాధిపతిగా ముస్లిం

బెంగళూరు: కర్ణాటకలోని ఓ లింగాయత్ మఠానికి ముస్లిం వ్యక్తి అధిపతి అయ్యారు. గడగ్ జిల్లాలోని మురుగేంద్ర పౌరనేశ్వర మఠంలో ఈ అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. మఠానికి చెందిన గోవింద్ భట్, బసవేశ్వరుడి బోధనలను విశ్వసించే దివాన్ షరీఫ్ ముల్లాకు జంధ్యాన్ని ధరింపజేసి మఠం బాధ్యతలను అప్పగించారు. మఠానికి చెందిన కజురి స్వామిజీ కూడా సంప్రదాయం ప్రకారం ఇష్టలింగాన్ని దివాన్‌కు అందజేశారు. చిత్రదుర్గలోని శ్రీజగద్గురు మురుగరాజేంద్ర మఠానికి చెందిన 361 శాఖల్లో గడగ్‌లోని లింగాయత్ మఠం ఒకటి. అక్కడి స్వామీజీల బోధనలకు ఆకర్షితులైన దివాన్ షరీఫ్ ముల్లా తల్లిదండ్రులు.. ఆ మఠానికి రెండు ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారు. ఈ క్రమంలో షరీఫ్ కూడా మఠం పట్ల ఆకర్షితులై.. అందులో చేరారు. తాను మఠం బాధ్యతలు చేపట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించలేదని దివాన్ షరీఫ్ తెలిపారు. బసవ బోధనలను మరింతంగా ప్రచారం చేస్తానని చెప్పారు. 'నీ కులం, మతం ఏమిటన్నది ప్రధానం కాదు. దేవుడు చూపిన మార్గాన్ని అనుసరిస్తే మనుషులు సృష్టించిన కులమతాలనేవి అడ్డంకులు కావు' అని శ్రీ మురుగరాజేంద్ర కొరానేశ్వర స్వామి చెప్పారు. సీఏఏకు వ్యతిరేకంగా ముస్లింలు పోరాడుతున్నవేళ కర్ణాటకలో ఈ ఘటన జరుగడం ప్రాధాన్యం సంతరించుకున్నది. కాగా, గడగ్ మఠంలో ఇలాంటివి సాధారణమేనని, గతంలోనూ కొందరు ముస్లింలు జాత్రా కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించారని కాంగ్రెస్ నేత హెచ్‌కే పాటిల్ తెలిపారు.

తన గురువుతో దివాన్ షరీఫ్ ముల్లా

70 లక్షలు కాదు లక్షే!

ట్రంప్‌కు స్వాగతం పలికే ప్రజల సంఖ్యపై అహ్మదాబాద్ కమిషనర్ వివరణ

22 కి.మీ. పొడవున రోడ్‌షో.. మోతెరా స్టేడియంలో 'నమస్తే ట్రంప్' సభ

రోడ్డు పొడవున సాంస్కృతిక ప్రదర్శనలకు ఏర్పాట్లు

100 కెమెరాలతో ప్రపంచమంతటా ప్రత్యక్ష ప్రసారం

అహ్మదాబాద్, ఫిబ్రవరి 20: గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో తనకు 70 లక్షల మంది స్వాగతం పలుకుతారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆశపడుతుండగా, స్థానిక యంత్రాంగం మాత్రం లక్ష మందిని సమీకరించేందుకు అష్టకష్టాలు పడుతున్నది. 'నమస్తే ట్రంప్' పేరిట భారీ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. ఈ నెల 24, 25 తేదీల్లో భారతలో ట్రంప్ పర్యటించనున్నారు. సోమవారం అహ్మదాబాద్‌లో విమానాశ్రయం నుంచి కొత్తగా నిర్మించిన మోతెరా క్రికెట్ స్టేడియం వరకు ఆయన 22 కిలోమీటర్లు రోడ్‌షోలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రోడ్డుకిరువైపులా దాదాపు 70 లక్షల మంది తనకు స్వాగతం పలుకుతారని మోదీ తనతో చెప్పారని ఇటీవల ట్రంప్ పేర్కొన్న సంగతి తెలిసిందే. అయితే నగరంలోనే 70 లక్షల జనాభా లేదని మున్సిపల్ అధికారి ఒకరు చెప్పారు. ట్రంప్‌కు లక్ష నుంచి రెండు లక్షల మంది నగరవాసులు స్వాగతం పలికే అవకాశం ఉందని నగర మున్సిపల్ కమిషనర్ విజయ్ నెహ్రా తెలిపారు. అనంతరం క్రికెట్ స్టేడియంలో అమెరికా అధ్యక్షుని గౌరవార్థం 'నమస్తే ట్రంప్' కార్యక్రమం జరుగనుంది. విమానాశ్రయంలో దిగిన అనంతరం ప్రధాని మోదీతో కలిసి ట్రంప్ ముందుగా సబర్మతి ఆశ్రమాన్ని సందర్శిస్తారని, ఆ తరువాత అక్కడి నుంచి ఇద్దరు నేతలు క్రికెట్ స్టేడియం వరకు రోడ్‌షోలో పాల్గొంటారని నెహ్రా తెలిపారు. రోడ్‌షోను అటు అమెరికా అధ్యక్షునికి, ఇటు గుజరాత్ వాసులకు చిరస్మరణీయమైనదిగా మార్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు చెప్పారు. రోడ్‌షోలో భాగంగా అక్కడక్కడా 50 వేదికలు ఏర్పాటు చేసి ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రదర్శనల కోసం దేశమంతటి నుంచి కళాకారులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఒక్కో రాష్ట్రానికి ప్రత్యేక వేదికను ఏర్పాటు చేస్తామని, ఆయా రాష్ట్రాల కళాకారులు తమ సంప్రదాయ దుస్తులను ధరించి తమ ఆట, పాటతో అలరిస్తారని చెప్పారు. ఇక రోడ్‌షో జరిగే మార్గమంతా ప్రపంచం దృష్టిని ఆకర్షించే విధంగా అలంకరిస్తామని తెలిపారు. రోడ్‌షో జరిగే మార్గంలో దూరదర్శన్ 100 కెమెరాలను ఏర్పాటు చేస్తుందని, ఆ కార్యక్రమం ప్రపంచమంతటా ప్రత్యక్ష ప్రసారం అవుతుందని చెప్పారు. మరోవైపు ట్రంప్ పర్యటనకు జనసమీకరణపై సామాజిక మాధ్యమాలలో నెటిజన్లు సెటైర్లు విసురుతున్నారు. రాజకీయపార్టీల బహిరంగ సభలకు మాదిరిగానే దీనికి కూడా జనసమీకరణ చేస్తారేమోనని పలువురు వ్యాఖ్యానించారు. 70 లక్షల మందితో స్వాగతం పలికేందుకు ట్రంప్ దేవుడా అంటూ కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. ట్రంప్ పర్యటన కోసం చేస్తున్న ఏర్పాట్లపై శివసేన విరుచుకుపడింది. 'ఇది బీజేపీ బానిస మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నది' అని విమర్శించింది. ఇదిలా ఉండగా, గుజరాత్ సీఎం విజయ్ రూపాని గురువారం ట్రంప్ పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు.


'నమస్తే ట్రంప్' సభ జరుగనున్న మోతెరాలోని క్రికెట్ స్టేడియం వద్ద పోలీసుల బందోబస్తు

నిరసనలకు 'లెఫ్ట్' సిద్ధం

ట్రంప్ పర్యటనకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపాలని సీపీఐ.. పురోగామి శక్తులకు పిలుపునిచ్చింది. ట్రంప్ పర్యటనను వ్యతిరేకించాలని సీపీఎం కూడా ఇదివరకే పిలుపునిచ్చింది.

జైలుగోడకు తల బాదుకున్న వినయ్

- నిర్భయ దోషి మరో ఎత్తుగడ.. స్వల్ప గాయాలు
- అతడి ఆరోగ్యపరిస్థితిపై నివేదిక ఇవ్వాలని ఢిల్లీ కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: తీహార్ జైలులో ఉన్న నిర్భయ దోషులు ఉరి నుంచి తప్పించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. దోషుల్లో ఒకడైన వినయ్ శర్మ జైలు గదిలోని గోడకు తల బాదుకున్నాడని అధికారులు తెలిపారు. 'ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో వినయ్ తన గదిలో కూర్చున్న సమయంలో గోడకు తల బాదుకున్నాడు. భద్రతా సిబ్బంది చూసి అతడిని అడ్డగించారు. వెంటనే డాక్టర్‌ను పిలిపించి చికిత్స అందించాం' అని ఓ సీనియర్ జైలు అధికారి తెలిపారు. ఈ ఘటనలో వినయ్‌కి స్వల్ప గాయాలయ్యాయని, అతడికి జైలులోనే చికిత్స అందిస్తున్నామని వెల్లడించారు. వినయ్ కొన్నాళ్లుగా సరిగా తినడం లేదని, చిరాగ్గా ఉంటున్నాడని జైలు అధికారులు చెప్పున్నారు. ఇదే కేసులోని మిగతా ముగ్గురు దోషులతో పోలిస్తే భిన్నంగా ప్రవర్తిస్తున్నాడని పేర్కొన్నారు. మరోవైపు వినయ్ శర్మ మానసిక స్థితి సరిగా లేదని, స్కిజో ఫ్రేనియాతో బాధపడుతున్నాడని, తలకు గాయాలయ్యాయని, అతడికి మెరుగైన వైద్యం అందించాలంటూ అతడి తరపు న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ అదనపు సెషన్స్ కోర్టు గురువారం విచారణ జరిపింది. ఈ విషయంలో వివరణ ఇవ్వాలంటూ తీహార్ జైలు అధికారులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను శనివారానికి వాయిదా వేసింది. నలుగురు నిర్భయ దోషులను మార్చి 3న ఉరితీయాలంటూ ఢిల్లీ కోర్టు ఈ నెల 17న డెత్ వారంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే.

అసాంజేను ట్రంప్ క్షమిస్తానన్నారు!

లండన్, ఫిబ్రవరి 20: అమెరికా అధ్యక్ష ఎన్నికల సందర్భంగా (2016లో) తన ప్రత్యర్థి హిల్లరీ క్లింటన్‌కు సంబంధించిన ఈమెయిల్స్ లీకేజీలో రష్యా పాత్ర లేదని అంగీకరిస్తే వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజేకు క్షమాభిక్ష పెడుతానంటూ ట్రంప్ హామీ ఇచ్చారని, న్యాయవాది జెన్నిఫర్ రాబిన్సన్ లండన్‌లోని ఓ కోర్టుకు తెలిపారు. ట్రంప్ ఈ విషయాన్ని అమెరికా చట్టసభ సభ్యుడు డానా రోహ్రాబాకర్ ద్వారా అసాంజేకు చేరవేశారని చెప్పారు. గూఢచర్యం అభియోగాల కింద అసాంజేను అమెరికాకు అప్పగించాలన్న కేసుపై బుధవారం జరిగిన విచారణ సందర్భంగా న్యాయవాది ఈ విషయం వెల్లడించారు. గూఢచర్యానికి పాల్పడినట్టు రుజువైతే అసాంజేకు 175 ఏండ్ల జైలుశిక్ష పడుతుంది. గత అధ్యక్ష ఎన్నికల సందర్భంగా హిల్లరీకి సంబంధించిన పలు ఈమెయిల్స్‌ను వికీలీక్స్ బయటపెట్టింది. ఈ ఈమెయిల్స్ కారణంగా హిల్లరీకి రాజకీయంగా నష్టం జరిగింది. అయితే హిల్లరీకి చెందిన డెమోక్రటిక్ నేషనల్ కమిటీ కంప్యూటర్లను రష్యా హ్యాక్ చేసిందని అమెరికా ఇంటెలిజెన్స్ సంస్థ ఆ తరువాత బయటపెట్టింది. కానీ ఈమెయిల్స్ లీకేజీలో రష్యా పాత్ర లేదంటూ ట్రంప్ వెనకేసుకొచ్చారు.

గడువు ముగియకుండానే డెత్ వారంటా?

గుజరాత్ కోర్టుపై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: మరణశిక్ష పడిన దోషులు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు 60 రోజుల గడువు ఉంటుందని, అది పూర్తి కాకుండానే డెత్ వారంట్ ఎలా జారీ చేస్తారని సుప్రీంకోర్టు గురువారం ఆగ్రహం వ్యక్తం చేసింది. లైంగిక దాడి హత్య కేసులో గుజరాత్‌కు చెందిన అనిల్ సురేంద్ర సింగ్ యాదవ్‌కు ఆ రాష్ట్ర సెషన్స్ కోర్టు డెత్‌వారంట్ జారీచేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యంపై ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బోబ్డే నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు 2015లో ఓ కేసులో '60 రోజుల గడువు' ఉండాలంటూ ఇచ్చిన తీర్పును ధర్మాసనం ఉద్ఘాటించింది. 'ఇలాంటి స్పష్టమైన ఆదేశాలు ఉండగా ఎలా అతిక్రమిస్తారు? దీనిపై ఎవరో ఒకరు వివరణ ఇవ్వాలి. న్యాయ ప్రక్రియలో ఇలాంటివి జరుగకూడదు' అని పేర్కొన్నది. సుప్రీంకోర్టు తీర్పును అతిక్రమించి ఎలా వారంట్ జారీ చేశారో కనుక్కోవాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ధర్మాసనం ఆదేశించింది.

వంటగ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ డెహ్రాడూన్‌లో మహిళల ఆందోళన

వచ్చే నెలలో వంట గ్యాస్ ధరలు తగ్గొచ్చు

కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్

రాయ్‌పూర్, ఫిబ్రవరి 20: గ్యాస్ సిలిండర్ ధరలు వచ్చే నెలలో తగ్గుముఖం పట్టే అవకాశముందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం ఛత్తీస్‌గఢ్‌కు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ 'గ్యాస్ సిలిండర్ ధరలు వరుసగా పెరుగుతున్నాయని అనడం సరికాదు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గుల వల్ల గ్యాస్ సిలిండర్ ధరలు పెరుగుతుంటాయి. ఈ నెలలో కూడా ఈ కారణంతోనే ధరలు పెరిగాయి. అంతేగాక శీతాకాలంలో గ్యాస్ వినియోగం పెరుగుతుంది. ఇది కూడా అంతర్జాతీయ మార్కెట్‌పై ఒత్తిడి పడటానికి ఓ కారణంగా చెప్పవచ్చు. అయితే అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులను పరిశీలిస్తుంటే వచ్చే నెలలో గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గుముఖం పట్టే అవకాశమున్నట్లు తెలుస్తున్నది' అని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు.

జర్మనీలో ఉన్మాది ఘాతుకం

జాత్యహంకారానికి తొమ్మిది మంది బలి

- మృతుల్లో టర్కీ దేశస్థులు, కుర్ద్ సంతతివారు

హనావు, ఫిబ్రవరి 20: జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ నగర శివార్లలోని హనావులో జాత్యహంకార భావాలు గల ఓ ఉన్మాది విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డాడు. నగరంలోని పలు ప్రాంతాల్లో అతడు జరిపిన కాల్పుల్లో తొమ్మిదిమంది మృత్యువాత పడగా, పలువురు గాయపడ్డారు. తొలుత హనావులోని హుక్కా బార్‌లో కాల్పులు జరిపిన ఆ ఉన్మాది.. తరువాత పలు ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డాడని అధికారులు తెలిపారు. హుక్కాబార్‌లో తొలుత డోర్‌బెల్ కొట్టాడని, తలుపు తెరుచుకోగానే విచక్షణారహితంగా కాల్పులు జరిపాడని చెప్పారు. ఆ తరువాత అక్కడి నుంచి ఓ కారులో పారిపోయి 'అరేనా బార్ అండ్ కేఫ్'కు చేరుకున్నాడని, అక్కడ కూడా డజను మందిపై కాల్పులు జరిపాడని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. కాల్పుల విషయం తెలియగానే సాయుధ భద్రతా బలగాలు నగరాన్ని చుట్టుముట్టాయి. తొలుత ఉగ్రవాద దాడిగా భావించిన అధికారులు.. వెంటనే భద్రతాపరమైన చర్యలు చేపట్టారు. హెలికాప్టర్లతో గాలింపు చేపట్టారు. సీసీటీవీ కెమెరాల సహాయంతో దుండగుడు ప్రయాణించిన కారును వెంబడించగా, ఇంటి వద్ద తన తల్లితోపాటు అతడు విగతజీవునిగా కనిపించాడని జర్మనీలోని హెస్సీ రాష్ట్ర మంత్రి పీటర్ బ్యూత్ చెప్పారు. ఆ ఉన్మాది ఆత్మహత్య చేసుకోవడానికి ముందు 72 ఏండ్ల తల్లిని కూడా కాల్చి చంపినట్టు తెలుస్తున్నదని అన్నారు. దుండగుడిని టోబియాస్‌గా గుర్తించారు. ఉన్మాదికి సంబంధించిన వెబ్‌సైట్‌ను పరిశీలిస్తే అతడు జాత్యహంకారి అని, విదేశీయులంటే విముఖత చూపేవాడని తెలుస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. 24 దేశాల వారిని నిర్మూలించాలని అతడు కొన్ని పత్రాలలో రాసుకున్నాడని తెలిపారు. ఉన్మాది మొత్తం తొమ్మిది మందిని బలితీసుకున్నాడని చెప్పారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. జాత్యహంకారంతోనే అతడు కాల్పులు జరిపినట్టు తమ ప్రాథమిక దర్యాప్తులో తెలుస్తున్నదని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. మృతుల్లో ఎక్కువ మంది టర్కీ దేశస్థులు, కుర్ద్ సంతతికి చెందిన వారని తేలింది.

ఇది జాత్యహంకార విషం : మెర్కెల్

జర్మనీ చాన్స్‌లర్ ఏంజిలా మెర్కెల్ ఉన్మాది కాల్పుల ఘటనను ఖండించారు. ఇది జాత్యహంకార విషం అని ఆమె వ్యాఖ్యానించారు. 'జాత్యహంకారం ఓ విషం, ద్వేషం, ఈ విషం మన సమాజంలో విస్తరిస్తున్నది. దీనివల్లనే అనేక నేరాలు జరుగుతున్నాయి' అని పేర్కొన్నారు. నాజీలు మళ్లీ పురుడు పోసుకుంటుంటే వారిని మొగ్గలోనే తుంచేయాలని ఇంజేబ్యాంక్ అనే 82 ఏండ్ల వృద్ధురాలు వ్యాఖ్యానించారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో నాజీల ఘోరాలను తాను చూశానని, తన తల్లి కూడా ఒక బాధితురాలని చెప్పారు.

కట్నం కోసం దారుణంగా హింసిస్తున్నాడు

భర్తపై జాతీయ హాకీ టీం మాజీ కెప్టెన్ లతాదేవి ఫిర్యాదు

గౌహతి: భర్త తనను కట్టేసి దారుణంగా కొట్టాడని, మూడు గంటలపాటు చిత్రహింసలకు గురిచేశాడని అర్జున అవార్డు గ్రహీత, జాతీయ హాకీ టీం మాజీ కెప్టెన్ సూరజ్ లతాదేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రైల్వేలో మాజీ ఉద్యోగి అయిన భర్త శాంత కుమార్, అదనపుకట్నం కోసం తనను వేధిస్తున్నాడని గురువారం ఆమె ఆరోపించారు. తన పేరుతో ఉన్న భూమిని ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నాడని, నిరాకరించడంతో నాటి నుంచి చిత్రహింసలకు గురిచేస్తున్నాడని పేర్కొన్నారు. కామన్‌వెల్త్ గేమ్స్‌లో ఆమె ప్రతిభ ఆధారంగా 2007లో నిర్మించిన బాలీవుడ్ చిత్రం 'చక్ దే ఇండియా' సూపర్ హిట్ అయ్యి ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది.

తరలించినా నష్టమేమీ లేదు

షాహీన్‌బాగ్ నిరసనకారులతో మధ్యవర్తిత్వ కమిటీ

షాహీన్‌బాగ్‌లో నిరసనకారులతో మాట్లాడుతున్న సాధన, సంజయ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: సుప్రీంకోర్టు నియమించిన మధ్యవర్తిత్వ కమిటీ రెండో రోజైన గురువారం కూడా షాహీన్ బాగ్ నిరసనకారులతో సమావేశమైంది. అయితే నిరసనకారులతో మీడియా ముందు చర్చించడానికి కమిటీ సభ్యులైన న్యాయవాదులు సంజయ్ హెగ్డే, సాధన రామచంద్రన్ నిరాకరించారు. ఈ సందర్భంగా సంజయ్ హెగ్డే స్పందిస్తూ 'దేశంలో నిరసనలకు షాహీన్‌బాగ్ ఓ ఉదాహరణగా నిలిచింది. అయితే, నిరసన ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దు. నిరసన ప్రదేశాన్ని షాహీన్‌బాగ్ నుంచి మరో ప్రాంతానికి తరలించినా ఉద్యమానికి నష్టమేమీ ఉండదు' అని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాన్ని దేశ ప్రజలందరూ చూస్తూనే ఉన్నారని, అందులో ప్రధాని మోదీ కూడా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ నిరసనకారుడు కలుగజేసుకుంటూ 'మేడం నా పిల్లల భవిష్యత్‌ను తలచుకుంటే భయమేస్తుంది. నేను చనిపోయినా బాధలేదుకానీ.. నా పిల్లలు పూర్తి హక్కులతో ఇక్కడ జీవించాలి' అని ఆవేదన వ్యక్తం చేశారు.

అయోధ్యలో భూమిపూజకు రండి

ప్రధాని మోదీని ఆహ్వానించిన రామమందిరం ట్రస్ట్ సభ్యులు

న్యూఢిల్లీ: రామమందిరం ట్రస్ట్ సభ్యులు గురువారం ప్రధాని మోదీని ఆయన నివాసంలో కలిశారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం జరిగే భూమి పూజకు హాజరు కావాలని కోరారు. ట్రస్ట్ పాలకవర్గం బుధవారం ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వారు ప్రధానిని మర్యాదపూర్వకంగా కలిశారు. ట్రస్ట్ అధ్యక్షుడు నృత్య గోపాల్‌దాస్ మీడియాతో మాట్లాడుతూ.. మోదీ ఆహ్వానం మేరకు తాము మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. భూమి పూజ మరికొన్ని నెల్లలో ఉంటుందని, తేదీని ఇంకా నిర్ణయించలేదని చెప్పారు. వీహెచ్‌పీ అంతర్జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు అలోక్ కుమార్ మాట్లాడుతూ.. శ్రీరామనవమి నేపథ్యంలో మార్చి 25 నుంచి ఏప్రిల్ 8వ వరకు 'రామోత్సవ్' పేరుతో వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు.

బాలల ఆరోగ్యానికి ముప్పు

- భారత్‌కు ఐరాస హెచ్చరిక
- పిల్లల ఎదుగుదల సూచీలో 131వ స్థానం
- సుస్థిరాభివృద్ధి సూచీలో 77వ ర్యాంకు

ఐరాస, ఫిబ్రవరి 20: భారత్‌లో చిన్నారుల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని ఐక్యరాజ్య సమితి (ఐరాస) నివేదిక హెచ్చరించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి (యూనిసెఫ్), ద లాన్సెట్ మెడికల్ జర్నల్ సహాయంతో వివిధ దేశాలకు చెందిన 40 మంది శిశు, బాలల ఆరోగ్య నిపుణులు 180 దేశాల్లో అధ్యయనం చేసి బాలల ఎదుగుదల సూచీ (చైల్డ్ ఫ్లరిషింగ్ ఇండెక్స్), సుస్థిరాభివృద్ధి సూచీని విడుదల చేసింది. ఈ ర్యాంకులు తాజాగా విడుదలయ్యాయి. భారత్.. బాలల ఎదుగుదల సూచీలో 131, సుస్థిరాభివృద్ధిలో 77వ స్థానంలో నిలిచింది.

మనకన్నా నేపాల్, భూటాన్ మెరుగు

బాలల ఎదుగుదల సూచీకి సంబంధించి.. ఆయా దేశాల్లో ఐదేండ్లలోపు చిన్నారుల ఆరోగ్యం, తల్లుల ఆరోగ్యం, అందుబాటులో మాతాశిశు ఆరోగ్య సేవలు, వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుద్ధ్యం, పేదరికం, ఆత్మహత్యలు, విద్య, పోషణ, హింస నుంచి రక్షణ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ సూచీలో భారత్ 131వ స్థానంలో నిలిచింది. మన పొరుగున ఉన్న శ్రీలంక (68), చైనా (43), భూటాన్ (113), మనదేశం కన్నా ముందు ఉండటం గమనార్హం. పాకిస్థాన్ (140), బంగ్లాదేశ్ (143), నేపాల్ (144) మాత్రమే వెనుక ఉన్నాయి. ఈ జాబితాలో నార్వే మొదటిస్థానంలో నిలిచింది.

విచ్చలవిడిగా కర్బన ఉద్గారాల విడుదల

సుస్థిరాభివృద్ధి సూచీకి సంబంధించి.. ఆయా దేశాలు విడుదల చేస్తున్న తలసరి కర్బన ఉద్గారాల పరిమాణం, 2030 నాటికి సాధించాల్సిన లక్ష్యాలతో పోల్చితే ఆయా దేశాల పనితీరు ఎలా ఉన్నదో పరిశీలించారు. తలసరి కర్బన ఉద్గారాల పరిమాణం ఆధారంగా లెక్కించినప్పుడు.. ఆఫ్రికా దేశాలైన బురుండి, చాద్, సోమాలియా అగ్రస్థానంలో ఉండగా.. ఖతార్ అట్టడుగున నిలిచింది. భారత్ 77వ ర్యాంకు సాధించింది.

ప్రమాదకరంగా టీవీ ప్రకటనలు

టీవీలు, ఇతర మాధ్యమాల్లో వస్తున్న వేలాది ప్రకటనలు బాలలను తప్పుదోవ పట్టిస్తున్నాయని నివేదిక హెచ్చరించింది. దీంతో చిన్నారులు చిరుతిండ్లు, శీతల పానీయాలు, ఇతర అనారోగ్యకరమైన ఆహారపదార్థాలకు ఆకర్షితులై అధిక బరువు, ఊబకాయం వంటి సమస్యలు కొనితెచ్చుకుంటున్నారని తెలిపింది. 1975లో ప్రపంచ వ్యాప్తంగా చిన్నారులు, పెద్దలు కలిపి 1.10 కోట్ల మంది ఊబకాయులు ఉంటే, 2016నాటికి 11 రెట్లు పెరిగి ఈ సంఖ్య 12.4 కోట్లకు చేరిందని వెల్లడించింది. తప్పుడు ప్రకటన ప్రభావం యువతపై సైతం ఉంటున్నదని హెచ్చరించింది.

ఒవైసీ సభలో పాక్ అనుకూల నినాదాలు

తీవ్రంగా ఖండించిన ఎంఐఎం అధినేత

నినాదాలు చేస్తున్న యువతిని అడ్డుకుంటున్న ఒవైసీ

బెంగళూరు, ఫిబ్రవరి 20: కర్ణాటకలోని బెంగళూరులో సీఏఏకు వ్యతిరేకంగా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ పాల్గొన్న నిరసన సభలో ఓ యువతి 'పాకిస్థాన్ జిందాబాద్' అంటూ నినాదాలు చేయడం కలకలం రేపింది. 'రాజ్యాంగాన్ని పరిరక్షించండి' అన్న పేరుతో గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేదికపైకి వచ్చిన సదరు యువతి 'పాకిస్థాన్ జిందాబాద్' అంటూ నినాదాలు చేయడంతో ఒవైసీ వెంటనే అప్రమత్తమై ఆమె నుంచి మైకును లాక్కున్నారు. ఆ యువతి చర్యను ఖండించిన ఆయన, తనకు లేదా తన పార్టీకి ఆమె వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. తామంతా భారత్‌వైపే ఉంటామని, శత్రు దేశమైన పాక్‌కు ఎప్పుడూ మద్దతు ఇవ్వబోమన్నారు. దేశాన్ని రక్షించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని పేర్కొన్నారు. కాంగ్రెస్ కూడా యువతి తీరును తప్పుపట్టింది. ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఆ యువతిని అమూల్య లియోనాగా గుర్తించిన పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి దేశద్రోహం కింద కేసు నమోదు చేశారు.

జాతీయవాదంతో జాత్యహంకారం ముడి

ఆరెస్సెస్ చీఫ్ మోహన్



జమ్ముకశ్మీర్‌కు 370 ఆర్టికల్ రద్దుచేసిన తర్వాత, ఆర్టికల్ 371ను కూడా రద్దుచేస్తారని కొందరు వదంతులు పుట్టిస్తున్నారు. నేను హామీ ఇస్తున్నా. ఈశాన్య రాష్ట్రాలకు సంబంధించిన 371ఆర్టికల్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దుచేయబోం, అలాంటి ఆలోచనే లేదు. అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి 33 ఏండ్లయినా ప్రత్యేక ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు లేకపోవటం విషాదం.

అమిత్ షా, కేంద్ర హోంమంత్రి

పంట బీమాను కుదించటం, పంట బీమా రైతులకే వదిలి స్వచ్ఛందం చేయటం కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యకు నిదర్శనం. దీంతో కోట్ల మంది రైతులు తీవ్రంగా నష్టపోతారు. మరోమారు మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేకి అని నిరూపించుకున్నది.

పి.చిదంబరం, కాంగ్రెస్ సీనియర్ నేత

చరిత్రలో నేడు

1431

నాస్తికత్వాన్ని ప్రచారం చేసినందుకు కోర్టు విచారణ ఎదుర్కొన్న ఫ్రెంచి జాతీయ యోధురాలు జోన్ ఆఫ్ ఆర్క్.

1848

లండన్‌లో 'కమ్యూనిస్టు మ్యానిఫెస్టో'ను విడుదల చేసిన కార్ల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఎంగెల్స్.

1965

అమెరికాలోని న్యూయార్క్ నగరంలో హక్కుల కార్యకర్త మాల్కమ్ ఎక్స్ హత్య.

జమ్ముకశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలేవీ ఫలించటం లేదు. కశ్మీర్‌లో జరుగాల్సిన 12,500 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించలేకపోవటం అక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దంపడుతున్నది. మరోవైపు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు కశ్మీర్‌లోని ప్రధాన పార్టీలు, అధికారులతో సమావేశమై ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. కానీ పార్టీలన్నీ పార్టీరహితంగా ఎన్నికలు నిర్వహించాలనీ, నిర్బంధంలో ఉన్న నేతలందరినీ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఆర్టికల్ 370 రద్దుచేసి ఏడాది గడుస్తున్నా ఇంకా ఎన్నికలు నిర్వహించలేక పోవటం అంతా మంచిగా ఏమీ లేదనే దానికి సూచిక.

ది టైమ్స్ ఆఫ్ ఇండియా

కరోనా వైరస్‌కు సంబంధించి దాని జన్యు నిర్మాణం తెలుసుకొని నివారణ చర్యలకు పూనుకోవాలని డబ్ల్యూహెచ్‌వో తెలిపింది. మొదట కోవిడ్-19ను గుర్తించినప్పటి నుంచీ చైనా అద్భుత పనితీరుతో నివారణ చర్యలు చేపడుతున్నప్పటికీ 2004 మంది చనిపోయారు. 74,185 మంది వైరస్ బారినపడ్డారు. నిఫా వైరస్ విషయంలో 2018లో కేరళ ప్రభుత్వం వ్యవహరించిన తీరులో కరోనా వైరస్‌ను కట్టడి చేయలేకపోవటం ఆశ్చర్యం.

ది హిందూ

కాంగ్రెస్‌లో మథనం

ఢిల్లీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీలో అంతర్మథనం సాగుతున్నది. ఢిల్లీ ఎన్నికలు ఒక సందర్భాన్ని సృష్టించాయి కానీ, ఈ ఎన్నికలతో నిమిత్తం లేకుండా పార్టీ నాయకత్వ అంశంపై చర్చ తప్పనిసరిగా సాగవలసిందే. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వరుసగా రెండవ సారి ఘోర పరాజయాన్ని పొందింది. కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానంలో కూడా గెలువకపోవడమే కాదు, 66 మంది అభ్యర్థులలో 63 మంది డిపాజిట్ కోల్పోయారు. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి పడిన ఓట్లు తొమ్మిది శాతానికి కొంచెం ఎక్కువ. ఈసారి ఇంకా తక్కువగా దాదాపు నాలుగున్నర శాతానికి పడిపోయాయి. పార్టీ బలమైన అభ్యర్థులుగా గుర్తింపు పొందిన వారు కనీసం ఐదు శాతం ఓట్లు తెచ్చుకోలేకపోవడం ఆశ్చర్యకరం. మైనారిటీలు బలంగా ఉన్నచోట్ల పార్టీ పరిస్థితి కొంచెం మెరుగ్గా ఉంటుందనే భావన మొదట్లో వ్యక్తమైంది. కానీ అంతటా అదే పరిస్థితి. అయితే 2015 నాటికి ఇప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో మరింత దెబ్బతిన్నప్పటికీ, ఈ రెండింటికీ మధ్య జరిగిన 2019 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి 22.46 శాతం ఓట్లు రావడం గమనార్హం. అంతకుముందు 2013 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి 24.55 శాతం ఓట్లు లభించాయి. గత లోక్‌సభ ఎన్నికలలో ఢిల్లీ ఓటర్లు బీజేపీకి ఘన విజయం కట్టబెట్టారు. కానీ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు ఇచ్చారు. ఈ మొత్తం ఎన్నికల సరళిని పరిశీలిస్తే జాతీయస్థాయిలో బీజేపీకి ప్రత్యామ్నాయంగా నిలదొక్కుకునే అవకాశాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ ఉపయోగించుకోలేకపోతున్నదని స్పష్టమవుతున్నది.

బీజేపీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఘోర పరాజయం పొందడం పట్ల చిదంబరం వంటి కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. చిదంబరం ప్రకటన పట్ల షర్మిలా ముఖర్జీ నుంచి ఆగ్రహం వ్యక్తమైంది. అయితే చిదంబరం ప్రకటన పార్టీ జయాపజయాలకు విషయమై కాదు. విలువలకు సంబంధించినది. కాంగ్రెస్ పార్టీ గట్టి ప్రతిఘటన ఇవ్వలేనప్పటికీ, బీజేపీ రాజకీయాలను ప్రజలు తిరస్కరించడం పట్ల వ్యక్తమైన హర్షమిది. చిదంబరం మాదిరిగానే మరికొందరు కాంగ్రెస్ నాయకులు ఈ పరిణామాన్ని స్వాగతించారు. ఈ విలువలు ఇప్పుడు కాకున్నా మరోసారైనా కాంగ్రెస్‌కు జీవం పోస్తాయన్న ఆశ చాలామంది సీనియర్ కాంగ్రెస్ నాయకులకు ఉండవచ్చు.

బీజేపీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఘోర పరాజయం పొందడం పట్ల చిదంబరం వంటి కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. చిదంబరం ప్రకటన పట్ల షర్మిలా ముఖర్జీ నుంచి ఆగ్రహం వ్యక్తమైంది. అయితే చిదంబరం ప్రకటన పార్టీ జయాపజయాలకు విషయమై కాదు. విలువలకు సంబంధించినది. కాంగ్రెస్ పార్టీ గట్టి ప్రతిఘటన ఇవ్వలేనప్పటికీ, బీజేపీ రాజకీయాలను ప్రజలు తిరస్కరించడం పట్ల వ్యక్తమైన హర్షమిది. చిదంబరం మాదిరిగానే మరికొందరు కాంగ్రెస్ నాయకులు ఈ పరిణామాన్ని స్వాగతించారు. ఈ విలువలు ఇప్పుడు కాకున్నా మరోసారైనా కాంగ్రెస్‌కు జీవం పోస్తాయన్న ఆశ చాలామంది సీనియర్ కాంగ్రెస్ నాయకులకు ఉండవచ్చు. తాజాగా శశిథరూర్ చేసిన ప్రకటన చర్చను పార్టీ నాయకత్వం వైపు మళ్ళించింది. పార్టీ నాయకత్వం కోసం ఎన్నికలు నిర్వహించాలని ఆయన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి విజ్ఞప్తిచేశారు. త్వరలో 55 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరుగబోతున్నాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. మహారాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నది. ఈ లెక్కన దాదాపు పదిహేను సీట్లను కాంగ్రెస్ పార్టీ సులభంగా గెలుచుకోగలదని అంచనా. ప్రియాంకగాంధీని ఏదో ఒక రాష్ట్రం నుంచి రాజ్యసభకు పంపించాలని కొందరు కోరుతున్నారు. మధ్యప్రదేశ్ నాయకులు తాము ప్రియాంకను రాజ్యసభకు పంపించడానికి సిద్ధమని ప్రకటించారు. ప్రియాంక పార్లమెంటులో అడుగుపెడితే పార్టీ నాయకత్వం చేపట్టడం సులభమవుతుంది.

రాహుల్‌గాంధీ వైఫల్యం నేపథ్యంలో సోనియాగాంధీ తాత్కాలికంగా నాయకత్వ బాధ్యతలు స్వీకరించారు. పార్టీ శ్రేణుల్లో కూడా ఇది తాత్కాలిక ఏర్పాటు అనే స్పష్టత ఉన్నది. సోనియా పూర్వం మాదిరిగా క్రియాశీలంగా వ్యవహరించడం లేదు. ఈ పరిస్థితుల్లో పార్టీ నాయకత్వ సమస్యను తొందరగా పరిష్కరించడం అవసరమనే అభిప్రాయం పార్టీ సీనియర్ నాయకులలో బలంగా వ్యక్తమవుతున్నది. వచ్చే రెండు నెలల్లో నాయకత్వ సమస్య ఖరారవుతుందనే ఊహాగానాలు వినపడుతున్నాయి. మోదీ పట్ల నెలకొన్న వ్యతిరేకతను ఉపయోగించుకోవడానికి లోక్‌సభ ఎన్నికలలో రాహుల్‌గాంధీ వ్యూహాత్మకంగా వ్యవహరించలేకపోయారు. ఈ నేపథ్యంలో పార్టీ ఘోర పరాజయం పొందింది. ఈ విషయంలో తీవ్ర వ్యతిరేకత రూపుదిద్దుకోక ముందు రాహుల్ గాంధీ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా సమర్పించారు. పార్టీ పదవికి రాజీనామా సమర్పించినా, నాయకత్వం కోల్పోవడం ఆయనకు ఇష్టం లేదు. తెర వెనుక చక్రం తిప్పుతూనే ఉన్నారు. రాహుల్ గాంధీ మళ్ళా నాయకత్వ బాధ్యతలు స్వీకరిస్తారనే వార్తలు పార్టీ నాయకులలో, కార్యకర్తలలో ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రియాంకకు నాయకత్వ బాధ్యతలు అప్పగించాలనే భావన కొందరు సీనియర్ నాయకులలో నెలకొన్నది. నాయకత్వం ఎవరు స్వీకరించినా పార్టీ పరిస్థితి వెంటనే మారిపోదు. ఇతర రాజకీయపక్షాలతో కూటమిగా ఏర్పడటం ద్వారానే కాంగ్రెస్ పార్టీ బీజేపీని ఎదుర్కొనగలుగుతుంది. ఈ వాస్తవాన్ని గుర్తించకపోవడం వల్ల రాహుల్‌గాంధీ తప్పుడు వ్యూహం అనుసరించారు. ఢిల్లీ ఎన్నికలలో ఆప్ గెలుపు పట్ల కాంగ్రెస్ నాయకులు కొందరు హర్షం వ్యక్తం చేయడాన్ని కూడా ఈ కోణంలోనే అర్థం చేసుకోవాలి.

జనగళం

అమ్మభాషను కాపాడుకుందాం

మాతృభాష అంటే పట్టి అక్షరాల పోగు కాదు. తల్లిపేగు నుంచి గర్భస్థ శిశువుకు ప్రాణధార ఎలా ప్రవహిస్తుందో, తల్లి భాష నుంచి మనిషికి జ్ఞానధార అలానే సంక్రమిస్తుందనే శాస్త్రీయతను కాదనలేం. మాతృభాష పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన ఫిబ్రవరి, 21వ తేదీని ఐక్యరాజ్య సమితి సాంస్కృతిక విభాగమైన 'యునెస్కో' 'అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం'గా ప్రకటించింది. ప్రపంచంలో ప్రతి రెండు వారాలకు ఓ భాష అంతరించిపోతున్నట్లు యునెస్కో మాజీ డైరెక్టర్ జనరల్ 'కోయిచిరో మత్సూర' స్పష్టంచేశారు. ఏ భాష అంతరించినా మానవ మేధలో కొంతభాగం అంతరించినట్లే. అంతేకాదు ఆ జాతి సాంస్కృతిక వారసత్వానికి సంబంధించి వెలకట్టలేని రూపాలైన ఆచార వ్యవహారాలు, సామెతలు, నానుడులు, జాతీయాలు మౌఖిక, లిఖిత, ఆ ప్రాంత సమాచార సంగతులు సర్వం అంతరించిపోతాయి. మాతృభాష కన్నయితే, ఆంగ్లభాష కళ్లజోడు లాంటిది. అసలు కళ్లుంటేకదా కళ్లజోడుతో పనిపడేది!

ప్రపంచవ్యాప్తంగా మాతృభాషే నాగరిక జాతికి జీవనాధారం. దేశంలో రాష్ట్రాలన్నింటా ఆయా రాష్ట్రాల మాతృభాషలే అధికారభాష కావాలని పరిపాలన, విద్యాబోధన మాతృభాషలో జరుగాలని నెహ్రూ భావించారు. నాటి రాధాకృష్ణన్ కొఠారి, విద్యాకమిషన్‌లు, ఇటీవలి నూతన జాతీయ విద్యావిధాన ముసాయిదా కూడా పిల్లల్లో గ్రహణశక్తి అత్యధికంగా ఉండే 28 ఏండ్ల వయస్సులో మాతృభాష బోధనకే మొగ్గుచూపాయి. కానీ నేడు పరభాష మోజులో పడి మాతృభాషనే మృతభాషగా మారుస్తున్నారు. భాషను మనం రక్షించుకుంటే అది మన స్వేచ్ఛ, సృజన, వినూత్నతలను పరిరక్షిస్తుంది.

కేంద్ర ప్రభుత్వం, ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని భావించి, జాతీయ నూతన విద్యావిధానంపై రాష్ట్రాల అభిప్రాయం అడిగినప్పుడు, మన రాష్ట్రం ప్రాథమిక విద్యను మాతృభాషలోనే బోధించాలని తెలిపింది. ఆధునిక సాంకేతిక ఉపకరణాల్లో వాడటానికి ఉపయోగపడేలా మాతృభాషను ఆధునీకరించే కృషిజరుగాలి. మాతృభాషపై ఆ జాతి చూపించే గౌరవంతో పాటు ఒక తరం నుంచి మరోతరం వరకు భాష అందిస్తున్న తీరుపై మనుగడ ఆధారపడి ఉన్నది.

- మేకిరి దామోదర్, వరంగల్

(నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం)

ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7.8.9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. editpage@ntnews.com Fax-040-23291118

విశ్లేషణ

ఫెడరల్‌ఫ్రంటే దేశానికి దిక్సూచి

పీవీ శ్రీనివాస్‌రావు

ప్రజలు ఇప్పుడు బంగారు తెలంగాణ కావాలని కలగంటున్నారు. దాన్ని కూడా కేసీఆర్ సాకారం చేసి తీరుతాడు. అందులో భాగమే తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, పాలనాతీరు, సాగునీరు ప్రాజెక్టులని చెప్పాను. అప్పుడు నా మిత్రులు.. ఫెడరల్ ఫ్రంట్ కూడా ఆయన కన్న కలే అని అంటూ.. ఇప్పుడు దేశంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే బీజేపీకి ప్రత్యామ్నాయంగా దేశవ్యాప్తంగా ఒక వేదిక అవసరం ఉన్నదని అర్థమవుతుందన్నారు.

పది రోజుల కిందట మిత్రులతో కలిసి ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా కావలికి వెళ్లాను. రెండు దశాబ్దాల కిందట నేను విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశాను. అప్పటి కావలి జవహర్ భారతి కళాశాలలో ఇంటర్, డిగ్రీ చదువుకునే విద్యార్థులంతా పూర్వ విద్యార్థుల సమ్మేళనం పెట్టుకున్నారు. ఈ సమ్మేళనానికి వివిధ హోదాల్లో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన 300 మందికి పైగా పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. రెండు దశాబ్దాల తర్వాత కలుసుకోవడంతో జ్ఞాపకాలను, నాటి విద్యార్థి ఉద్యమాలను నెమరేసుకోవడంతో పాటు నేటి ప్రాంతీయ, జాతీయ రాజకీయాల గురించి తెలంగాణ ఉద్యమ ప్రస్తావన, సీఎం కేసీఆర్ పాలన, తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి వారు నాతో చర్చించారు. ఏపీలో జరుగుతున్న పరిణామాల గురించి ప్రస్తావన వచ్చినా, వారంతా తెలంగాణ రాజకీయాలపై, జాతీయ రాజకీయాలపై ఆసక్తి చూపించారు. బహుశా నేను 'టీ న్యూస్' ఇన్‌పుట్ ఎడిటర్‌గా ఉండటం, తెలంగాణ నుంచి రావడమే కారణం కావచ్చు. జాతీయ రాజకీయాల పట్ల, తెలంగాణ సీఎం కేసీఆర్ విజన్ పట్ల వాళ్ల అబ్జర్వేషన్స్ ఆసక్తికరంగా అనిపించాయి. వారి పరిశీలన, అభిప్రాయాలే ఈ వ్యాసానికి భూమిక.

నరేంద్ర మోదీ రెండోసారి ప్రధాని అయ్యాక తీసుకువస్తున్న చట్టాలపై, ముఖ్యంగా సీఏఏ, ఎన్పీఆర్, ఎన్సీఆర్‌లపై, అదే సందర్భంలో టీఆర్ఎస్ పార్టీ కేంద్రంతో అనుసరిస్తున్న వైఖరి మీద వాళ్ల అభిప్రాయాలు నాతో పంచుకున్నారు. కేసీఆర్ రాజకీయంగా చాలా మెచ్యూరిటీ ఉన్న రాజకీయవేత్త కాబట్టే సందర్భం, సమయాన్ని బట్టి తన వ్యూహాలకు పదునుపెడుతున్నారని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలోనే జాతీయ రాజకీయాల గురించి చర్చిస్తూ.. భారీ మెజార్టీతో రెండోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ కొద్దినెలల కాలంలోనే దేశంలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలు రావడం ప్రస్తావనకు వచ్చింది. అదే సందర్భంలో రాష్ట్రంలో రెండోసారి టీఆర్ఎస్ అధికారం లోకి వచ్చాక జరిగిన వివిధ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీఆర్ఎస్ గెలుపు గురించి కూడా గుర్తుచేశారు. ఈ చర్చ సమయంలోనే కొందరు కేసీఆర్ లేవనెత్తిన ఫెడరల్ ఫ్రంట్ ప్రస్తావన తీసుకువచ్చారు. కేసీఆర్ విజన్ ఉన్న నాయకుడు కాబట్టే దేశంలో జరుగబోయే పరిణామాలను అంచనా వేసి ఫెడరల్ ఫ్రంట్ అవసరం ఉందని గుర్తించి వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులు, నేతలతో భేటీ అయ్యారని గుర్తుచేశారు. నేడు మోదీ అనుసరిస్తున్న విధానాలు చూస్తే ఫెడరల్ ఫ్రంట్ అవసరం ఎంత ఉందో అర్థమవుతుందని చెప్పుకొచ్చారు. ఈ చర్చ కొనసాగింపుగానే కేసీఆర్ విజన్ గురించి ఉద్యమ సమయంలో వ్యూహాలు, ఎత్తుగడల గురించి కూడా చర్చ జరిగింది. కేసీఆర్ పట్ల వాళ్ల అభిప్రాయాలను షేర్ చేసుకుంటూనే, దశాబ్దకాలంగా కేసీఆర్‌ను దగ్గరినుంచి చూసిన జర్నలిస్ట్‌గా నీ అబ్జర్వేషన్ ఏంటి అని నన్నడిగారు. ఒక విలక్షణమైన నాయకుడిని దగ్గరినుంచి చూసే అవకాశం నాకు రావడం అదృష్టమన్నాను. ఏడాది తర్వాత ఎటువంటి రాజకీయ పరిణామాలు జరుగబోతాయో అంచనా వేయడంతోపాటు, ఏడాది తర్వాత తాను తీసుకోబోయే నిర్ణయానికి ఇప్పుడే ఒక భూమికను ఏర్పాటుచేయడం విలక్షణమైన లక్షణాలు కలిగిన నాయకుడి పని తీరని చెప్పాను. ప్రజలకు ఏం కావాలో సంపూర్ణ అవగాహనతో నిర్ణయాలు తీసుకుంటారని అందుకే ప్రతిపక్షాలు చాలా బలహీనపడ్డాయని ప్రజలకు బాగా కనెక్టయిన నాయకుడని వారికి వివరించాను.

ఉద్యమ సమయంలో నేను రిపోర్టర్‌గా టీఆర్ఎస్ బీట్ చూసేవాడిని. కేసీఆర్ కేంద్రమంత్రిగా, కరీంనగర్ ఎంపీగా కేసీఆర్ రాజీనామా, 2006 కరీంనగర్ ఉపఎన్నిక, 2008 ఉపఎన్నికల కవరేజ్ సందర్భంగా కేసీఆర్‌తో ఎక్కువ టైం ట్రావెల్ చేసే అవకాశం నాకు దక్కింది. అప్పుడు కేసీఆర్ ఎప్పుడూ ఒకమాట చెప్పేవారు. రాజకీయ నాయకుడనే వాడు కలలు కనాలి. కలలు కనడం అంటే విజన్ ఉండటం. కలలు కనలేనివాడు నాయకుడే కాదంటూనే.. ఆ కలను సాకారం చేసుకొని తీరుతానని చెప్పేవారు. అన్నట్లుగానే తెలంగాణ తెచ్చారు.

ప్రజలు ఇప్పుడు బంగారు తెలంగాణ కావాలని కలగంటున్నారు. దాన్ని కూడా కేసీఆర్ సాకారం చేసి తీరుతాడు. అందులో భాగమే తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, పాలనా తీరు, సాగునీరు ప్రాజెక్టులని చెప్పాను. అప్పుడు నా మిత్రులు.. ఫెడరల్ ఫ్రంట్ కూడా ఆయన కన్న కలే అని అంటూ.. ఇప్పుడు దేశంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే బీజేపీకి ప్రత్యామ్నాయంగా దేశవ్యాప్తంగా ఒక వేదిక అవసరం ఉన్నదని అర్థమవుతుందన్నారు. రోజురోజుకూ కాంగ్రెస్ బలహీనపడుతున్న నేపథ్యంలో బీజేపీకి ప్రత్యేమ్నాయంగా ప్రాంతీయపార్టీల కూటమి ఏర్పడాల్సిన అవసరమున్నదని వారు గుర్తుచేశారు. దానికి కేసీఆరే నాయకత్వం వహించాలన్నారు.

దీంతో వారి అబ్జర్వేషన్స్‌ను తెలుసుకుందామనే ఆసక్తి మరింత పెరిగింది. కేసీఆరే ఎందుకు నాయకత్వం వహించాలని అనుకుంటున్నారో చెప్పాలని మిత్రులను అడిగిన. వారిచ్చిన వివరణ.. సోనియాకు వయోభారం, రాహుల్ నాయకత్వానికి జాతీయస్థాయిలో మద్దతు రాకపోవడమంటూనే సీనియర్ సీఎంలైన మమతా, నవీన్ పట్నాయక్‌లతో పాటు జాతీయస్థాయిలో బీజేపీ వ్యతిరేక భావజాలం ఉంటూ సీనియర్ నాయకుడిగా ఉన్నా శరద్‌పవార్ అన్నిరకాల లాబీయింగ్‌లు చేయగలిగే శక్తి యుక్తులున్నా వయోభారం కారణంగా నాయకత్వం చేపట్టలేని స్థితుల్లో ఉన్నారని వివరించారు. బీజేపీనీ వ్యతిరేకించే వారిలో ప్రస్తుతం సీఎంలుగా ఉన్నవారెవరికీ దేశవ్యాప్త నాయకత్వానికి అవసరమైన లక్షణాలు లేవన్నారు. బీజేపీని వ్యతిరేకిస్తున్న వారికి ఒక్కొక్కరికి ఒక్కో సమస్య ఉన్నది. ఒకరికి భాష సమస్య అయితే మరొకరిది సీనియారిటీ సమస్య. ఇంకొకరికి జాతీయస్థాయిలో వారి నాయకత్వానికి మద్దతు లేకపోవడం, మరొకరు రాష్ట్రం దాటి బయటకురాని పరిస్థితి. ఇలా ఎవరికి ఉండాల్సిన అడ్డంకులు, బలహీనతలు వారికి ఉన్నాయంటూనే ఏ రకంగా చూసి నా కేసీఆర్ ఒక్కడే ఫెడరల్ ఫ్రంట్‌కు నాయకత్వం వహించే శక్తి సామర్థ్యాలు ఉన్నాయనిపిస్తున్నయని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేంద్ర మంత్రిగా ఉంటూ దేశంలోని అన్ని రాజకీయపార్టీల నేతలను కలుస్తూ.. వారి మద్దతు కూడగట్టారు. నాటి పరిచయాలతో పాటు నేడు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు జాతీయస్థాయిలో గుర్తింపు రావడం, ఫెడరల్ ఫ్రంట్ ఆవశ్యకతను ఆయ నే తొలిసారిగా లేవనెత్తడంతో పాటు ఓ విజన్ ఉన్న నాయకుడిగా దేశంలో నదీజలాల వినియోగం, వ్యవసాయరంగం ఇతర కీలకరంగాల్లో దేశం ఏ రకంగా పురోగతి చెందాలో సంపూర్ణ అవగాహన కలిగి ఉండటంతో పాటు జాతీయ రాజకీయాలకు ట్రైం కేటాయించగలిగే వెసులుబాటు ఆయనకే ఉన్నది.

కేటీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉంటూ వివిధ శాఖల మంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధిబాటలో పయనింపజేస్తున్నారు. ఇప్పటికే కేటీఆర్ సక్సెస్‌ఫుల్ లీడర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. రేపటిరోజున కేటీఆర్‌ను డిప్యూటీ సీఎంను చేసి రాష్ట్ర పాలన బాధ్యతలు అప్పజెప్పి కేసీఆర్ ముఖ్యమంత్రి హోదాలో ఫెడరల్ ఫ్రంట్ వ్యవహారాలను చక్కదిద్దే అవకాశం వెసులుబాటు ఆయనకే ఉన్నదన్నారు. అదేమిటి కేటీఆర్ కాబోయే సీఎం అని అందరూ అంటుంటే, మీరేమిటి డిప్యూటీ సీఎం అంటున్నారని నేను ఆసక్తిగా అడిగిన. అదేమి లేదన్నా కేసీఆర్ సీఎం హోదాలో ఉంటేనే ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటులో కీలక భూమిక పోషించగలరంటూ కేంద్ర రాజకీయాలు పూర్తిస్థాయి పట్టు సాధించాక అప్పుడు కేటీఆర్‌ను సీఎం చేయాలని మా అభిప్రాయమని నా మిత్రులు చెప్పుకొచ్చారు. అలాగే బీజేపీ చెబుతున్న హిందుత్వం బూటకమని చెబుతూ దాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టగల నాయకుడు కేసీఆర్ ఆ మిత్రుల విశ్లేషణ. నాడు నేషనల్ ఫ్రంట్‌కు ఎన్టీఆర్ ఛైర్మన్‌గా ఉన్నాడని చెబుతూ, నేడు కూడా ఫెడరల్ ఫ్రంట్‌కు కేసీఆర్ ఛైర్మన్‌గా ఉండాలని తమ ఆకాంక్షను వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితి వచ్చి, దేశం ఓ ముందుచూపున్న నేత నేతృత్వంలో తెలంగాణ లాగా, మనదేశం కూడా ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలువాలని ఆశిద్దాం.

(వ్యాసకర్త: ఇన్‌పుట్ ఎడిటర్, టీ న్యూస్)

> బీజేపీనీ వ్యతిరేకించే వారిలో ప్రస్తుతం సీఎంలుగా ఉన్నవారెవరికీ దేశవ్యాప్త నాయకత్వానికి అవసరమైన లక్షణాలు లేవన్నారు. బీజేపీని వ్యతిరేకిస్తున్న వారికి ఒక్కొక్కరికి ఒక్కో సమస్య ఉన్నది. ఒకరికి భాష సమస్య అయితే మరొకరిది సీనియారిటీ సమస్య. ఇంకొకరికి జాతీయస్థాయిలో వారి నాయకత్వానికి మద్దతు లేకపోవడం, మరొకరు రాష్ట్రం దాటి బయటకురాని పరిస్థితి. ఇలా ఎవరికి ఉండాల్సిన అడ్డంకులు, బలహీనతలు వారికి ఉన్నాయంటూనే ఏ రకంగా చూసినా కేసీఆర్ ఒక్కడే ఫెడరల్ ఫ్రంట్‌కు నాయకత్వం వహించే శక్తి సామర్థ్యాలు ఉన్నాయనిపిస్తున్నయని చెప్పుకొచ్చారు.

కబళింపు రాజకీయ కుతికపై కత్తి

తెలంగాణం

గోసుల శ్రీనివాస్ యాదవ్

కాలం రూపొందించిన నాయకులే కలకాలం నిలుస్తారు. కాలం ప్రజలకు విసరిన సవాళ్లకు తమ గుండెలనెదురొడ్డి, తమవెంట ప్రజలను నడిపించి ఆ సవాళ్ల నడ్డివిరుస్తారు. కేసీఆర్ కాలం రూపొందించిన నాయకుడు. ఆ సత్యాన్ని నాటి తెలంగాణ సాధనలోనే కాదు నేటి పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) విషయంలోనూ ఆయన చాటిచెప్పారు. మతం పేరిట దేశప్రజల్లో చీలిక తెచ్చి, విద్వేషాలను రెచ్చగొట్టి తమ రాజకీయాధిపత్యాన్ని సుస్థిరం చేసుకోవాలని ప్రయత్నిస్తున్న మోదీ పరివారానికి దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు. దేశంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ చతికిలపడి, ప్రాంతీయ నాయకత్వం తమ ప్రాంతాలకే పరిమితం కావడం అనివార్యమైన స్థితిలో చెలరేగిపోతున్న కమలపాలకులకు ముకుతాడు వేసేందుకు ముందుకొచ్చారు. దేశం పట్ల బాధ్యత, ప్రజల పట్ల అపారమైన ప్రేమ లేకుండా కమలనాథుల కబళింపు రాజకీయాలను ఎదురొడ్డటం సాధ్యం కాదు. ఆ బాధ్యత, ఆ ప్రేమ కేసీఆర్‌లో నిండుగా తొణికిసలాడుతున్నాయి కాబట్టే ఆ బాధ్యతకు సిద్ధమయ్యారు.

కేసీఆర్‌కు ఏ విషయంలోనూ అస్పష్టత ఉండదు. ధైర్యం, తెగువ ఆయనకు కవచకుండలాలు. కాబట్టే దేశంలో మరే నాయకుడూ ప్రకటించనంత స్పష్టంగా 'సీఏఏ నూటికి నూరు శాతం తప్పుడు చట్టం, ముస్లిం లు మన ప్రజలు కారా? ఎందుకు వివక్ష చూపాలి? మనం కలిసికట్టుగా ఎందుకు జీవించకూడదు?' అని దేశం దద్దరిల్లేలా ప్రశ్నించారు. 'స్వభావరీత్యా, విధానరీత్యా, టీఆర్ఎస్ పూర్తి లౌకికవాద పార్టీ' అని స్పష్టం చేశారు. 'భారత ప్రజలు దేశంగా ఉండాలి. మన దేశంగా ఉండకూడదు. అది దేశానికి మంచిది కాదు' అని కుండబద్దలు కొట్టారు. దేశం మునిగిపోయే, దేశ గౌరవ ప్రతిష్టలు అంతర్జాతీయంగా దెబ్బతినే పరిస్థితులు ఉంటే, మనం మౌనం పాటించడం దేశానికి మంచిది కాదు. దేశ భవిష్యత్తుకు క్షేమం కాదు' అంటూ కర్తవ్యబోధ చేశారు'. ఈ దేశానికి ఏనాటికైనా సమాఖ్య (ఫెడరల్) వ్యవస్థే శ్రీరామరక్ష. కర్ర పెత్తనాలు పనికిరావు. భారత్ రాష్ట్రాల కూటమి (యూనియన్ ఆఫ్ స్టేట్స్) రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం ఎగ్జిక్యూటివ్ అథారిటీలు కావు. రాజ్యాంగ వ్యవస్థలు' కేంద్రీయ పాలనపై అర్రులు చేస్తున్న కేంద్ర పాలకులపై కన్నెర్ర చేశారు. సమా

భూపాలపల్లిలో జరిగిన పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల సమ్మేళనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు. చిత్రంలో ఎమ్మెల్యే గండ్ర

సూర్యాపేటలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, చిత్రంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక , ఎమ్మెల్యే బొల్లం, ఎమ్మెల్సీ చిన్నపరెడ్డి

కామారెడ్డిలో సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే గంప గోవర్ధన్

వనపర్తిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి. చిత్రంలో ఎంపీ పోతుగంటి రాములు , ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

కరీంనగర్‌లోసమ్మేళనాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు ఈటల రాజేందర్, గంగుల కమలాకర్

జగిత్యాలలో మాట్లాడుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్. వేదికపై మంత్రి ఈటల రాజేందర్

మంచిర్యాలలో మాట్లాడుతున్న మంత్రి అల్లోల. వేదికపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కలెక్టర్

ములుగులో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్

పాల్వంచలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ. చిత్రంలో ఎంపీ కవిత, ఎమ్మెల్యే వనమా

పల్లెల సమగ్రాభివృద్ధే లక్ష్యం

సీఎం కేసీఆర్ ఆలోచనలను అమలుచేద్దాం ■ సంకల్ప బలంతో ముందుకెళుదాం

కొత్త పంచాయతీరాజ్ చట్టంతో మేలు.. పంచాయతీరాజ్ సమ్మేళనాల్లో మంత్రులు ■ కొనసాగుతున్న అవగాహన కార్యక్రమాలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: సీఎం కేసీఆర్ ఆలోచనల్లోంచి పుట్టిన పల్లెప్రగతి కార్యక్రమాలను విజయవంతం చేసి గ్రామాలను అభివృద్ధిలో ముందంజలో నిలుపుకుందామని పలువురు మంత్రులు పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్, జగిత్యాల, కామారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్ అర్బన్, జయశంకర్ భూపాలపల్లి, వనపర్తి, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల జిల్లాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులకు మంత్రులు అవగాహన కల్పించారు.

గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో నిర్వహించిన పల్లెప్రగతి పంచాయతీరాజ్ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు

కొత్త చట్టంపై అవగాహన పెంచుకోవాలి: మంత్రి తన్నీరు హరీశ్‌రావు

నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన పెంచుకోవాలని ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. 'పల్లెప్రగతికి పంచాయతీ సమ్మేళనం'పై సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరిగిన సమీక్షలో పట్టణప్రగతిపై మంత్రి దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు జరిగిన పల్లెప్రగతిలో మిగిలిపోయిన పనులు వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. సీఎం కోరుకున్నట్టు జిల్లాను అన్నిరంగాల్లో అగ్రభాగాన నిలుపాలని సూచించారు. జిల్లాలో కొన్నిఅంశాల్లో వెనుకబాటుకు గురైన మండలాల ఎంపీడీవోలు, ఇంజనీరింగ్‌శాఖ అధికారులను మందలించారు. సమావేశంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్‌కుమార్, రామలింగారెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మండలి చీఫ్ విప్ వెంకటేశ్వర్లు, కార్పొరేషన్ల చైర్మన్లు ప్రతాప్‌రెడ్డి, దేవీప్రసాద్ పాల్గొన్నారు.

సామాజికసేవగా గుర్తించాలి: మంత్రులు ఈటల, గంగుల

పల్లె ప్రగతిని సామాజిక సేవగా గుర్తించి గ్రామాలను అభివృద్ధి చేయాలని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు మంత్రులు ఈటల రాజేందర్, గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్‌లో జరిగిన పంచాయతీరాజ్ సమ్మేళనంలో వీరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఈటల మాట్లాడుతూ.. సర్పంచులు, ఎంపీటీసీసభ్యులు అభివృద్ధికి పునాది రాళ్లలాంటి వాళ్లని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలను నిర్వహించాలని మంత్రి గంగుల పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలు రసమయి, సుంకె, ఎమ్మెల్సీ నారదాసు, జెడ్పీ చైర్‌పర్సన్ విజయ తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించేలా కేసీఆర్ పాలన: మంత్రి ఎర్రబెల్లి

దేశం గర్వించేలా సీఎం కేసీఆర్ పాలన సాగుతున్నదని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం భూపాలపల్లిలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అధ్యక్షతన, వరంగల్ అర్బన్ జిల్లాలో జరిగిన పంచాయతీరాజ్ సమ్మేళనంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రపంచ దేశాలను ఆకర్షిస్తున్నాయన్నారు. మూడో విడత పల్లె ప్రగతి కార్యక్రమంతో పాటు మున్సిపాలిటీల్లో సైతం పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు తెలిపారు.

సీఎం నాయకత్వంలో అభివృద్ధి పరుగులు: మంత్రి జగదీశ్‌రెడ్డి

తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. సూర్యాపేటలో పంచాయతీరాజ్ సమ్మేళనం, పట్టణప్రగతిపై వేర్వేరుగా జరిగిన సభల్లో పాల్గొన్నారు. ఆరేండ్లుగా రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో సమస్యలు లేకుండా ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీచైర్‌పర్సన్ దీపికాయుగంధర్‌రావు, ఎమ్మెల్యేలు కిశోర్‌కుమార్, మల్లయ్యయాదవ్, సైదిరెడ్డి, ఎమ్మెల్సీ చిన్నపురెడ్డి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ అదృష్టంగా భావించాలి: మంత్రి వేముల

ప్రజలకు సేవ చేయడాన్ని ప్రజాప్రతినిధులు అదృష్టంగా భావించాలని రోడ్లు,భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కోరారు. కామారెడ్డి జిల్లాకేంద్రంలో జరిగిన పట్టణ ప్రగతి, పంచాయతీ సమ్మేళనానికి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ఏనాడు గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు.

'పట్టణ ప్రగతి'ని విజయవంతం చేయాలి: మంత్రి పువ్వాడ

పల్లెప్రగతి స్ఫూర్తితో చేపట్టిన పట్టణ ప్రగతిని విజయవంతం చేయాలని రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ, కొత్తగూడెంలో పంచాయతీరాజ్ సమ్మేళనం కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. పట్టణ ప్రగతి ఉమ్మడి ఖమ్మం జిల్లాను రాష్ట్రంలోనే నంబర్‌వన్‌గా ఉంచేందుకు ప్రతీ ఒక్కరూ కంకణబద్ధులై బాధ్యతాయుతంగా పనులు నిర్వహించాలన్నారు. మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, జెడ్పీచైర్మన్ కోరం కనకయ్య, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు వెంకటేశ్వరరావు, హరిప్రియా నాయక్ పాల్గొన్నారు.

పల్లె ప్రగతికి సీఎం అధిక ప్రాధాన్యత: మంత్రి సత్యవతి రాథోడ్

పల్లెల అభివృద్ధికే సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యమిస్తున్నారని స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. ములుగులో జరిగిన పంచాయతీరాజ్ సమ్మేళనం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సర్పంచులు అదృష్టవంతులని, గత ప్రభుత్వాల కాలంలో సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో నిధులు ఉండేవి కావని మంత్రి అన్నారు.

చిత్తశుద్ధితో పని చేయాలి: మంత్రులు ఈటల, కొప్పుల

చిత్తశుద్ధితో పనిచేసేవారికి చట్టాలు అడ్డురావని, సంకల్ప బలంతో పల్లెల అభివృద్ధికి కృషి చేయాలని మంత్రులు ఈటల రాజేందర్, కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాలలో గురువారం పంచాయతీరాజ్ సమ్మేళనం, పట్టణ ప్రగతి సన్నాహక సమావేశంలో వారు పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం విజయవంతంకావడానికి టీఆర్ఎస్‌కు ఉన్న సంకల్పబలమే కారణమన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, కలెక్టర్ రవి, మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చెందిన దేశాల సరసన తెలంగాణ: మంత్రి సింగిరెడ్డి

అభివృద్ధి చెందిన దేశాల సరసన తెలంగాణ రాష్ట్రం నిలబడాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ వివిధ పథకాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలుగా చెబుకుంటున్న అమెరికా, జపాన్, జర్మని లాంటి వన్ని గతంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నవేనని మంత్రి పేర్కొన్నారు. గురువారం వనపర్తిలో పంచాయతీరాజ్ సమ్మేళనం – పట్టణ ప్రగతిపై సన్నాహక సమావేశంలో ఎంపీ రాములు, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డితో కలిసి మంత్రి పాల్గొన్నారు. అమెరికాకు 500 ఏండ్ల చరిత్ర మాత్రమే ఉందని, నేడు ఆ దేశం అన్నింటా ముందు వరసలో నిలిచిందన్నారు. 5 వేల సంవత్సరాల చరిత్ర ఉన్న సింధూ నాగరికత పరిధిలోని మన ప్రాంతం ఇప్పటికి మరుగుడొడ్ల, మురుగు కాల్వల నిర్మాణం, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాల ఏర్పాటులాంటి వాటిపైన ఇప్పుడు దృష్టి పెట్టాల్సిన దుస్థితి ఉందన్నారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిలో నంబర్ వన్‌గా నిలపాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

పట్టణాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి: మంత్రి అల్లోల

పల్లెప్రగతి స్ఫూర్తితోనే పట్టణాలు మెరువాలని దేవాదాయ, అటవీ, పర్యావరణశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం వేంపల్లిలోని మంచిర్యాల గార్డెన్‌లో ఉదయం పది గంటలకు పంచాయతీరాజ్ సమ్మేళనం, మధ్యాహ్నం 2 గంటలకు ఏసీసీలోని పటేల్ గార్డెన్‌లో జరిగిన పట్టణ ప్రగతి కార్యక్రమానికి ఆయన హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏ కార్యక్రమమైనా ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతుందని అన్నారు. గాంధీజీ కలలను సీఎం కేసీఆర్ నిజం చేస్తున్నారని పేర్కొన్నారు. పది రోజుల్లో ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, మండల, పంచాయతీ అధికారులు నెలకు వారం రోజులు గ్రామసభలు నిర్వహించి స్థానిక సమస్యలు పరిష్కరించాలన్నారు. సమావేశాల్లో జెడ్పీ అధ్యక్షురాలు నల్లాల భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ పురాణం సతీశ్, ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, కలెక్టర్ భారతి హోళికేరి తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి యాదాద్రి బ్రహ్మోత్సవాలు

యాదాద్రిభువనగిరి ప్రతినిధి, నమస్తే తెలంగాణ: యాద్రాది లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 26 నుంచి ప్రారంభమవుతాయని ఈవో గీత తెలిపారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఉత్సవాలకు ప్రభుత్వం రూ.40 లక్షలు కేటాయించిందని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, సీఎం కేసీఆర్ అన్నిశాఖల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతారని చెప్పారు. మార్చి 4న కల్యాణోత్సవం, 7న రాత్రి స్వామివారి శృంగార డోలోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని చెప్పారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్టు వివరించారు.

జోగుళాంబ ఆలయంలో గణపతి పూజలో పాల్గొన్న కలెక్టర్ శ్రుతిఓఝా

వేడుకలకు ఆలయాలు ముస్తాబు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: శివరాత్రి వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయం, వరంగల్‌లోని వేయిస్తంభాల గుడి, జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లోని జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాల్లో గురువారం ఉత్సవాలు మొదలయ్యాయి. వేయి స్తంభాల గుడిలో చీఫ్‌విప్ దాస్య వినయ్‌భాస్కర్ ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అలంపూర్‌లో ఉత్సవాలను కలెక్టర్ శ్రుతి ఓఝా ప్రారంభించారు.


పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలంలోని ఏదుల రిజర్వాయర్ పనుల పురోగతిని రాష్ట్ర నీటి పారుదలశాఖ ముఖ్యకార్యదర్శి డాక్టర్ రజిత్‌కుమార్ గురువారం పరిశీలించారు. భూసేకరణ పనులు, పునరావాస పనులు, బిల్లుల చెల్లింపు పనులను జాప్యం లేకుండా పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట సీఎం ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్‌పాండే, ఈఎన్సీ మురళీధర్‌రావు, సీఈ రమేశ్, ఎస్ఈ అశోక్, తదితరులు ఉన్నారు. - గోపాల్‌పేట

శ్రీశైలం ఘాట్‌రోడ్డుపై వాహనం బోల్తా

■ ఒకరు మృతి.. ముగ్గురి పరిస్థితి విషమం

అమ్రాబాద్ రూరల్: హైదరాబాద్–శ్రీశైలం జాతీయ ప్రధానరహదారిపై గురువారం ఉదయం ప్రమాదవశాత్తు బొలేరో వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందిగా 13 మందికి గాయాలయ్యాయి. గద్వాల జిల్లాకు చెందిన 16 మంది శివస్వాములు శ్రీశైలం మల్లన్నను దర్శించుకొని తిరిగివస్తుండగా అమ్రాబాద్ మండల పరిధిలోని పరహాబాద్ చౌరస్తా సమీపంలోని మలుపు వద్ద వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. క్షతగాత్రులను మన్ననూర్ ప్రాథమిక వైద్య కేంద్రానికి, పరిస్థితి విషమంగా ఉన్న నలుగురిని అచ్చంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. దవాఖానలో చికిత్సపొందుతూ నవీన్(30) అనే వ్యక్తి మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, కూతురు ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని హైదరాబాద్‌కు తరలించారు.

కిరోసిన్ తాగి చిన్నారి మృతి

కోటగిరి: కిరోసిన్ తాగి చిన్నారి ప్రాణాలు కోల్పోయిన ఘటన నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం వల్లభపూర్‌లో గురువారం చోటుచేసుకున్నది. వల్లభాపురానికి చెందిన మీనా, సాయిచరణ్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు సాయి వర్ధన్ (13) ఉన్నారు. గురువారం ఉదయం 11 గంటల సమయంలో తల్లి ఇంట్లో పనిచేసుకుంటుండగా కుమారుడు ఇంట్లోని ఓ సీసాలో ఉన్న కిరోసిన్ తాగాడు. గమనించిన తల్లిదండ్రులు బాలుడిని బోధన్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించి.. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయాడు.


భౌరాపూర్‌లో భ్రమరాంబిక ఆలయం (ఇన్‌సెట్‌లో) శివలింగం

అక్కడ చెంచులే పూజారులు

■ నేటినుంచి భౌరాపూర్ జాతర
■ భ్రమరాంబిక ఆలయంలో నేడు శివపార్వతుల కల్యాణం
■ స్వరాష్ట్రంలోనే ఆధికారికంగా నిర్వహణ

అమ్రాబాద్ రూరల్: నల్లమల అడవుల్లోని నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం అప్పాపూర్‌పెంట గ్రామపంచాయతీ పరిధిలో వెలసిన భౌరాపూర్ భ్రమరాంబిక అమ్మవారి ఉత్సవాలు శుక్రవారంనుంచి ప్రారంభంకానున్నాయి. భౌరాపూర్ చెంచుపెంట వద్ద వెలసిన భ్రమరాంబిక ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఇక్కడ ఆదివాసీలే పూజారులుగా కల్యాణం జరిపించడం విశేషం. కల్యాణోత్సవంలో భాగంగా ఉదయం 10 నుంచి 11 గంటలవరకు చెంచుబిడ్డలు ఎదురుకోళ్లు, 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకు కల్యాణం నిర్వహిస్తారు. సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు తేరు (రథోత్సవం), అర్ధరాత్రి 12 గంటలవరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. తెలంగాణ ప్రభుత్వం 2016 నుంచి ఈ జాతరను అధికారికంగా నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగానే ఈసారి టూరిజంశాఖ నుంచి రూ.12 లక్షలు మంజూరుచేసింది. ఈ జాతరకు తెలంగాణతోపాటు ఏపీ నుంచి కూడా భక్తులు తరలివస్తుంటారు.

ఫరహాబాద్ వద్ద ఏర్పాటుచేసిన స్వాగత తోరణం

ఆలయ చరిత్ర

నల్లమల లోతట్టు ప్రాంతమైన భౌరాపూర్ చెరువు వద్ద వెలసిన భ్రమరాంబ అమ్మవారికి రెడ్డిరాజులు, విష్ణుకుండినులు, చాళుక్యుల కాలంలో గుడి నిర్మించినట్టు చరిత్ర చెప్తున్నది. ఆదివాసీల సోదరి భ్రమరాంబికను శివుడు వివాహం చేసుకున్నందున.. చెంచు గిరిజనులు శివుడిని బావగా పిలుచుకొంటూ అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తుంటారు. మహాశివరాత్రి రోజున పూర్వంనుంచి చెంచులే ప్రత్యేకంగా శివపార్వతులకు కల్యాణంచేసే పద్ధతి నేటికీ కొనసాగుతున్నది. ఆ కాలంలోనే ఈ ఆలయానికి కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాలనుంచి భక్తులు తరలి వచ్చేవారు. శ్రీశైలంలో వెలిసిన మల్లికార్జున ఆలయం ప్రాచుర్యంలోకి రావడంతో భక్తులు శివరాత్రి సందర్భంగా అక్కడికి వెళ్తున్నారు.

ఇలా వెళ్లాలి..

మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, హైదరాబాద్ నుంచి వచ్చే భక్తులు రోడ్డు మార్గంలో నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూర్‌కు చేరుకోవాలి. అక్కడి నుంచి ఫరహాబాద్ చౌరస్తా వచ్చి నల్లమలలోని పుల్లాయిపల్లి, భౌరాపూర్ మీదుగా అటవీ ప్రాంతంలో సుమారు 15 కిలోమీటర్లు ప్రయాణిస్తే భ్రమరాంబ ఆలయం వస్తుంది. ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చేవారు శ్రీశైలం చేరుకొని అక్కడ నుంచి ఫరహాబాద్ చౌరస్తాకు వచ్చి, అక్కడ నుంచి భౌరాపూర్ భ్రమరాంబ ఆలయానికి చేరుకోవాలి.

అమెజాన్‌కే రూ.8 లక్షల టోకరా

జగిత్యాల క్రైం: ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసి మోసపోయే వినియోగదారులను చూస్తుంటాం. కానీ, ఓ వ్యక్తి ప్రముఖ ఇ–కామర్స్ సంస్థ అమెజాన్‌కే రూ.8 లక్షల మేర టోకరా వేశాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. జగిత్యాలకు చెందిన అరుణ్‌కాంత్ ఇటీవల అమెజాన్‌లో 50 రకాల బ్రాండెడ్ ఎల్రక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేశాడు. వీటికి తన బ్యాంక్‌ఖాతాతోపాటు తన మిత్రులు సుంకె వేణుమాధవ్, మోయిస్ అకౌంట్ల ద్వారా ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించాడు. ఓ కొరియర్ సంస్థ ద్వారా అతడికి వస్తువులు రాగా, అవి నచ్చలేదంటూ వాటిస్థానంలో నకిలీ వస్తువులు, ఖాళీ డబ్బాలు పెట్టి రిటర్న్ చేశాడు. నిబంధనల మేరకు సంస్థ రూ.8లక్షలను తిరిగి చెల్లించింది. అనంతరం అమెజాన్ ప్రతినిధులు వస్తువులను సరిచూసుకోగా నకిలీవని తేలడంతో సంస్థ ప్రతినిధి తరుణ్‌వర్మ ముగ్గురిపై జగిత్యాల పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు అరుణ్‌కాంత్‌ను అదుపులోకి తీసుకొని 406, 420 సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు.

విద్యార్థులతోకలిసి టిక్‌టాక్

■ గురుకుల టీచర్ల నిర్వాకం

కొత్తగూడెం ఎడ్యుకేషన్: విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి టిక్‌టాక్ వీడియోలు చేసిన ఘటన కొత్తగూడెంలోని రామవరం గురుకుల పాఠశాలలో వెలుగుచూసింది. ఈ ఘటనపై స్పందించిన కలెక్టర్ ఎంవీరెడ్డి సదరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న ముగ్గురు కాంట్రాక్ట్ మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి టిక్‌టాక్ వీడియోలు చేశారు. వీడియోలు సామాజిక మాధ్యమంలో వైరల్ కావడంతో గురుకులాల రీజినల్ కో–ఆర్డినేటర్ గురువారం పాఠశాలలో విచారణ చేపట్టారు. టిక్‌టాక్ వీడియోలు చిత్రీకరించిన విషయం వాస్తవమేనని, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఏ కొప్పులోకో ఈ కప్పు

రెండు గ్రూప్‌లు.. నాలుగు వేదికలు.. పది జట్లు.. 17 రోజులు.. 23 మ్యాచ్‌లు.. క్రికెట్ అభిమానులను అలరించేందుకు మరో మెగాటోర్నీ సిద్ధమైంది. ఆస్ట్రేలియా వేదికగా నేటి నుంచి మహిళల టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో అడుగుపెడుతున్న ఆస్ట్రేలియా.. ట్రోఫీ నిలబెట్టుకోవాలని తహతహలాడుతుంటే.. రెండు సార్లు అందినట్లే అంది చేజారిన కప్పును ఈ సారైనా ఒడిసిపట్టాలని న్యూజిలాండ్ కృతనిశ్చయంతో ఉంది. మొదట్లో మురిపించి తొలిసారి చాంపియన్‌గా అవతరించిన ఇంగ్లండ్.. ఆ తర్వాత ఒకటికి మూడుసార్లు ఫైనల్ చేరినా.. మలి కప్పు కల నెలవేరలేదు. గతేడాది పురుషుల వన్డే ప్రపంచకప్ సొంతమవడంతో ఆ దేశంలో క్రికెట్ క్రేజ్ రెండింతలైంది. మరి ఈ సారైనా ద్వితీయ విఘ్నాన్ని దాటుతుందా చూడాలి. మూడుసార్లు సెమీస్‌లోనే వెనుదిరిగిన భారత మహిళల జట్టు.. సీనియర్లు లేకుండానే మెగాటోర్నీకి సిద్ధమైంది. ఇటీవల చక్కటి ప్రదర్శన కనబరుస్తున్న హర్మన్‌ప్రీత్ బృందం ఈ సారి చరిత్ర తిరుగరాసేందుకు రెడీ అయింది. మరి ఈ పది జట్లలో.. కప్పు ఏ కొప్పులోకి చేరుతుందో చూడాలి..!

నేటి నుంచి మహిళల టీ20 ప్రపంచకప్ తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో భారత్ ఢీ

సిడ్నీ: పొట్టి ఫార్మాట్‌లో తొలిసారి పురుషుల ప్రపంచకప్ (2007) జరిగిన రెండేండ్ల తర్వాత మహిళల విభాగంలోనూ విశ్వసమరానికి తెరలేచింది. ఇప్పటి వరకు విజయవంతంగా ఆరు టోర్నీలు ముగించుకున్న వరల్డ్ కప్.. ఏడోసారి మన ముందుకొచ్చింది. మెగా టోర్నీలో మొత్తం 10 జట్లు పాల్గొంటుండగా.. అందులో ఎనిమిది టీమ్‌లు నేరుగా అర్హత సాధిస్తే.. మరో రెండు జట్లు (బంగ్లాదేశ్, థాయ్‌లాండ్) క్వాలిఫయింగ్ టోర్నీలో సత్తా చాటి విశ్వసమరంలో అడుగుపెట్టాయి. థాయ్‌లాండ్ తొలిసారి ప్రపంచకప్ బరిలో నిలువగా.. మిగిలిన తొమ్మిది జట్లు ఇదివరకే మెగా టోర్నీలో తలపడ్డాయి. గతేడాది పురుషుల వన్డే ప్రపంచకప్ నిర్వహించిన రౌండ్ రాబిన్ పద్ధతిలోనే.. ఈ టోర్నీ జరుగనుంది.

ఆసీస్‌కు ఎదురుందా!

పురుషుల క్రికెట్‌లో మాదిరిగానే.. మహిళల క్రికెట్‌లోనే ఆస్ట్రేలియాదే ఆధిపత్యం అనడంలో సందేహం లేదు. ఇప్పటి వరకు జరిగిన ఆరు టోర్నీల్లో ఐదుసార్లు ఫైనల్ చేరిన ఆసీస్ నాలుగు సార్లు కప్పు ఎగరేసుకెళ్లింది. సొంతగడ్డపై జరుగనున్న ఈ టోర్నీలోనూ నెగ్గి పాంచ్ పటాకా మోగించాలని చూస్తున్నది. ఇక తొలి ఎడిషన్‌లో జగజ్జేతగా నిలిచిన ఇంగ్లండ్ మరో మూడు సార్లు ఫైనల్ చేరినా.. రిక్తహస్తాలతోనే వెనుదిరుగాల్సి వచ్చింది. ఆల్‌రౌండర్లతో అలరారుతున్న ఇంగ్లిష్ జట్టు ఈసారి విశ్వకప్పును ముద్దాడాలని ఉత్సుకతతో ఉంది. ఫైనల్ చేరిన తొలిసారే కప్పు కొట్టిన విండీస్ అమ్మాయిలను తక్కువ అంచనా వేసేందుకు లేదు. తమదైన రోజు ఎంతటి లక్ష్యాన్నైనా ఛేదించగల సత్తా కరీబియన్ల సొంతం. తొలి రెండు ఎడిషన్‌లలో తుదిమెట్టుపై బోల్తా కొట్టిన న్యూజిలాండ్ కూడా ప్రమాదకర జట్టే. పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, బంగ్లాదేశ్ సంచలనాలపై కన్నేశాయి.

మహిళల ప్రపంచకప్ షెడ్యూల్

తేదీ	ఎవరితో ఎవరు		వేదిక	సమయం
21 ఫిబ్రవరి	భారత్	ఆస్ట్రేలియా	సిడ్నీ	మ. 1.30
22 ఫిబ్రవరి	వెస్టిండీస్	థాయ్‌లాండ్	పెర్త్	మ. 12.30
22 ఫిబ్రవరి	న్యూజిలాండ్	శ్రీలంక	పెర్త్	సా.4.30
23 ఫిబ్రవరి	ఇంగ్లండ్	దక్షిణాఫ్రికా	పెర్త్	సా.4.30
24 ఫిబ్రవరి	ఆస్ట్రేలియా	శ్రీలంక	పెర్త్	మ.11.30
24 ఫిబ్రవరి	భారత్	బంగ్లాదేశ్	పెర్త్	సా.4.30
26 ఫిబ్రవరి	ఇంగ్లండ్	థాయ్‌లాండ్	కాన్‌బెర్రా	ఉ.9.30
26 ఫిబ్రవరి	పాకిస్థాన్	వెస్టిండీస్	కాన్‌బెర్రా	మ.1.30
27 ఫిబ్రవరి	భారత్	న్యూజిలాండ్	మెల్‌బోర్న్	ఉ.9.30
27 ఫిబ్రవరి	ఆస్ట్రేలియా	బంగ్లాదేశ్	కాన్‌బెర్రా	మ.1.30
28 ఫిబ్రవరి	దక్షిణాఫ్రికా	థాయ్‌లాండ్	కాన్‌బెర్రా	ఉ.9.30
28 ఫిబ్రవరి	ఇంగ్లండ్	పాకిస్థాన్	కాన్‌బెర్రా	మ.1.30
29 ఫిబ్రవరి	న్యూజిలాండ్	బంగ్లాదేశ్	మెల్‌బోర్న్	ఉ.5.30
29 ఫిబ్రవరి	భారత్	శ్రీలంక	మెల్‌బోర్న్	మ.1.30
01 మార్చి	పాకిస్థాన్	దక్షిణాఫ్రికా	సిడ్నీ	ఉ.9.30
01 మార్చి	ఇంగ్లండ్	వెస్టిండీస్	సిడ్నీ	మ.1.30
02 మార్చి	బంగ్లాదేశ్	శ్రీలంక	మెల్‌బోర్న్	ఉ.5.30
02 మార్చి	ఆస్ట్రేలియా	న్యూజిలాండ్	మెల్‌బోర్న్	ఉ.9.30
03 మార్చి	పాకిస్థాన్	థాయ్‌లాండ్	సిడ్నీ	ఉ.9.30
03 మార్చి	దక్షిణాఫ్రికా	వెస్టిండీస్	సిడ్నీ	మ.1.30
05 మార్చి	మొదటి సెమీఫైనల్		సిడ్నీ	ఉ.9.30
05 మార్చి	రెండో సెమీఫైనల్		సిడ్నీ	మ.1.30
08 మార్చి	ఫైనల్		మెల్‌బోర్న్	మ. 12.30

మ్యాచ్‌లన్నీ స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

డిఫెండింగ్ చాంపియన్‌తో ఢీ..

మధ్యాహ్నం 1.30 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో..

రెండు పటిష్ఠ జట్ల మధ్య జరుగనున్న హై వోల్టేజ్ మ్యాచ్‌తో మెగాటోర్నీ ఆరంభం కానుంది. ప్రపంచకప్ మొదటి మ్యాచ్‌లో శుక్రవారం డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాతో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఇటీవల ఆసీస్ వేదికగా జరిగిన ముక్కోణపు టీ20 టోర్నీలో ఫైనల్ చేరిన హర్మన్‌ప్రీత్ బృందం తుదిమెట్టుపై ఆసీస్ చేతిలో ఓటమి పాలైంది. అయితే ఆ మ్యాచ్‌లో చేసిన పొరపాట్లు నుంచి పాఠాలు నేర్చుకున్నామంటున్న హర్మన్ గ్యాంగ్ తొలి పోరులోనే కంగారూలకు చెక్ పెట్టి అదిరిపోయే బోణీ కొట్టాలని భావిస్తున్నది. మిడిల్‌ఆర్డర్‌లో అనుభవలేమితో ఇబ్బంది పడుతున్న భారత్.. టాపార్డర్‌పైనే ఎక్కువగా ఆధారపడుతున్నది. స్టార్ ప్లేయర్లు స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్ తప్ప మిగిలినవారు ఒత్తిడిని ఎలా తట్టుకుంటారనేది ముఖ్యం. బ్యాటింగ్‌లో వీరిద్దరితో పాటు యువ ఓపెనర్ షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్ కీలకం కానున్నారు. విధ్వంసకర ఓపెనర్‌గా జట్టులో చోటు దక్కించుకున్న పదహారేండ్ల కొత్త కెరటం షఫాలీ.. మంచి ఆరంభాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. స్మృతి నిలకడ కనబరుస్తుంటే.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ మాత్రం ఇటీవలి కాలంలో పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నది. భారీ షాట్లకు పెట్టింది పేరైన కౌర్.. ఆసీస్ గడ్డపై అదరగొట్టాలని జట్టు యాజమాన్యం కోరుకుంటున్నది. వెటరన్ ప్లేయర్ మిథాలీ రాజ్ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత లోయర్ ఆర్డర్‌లో చెప్పుకోదగ్గ ప్లేయర్లు లేకపోవడంతో ఇన్నింగ్స్‌ను నడిపించాల్సిన గురుతర బాధ్యత హర్మన్ భుజాలపై ఉంది. రిచా ఘోష్, వేద కృష్ణమూర్తి, దీప్తి శర్మ ఆకట్టుకుంటే భారీ స్కోర్లు చేయడం పెద్ద కష్టమేమీ కాదు.

స్పిన్నే ప్రధానాస్త్రంగా..

సీనియర్ పేసర్ జులన్ గోస్వామి అందుబాటులో లేకపోవడంతో భారత జట్టు మరోసారి స్పిన్నే ప్రధానాస్త్రంగా బరిలో దిగనుంది. పూనమ్ యాదవ్, రాధ యాదవ్, దీప్తి శర్మ బంతితో ప్రత్యర్థిని బెంబేలెత్తించేందుకు రెడీ అవుతున్నారు. ఇద్దరు పేసర్లతో బరిలో దిగాలనుకుంటే శిఖా పాండేతో పాటు తెలుగమ్మాయి అరుంధతి రెడ్డికి జట్టులో చోటు దక్కుతుంది. ఆసీస్ పిచ్‌లపై 150 పరుగులు చేస్తే.. లక్ష్యాన్ని కాపాడుకోవచ్చని పేసర్ శిఖ అంటున్నది. బ్యాటింగ్, బౌలింగ్‌లో పటిష్ఠంగా కనిపిస్తున్న కంగారూలను నిలువరించాలంటే.. హర్మన్ సేన శక్తికి మించి పోరాడక తప్పదు.

భారత్‌కు పరీక్ష!

నేటి నుంచి కివీస్‌తో తొలి టెస్టు.. ఓపెనర్‌గా పృథ్వీషాకే చోటు.. పేస్ బౌలింగ్ ప్రధాన బలంగా కివీస్

ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)లో టీమ్‌ఇండియాకు తొలి విదేశీ పరీక్ష. స్వదేశంలో జరిగిన టెస్టుల్లో సత్తాచాటి అజేయంగా ఉన్న కోహ్లీసేనకు మొదటి కఠిన సవాల్ ఎదురైంది. చాంపియన్‌షిప్‌లో భాగంగా విదేశీ గడ్డపై సత్తాచాటి అజేయ రికార్డును నిలుపుకోవాలని భారత్ పట్టుదలగా కనిపిస్తున్నది. పేస్, స్వింగ్‌తో భారత్‌ను పడగొట్టాలని న్యూజిలాండ్ కసిమీద ఉంది. స్వదేశీ అనుకూలతను బలంగా చేసుకొని విజృంభించాలనుకుంటున్నది. మొత్తానికి నేడు కోడికూయక ముందే ప్రారంభం కానున్న భారత్ - కివీస్ టెస్టు సిరీస్ రసవత్తరంగా సాగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మీరు ఈ వార్త చదివే సమయానికే సగం ఇన్నింగ్స్ ముగిసే అవకాశాలున్నాయి.

తెల్లవారుజామున 4.00 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో..

వెల్లింగ్టన్: సంప్రదాయ ఫార్మాట్‌లో న్యూజిలాండ్ పేస్, స్వింగ్‌ను ఢీ కొట్టేందుకు టీమ్ ఇండియా ఆటగాళ్లు సిద్ధమయ్యారు. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో కోహ్లీసేన తొలి కఠిన సవాల్‌ను ఎదుర్కోనుంది. రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా శుక్రవారం ఇక్కడి బేసిన్ రిజర్వ్ మైదానంలో భారత్ – న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ ఆరంభం కానుంది. పర్యటనలో తొలుత టీ20 సిరీస్‌లో కివీస్‌ను వైట్‌వాష్ చేసి జోరు కనబరిచిన టీమ్‌ఇండియా వన్డేల్లో 0–3తో ఓడి చతికిలపడింది. ఈ తరుణంలో టెస్టు సిరీస్‌లో గెలిచి ఆఖరి పంచ్ తమదే కావాలని కోహ్లీసేన కసి మీద ఉంది. మరోవైపు 50ఓవర్ల ఫార్మాట్ ఇచ్చిన ఊపుతో పేస్ ఆస్త్రాన్ని ఉపయోగించి భారత్‌పై పైచేయి సాధించాలని న్యూజిలాండ్ భావిస్తున్నది.

పృథ్వీకే ఛాన్స్..!

టీమ్‌ఇండియా ఓపెనర్‌గా మయాంక్ అగర్వాల్‌తో కలిసి పృథ్వీషానే ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. కివీస్ పేసర్లు బౌల్ట్, సౌథీ, జెమీసన్ రూపంలో మయాంక్ – షా ద్వయానికి చాలెంజ్ ఎదురుకాబోతున్నది. కాగా, వామప్ మ్యాచ్‌లో విఫలమైన భారత యువ ఆటగాడు శుభమన్ గిల్ టెస్టు అరంగేట్రం కోసం మరిన్ని రోజులు నిరీక్షించక తప్పేలా లేదు. వన్డే సిరీస్‌లో శతకం చేయలేకపోయిన కోహ్లీ టెస్టుల్లో సత్తాచాటలని చూస్తుండగా... ఈ మ్యాచ్‌లో వికెట్ కీపర్‌గా పంత్ ఉంటాడా.. సాహా చోటు దక్కించుకుంటాడా చూడాలి. నయావాల్ పుజారా, వైస్ కెప్టెన్ రహానేతో పాటు ఆరో స్థానంలో తెలుగు ఆటగాడు హనుమ విహారి రెచ్చిపోతే టీమ్‌ఇండియాకు తిరుగుండదు.

బుమ్రా, షమీ కీలకం

పేస్‌కు అనుకూలించే పిచ్‌పై భారత స్టార్ పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీ సత్తాచాటాల్సిన అవసరం ఉంది. టెస్టుల్లో తిరుగులేని ఫామ్‌లో ఉన్న ఈ ఇద్దరూ రెచ్చిపోతే కివీస్‌కు కష్టాలు తప్పవు. మూడో పేసర్‌గా ఉమేశ్ నుంచి పోటీ ఉన్నా గాయం నుంచి కోలుకొని వచ్చిన ఇషాంత్‌కే తుదిజట్టులో చోటు దక్కే అవకాశాలు మెండు.

స్పిన్నర్‌గా జడేజా కంటే అశ్విన్ వైపే మొగ్గు చూపే అవకాశం ఉంది.

నలుగురు పేసర్లతో..

భారత్‌తో టెస్టు పోరులో న్యూజిలాండ్ పేస్ బౌలర్లపైనే ఎక్కువగా అంచనాలు పెట్టుకుంది. ఈ మ్యాచ్‌తో ఆరు అడుగుల ఎనిమిదంగుళాల పేసర్ జెమీసన్ టెస్టుల్లో అరంగేట్రం చేయనుండగా.. సీనియర్లు బౌల్ట్, సౌథీ సత్తాచాటితే భారత బ్యాట్స్‌మెన్‌కు కష్టాలు ఎదురవుతాయి. నలుగురు ఫాస్ట్ బౌలర్లతో కివీస్ బరిలోకి దిగాలని యోచిస్తుండగా.. ఐదో పేసర్ పాత్రను ఆల్‌రౌండర్ డీ గ్రాండ్‌హోమ్ నిర్వర్తించనున్నాడు. పటిష్ఠమైన టీమ్‌ఇండియా బ్యాటింగ్‌కు కివీస్ పేసర్లకు మధ్య సమరం రసవత్తరంగా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కెప్టెన్ విలియమ్సన్, సీనియర్ రాస్ టేలర్‌తో కూడిన కివీస్ బ్యాటింగ్ సైతం పటిష్ఠంగా ఉంది.

పిచ్, వాతావరణం

పిచ్‌పై పచ్చిక ఉండడంతో పేస్ బౌలర్లకు అనుకూలించనుంది. గాలులు సైతం బౌలింగ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. వర్షం పడే సూచనలు లేవు.

> ప్రత్యర్థి జట్టు ఎంత సహనంతో ఆడుతుందన్నది ముఖ్యం కాదు. మేం వారికన్నా ఎక్కువ సహనం కనబరచాలి. గాలుల ప్రభావం ఎక్కువగా ఉన్నప్పుడు వాయుదిశకు వ్యతిరేకంగా బంతిని గాల్లోకి కొట్టకుండా బ్యాట్స్‌మన్ జాగ్రత్త పడాలి. అందుకే వికెట్ల మధ్య ఎక్కువగా పరుగెత్తాలి.
> - విరాట్ కోహ్లీ

జట్లు(అంచనా)

భారత్ : మయాంక్, పృథ్వీ షా, పుజారా, కోహ్లీ(కెప్టెన్), రహానే, విహారి, పంత్/ సాహా(వికెట్ కీపర్), అశ్విన్, ఇషాంత్, షమీ, బుమ్రా

న్యూజిలాండ్: లాథమ్, బ్లుండెల్, కేన్ విలియమ్సన్(కెప్టెన్), టేలర్, హెన్రీ నికోల్స్, వాట్లింగ్(వికెట్ కీపర్), గ్రాండ్‌హోమ్, డారిల్ మిచెల్ / ఎజాజ్ పటేల్, సౌథీ, కైల్ జెమీసన్, ట్రెంట్ బౌల్ట్

కాన్పూర్ వేదికగా జరుగుతున్న 48వ జాతీయ సీనియర్ హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్‌లో భాగంగా గురువారం ఆటగాళ్లను పరిచయం చేసుకుంటున్న జాతీయ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు

క్వార్టర్స్‌లో సైనా

బార్సిలోనా: స్పెయిన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు సైనా నెహ్వాల్, సమీర్ వర్మ క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లారు. మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో సైనా 21–10, 21–19తో ఉలితీనా (ఉక్రెయిన్)పై విజయం సాధిస్తే.. పురుషుల సింగిల్స్ సమీర్ వర్మ 21–14, 16–21, 21–15తో స్కాఫెర్ (జర్మనీ)పై గెలుపొందాడు. శ్రీకాంత్ ఓటమి పాలయ్యాడు.

ఆఖరి కిక్ అదిరింది

గువాహటి: ఐఎస్ఎల్ ఆరో సీజన్‌లో ఆసాంతం పేలవ ప్రదర్శన కనబరిచిన హైదరాబాద్ ఎఫ్‌సీ చివరి మ్యాచ్‌లో అదిరే విజయం సాధించింది. గురువారం తన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ 5–1తేడాతో నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఎఫ్‌సీపై ఘన విజయం సాధించింది. హైదరాబాద్ ఆటగాళ్లు లిస్టోన్ (12వ,41వ నిమిషం), మెర్సెలినో(13వ., 88వ ని.), యాసిర్ (55వ ని.) రాణించారు.

అమ్మాయిల పసిడి పట్టు

మూడు స్వర్ణాలతో చరిత్ర సృష్టించిన భారత మహిళా రెజ్లర్లు .. ఆసియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్

న్యూఢిల్లీ: భారత మహిళా రెజ్లర్లు సత్తాచాటారు. ఆసియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో మహిళల పోటీల తొలిరోజే మూడు స్వర్ణాలు సాధించి విజయఢంకా మోగించారు. గురువారం ఇక్కడ జరిగిన పోటీల్లో మన రెజ్లర్లు దివ్యా కక్రాన్(68కేజీలు), సరితా మోర్(59కేజీలు), పింకీ(55కేజీలు) వారి విభాగాల్లో చెరో స్వర్ణాన్ని చేజిక్కించుకున్నారు. నిర్మలా దేవి(50కేజీలు) తుదిపోరులో ఓడి రజతంతో సరిపెట్టుకుంది. భారత్ తరఫున ఐదుగురు బరిలోకి దిగగా.. కిరణ్(76కేజీలు) మినహా మిగిలిన వారందరూ పతకాలతో మెరువడం విశేషం. కాగా, ఇంతవరకు సీనియర్ ఆసియా చాంపియన్‌షిప్‌లో భారత్‌కు ఒక్క స్వర్ణమే(2018లో నవ్‌జ్యోత్ కౌర్) దక్కగా... ఈసారి మనవాళ్లు ఏకంగా ఒకే రోజు ముగ్గురు స్వర్ణాలను సాధించి చరిత్ర సృష్టించారు. 68కేజీలు పోటీలో దివ్య అన్ని బౌట్లలోనూ గెలిచి సత్తాచాటింది. అల్బినా కైర్గెలినోవా(కజకిస్థాన్), డెల్గెరమ ఎంక్‌సైకన్(మంగోలియా)పై తొలి రెండో రౌండ్లలో గెలిచిన కక్రాన్.. మూడో రౌండ్‌లో అజోడా ఎస్బెర్‌జెనోవాను కేవలం 27సెకన్లలోనే మట్టికరిపించింది. ఆ తర్వాత జపాన్ ప్రపంచ జూనియర్ చాంపియన్ నరుహా మత్సుయికిపై 6–4తో నెగ్గి ఆసియా చాంపియన్‌షిప్‌లో స్వర్ణం నెగ్గిన భారత రెండో మహిళా రెజ్లర్‌గా నిలిచింది. ఆ తర్వాత సరిత సైతం అన్ని బౌట్లలో దుమ్మురేపగా.. ఫైనల్లో అట్లాంట్‌సెట్సెగ్(మంగోలియా)పై 3–2తో గెలిచి పసిడి పట్టింది. తొలిసారి సీనియర్ ఆసియా చాంపియన్‌షిప్‌లో అడుగుపెట్టిన పింకీ ఫైనల్లో దుల్గున్ బోలోర్మా(మంగోలియా)పై 2–1తో గెలిచి స్వర్ణం దక్కించుకుంది.



పింకీ

సరిత

కబడ్డీకి ఆదరణ భేష్

టీపీకేఎల్ ట్రోఫీని ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి: గ్రామీణ క్రీడ కబడ్డీకి అభిమానుల్లో ఆదరణ బాగుందని రాష్ట్ర క్రీడా, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రీమియర్ కబడ్డీ లీగ్(టీపీకేఎల్) సీజన్–3 ట్రోఫీని గురువారం తన చాంబర్‌లో మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'టీపీకేఎల్‌లో బరిలోకి దిగుతున్న జట్లకు శుభాకాంక్షలు. ప్రతిభ కల్గిన గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఇలాంటి లీగ్ నిర్వహించడం అభినందనీయం. సీఎం కేసీఆర్ మార్గనిర్దేశకత్వంలో రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహానికి ఎంతో కృషి చేస్తున్నాం. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి క్రీడాకారులు రాష్ట్రానికి మరింత వన్నె తీసుకురావాలి. టీపీకేఎల్‌కు రాష్ట్ర క్రీడాశాఖ తరఫున అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తాం' అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీకేఎల్ కన్వీనర్ సంజయ్ రెడ్డి, రంగారెడ్డి జట్టు యజమాని శ్రీనివాస్ రెడ్డి, గణేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్-6తో హోండా షైన్

ధర రూ.67,857

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: బీఎస్-6 ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించిన షైన్ బైకును మార్కెట్లోకి విడుదల చేసింది హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా(హెచ్ఎంఎస్ఐ). ఢిల్లీ షోరూంలో ఈ బైకు ధర రూ.67,857గా నిర్ణయించింది. 125 సీసీ ఇంజిన్ సామర్థ్యం కలిగిన ఈ బైకులో ఫ్యూయల్ ట్యాంక్ పరిమాణాన్ని 14 శాతం అధికంగా పెంచింది.

రాష్ట్రాలకు జీఎస్టీ పరిహారం రూ.20 వేల కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: రాష్ట్రాలకు జీఎస్టీ పరిహారం కింద చెల్లించాల్సిన దాంట్లో తాజాగా రూ.19,950 కోట్ల నిధులను విడుదల చేసింది కేంద్ర ప్రభుత్వం. దీంతో ఇప్పటి వరకు చెల్లించిన నిధులు రూ.1.2 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించిన సమాచారం మేరకు రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కలుపుకొని రూ.19,950 కోట్లను గురువారం విడుదల చేసింది. జూలై 2017 నుంచి అమలులోకి వచ్చిన వస్తు, సేవల పన్ను(జీఎస్టీ)తో లెవీ ట్యాక్స్, వ్యాట్ ద్వారా నష్టపోతున్న రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఈ పరిహారం రూపంలో చెల్లింపులు జరుపుతున్నది. 2015-16 బేస్ ఈయర్ ప్రకారం రాష్ట్రాల జీఎస్టీ వసూళ్లు 14 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు జీఎస్టీ పరిహారం కింద రూ.1,20,498 కోట్ల మేర నిధులను విడుదల చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించాయి. జనవరి 31, 2020తో ముగిసిన కాలానికిగాను పరిహారం సెస్ కింద రూ.78,874 కోట్ల మేర వసూలయ్యాయి. 2017-18లో రూ.62,611 కోట్ల మేర వసూలవగా, వీటిలో రూ.41,146 కోట్ల మేర రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెల్లించింది.

జీఎమ్మార్ ఎయిర్‌పోర్టులో ఏడీపీకి వాటా

ఫ్రాన్స్ సంస్థ చేతికి 49 శాతం ● డీల్ విలువ రూ.10,780 కోట్లు

తొలి విడుతగా రూ.5,248 కోట్ల చెల్లింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: జీఎమ్మార్ విమానాశ్రయాల వ్యాపారంలో ఫ్రాన్స్‌కు చెందిన గ్రూపే ఏడీపీ 49 శాతం వాటాను సొంతం చేసుకుంటున్నది. జీఎమ్మార్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ (జీఏఎల్) బిజినెస్ విలువను రూ.22 వేల కోట్లుగా లెక్కించి ఈ లావాదేవీలకు దిగారు. దీంతో 49 శాతం వాటా కోసం ఏడీపీ రూ.10,780 కోట్లు ఇవ్వాల్సి వస్తున్నది. ఇరు సంస్థల మధ్య ఈ మేరకు వాటా విక్రయ ఒప్పందం జరిగినట్లు గురువారం ఓ ప్రకటనలో జీఎమ్మార్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (జీఐఎల్) తెలియజేసింది. తొలి వాయిదా కింద తక్షణమే రూ.5,248 కోట్లు అందుకుంటున్నట్లు సదరు ప్రకటనలో సంస్థ స్పష్టం చేసింది. కాగా, జీఎమ్మార్ గ్రూప్ షేర్ల కోసం రూ.9,780 కోట్లను ఇస్తున్న ఏడీపీ.. రూ.1,000 కోట్లను జీఏఎల్‌లో ఈక్విటీగా పెడుతున్నది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందంతో జీఎమ్మార్ గ్రూప్ రుణాలు తగ్గుతాయని, పరపతి మెరుగు పడుతుందని, నగదు నిల్వలు పెరుగుతాయని, మరిన్ని లాభాలు వస్తాయన్న ఆశాభావాన్ని జీఐఎల్ వ్యక్తం చేసింది. 'అంతర్జాతీయంగా ఎయిర్‌పోర్టు డెవలపర్, ఆపరేటర్‌గా ఎదగాలన్న లక్ష్యంలో భాగంగానే ఏడీపీకి వాటాను అమ్ముతున్నాం. ఏడీపీతో కలయిక గ్లోబల్ మార్కెట్లలోకి సులువైన ప్రవేశానికి దోహదం చేస్తుందని విశ్వసిస్తున్నాం. విమానాశ్రయాల అభివృద్ధి, నిర్వహణకు, ప్రయాణీకులకు అత్యుత్తమ సేవలను అందించడానికి ఇరు సంస్థలు మరింత కృషి చేస్తాయి' అని జీఎమ్మార్ గ్రూప్ చైర్మన్ జీఎం రావు ఈ సందర్భంగా అన్నారు. కొత్త మార్గాల అభివృద్ధి, కార్యకలాపాల విస్తరణ, రిటైల్, ఐటీ, ఇన్నోవేషన్, ఇంజినీరింగ్ వంటి ఎన్నో విభాగాల్లో ఇకపై కలిసి ముందుకెళ్తామన్నారు. 2019 ప్రయాణీకుల గణాంకాల ప్రకారం జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్స్, గ్రూపే ఏడీపీ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక స్థాయిలో 336.5 మిలియన్ల మంది రాకపోకల్ని చూశాయి. ఇక ఈ లావాదేవీల అనంతర సంస్థలో జీఎమ్మార్‌దే మెజారిటీ వాటా ఉంటుండగా, ఏడీపీకి జీఏఎల్, అనుబంధ బోర్డుల్లో ప్రాధాన్య స్థానం ఉండనున్నది. దేశీయంగా హైదరాబాద్, ఢిల్లీ ఎయిర్‌పోర్టులను జీఎమ్మార్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూసేకరణ) విభాగము
ఫారం – VI
(ప్రాథమిక నోటిఫికేషన్)
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, మంచిర్యాల
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013)
(కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) అనుసరించి
ఫైల్ నెం.: సి2/2209/2019 తేది: 05-02-2020

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, మంచిర్యాల గారి అదేశానుసారం, ఈ దిగువ నిర్దిష్టపరిచిన మంచిర్యాల జిల్లాలో నస్పూర్ మండలము సింగాపూర్ గ్రామములో నిర్దేశించిన ఎకరాలు 6.02 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా Conversion of SRP-2&2A ఇంక్లైన్ మైన్ శ్రీరాంపూర్ ఉపరితల గని ఫేస్-లో భాగంగా దిగువ చూపిన భూమి అవసరమై యున్నదని భావించినందున భూసేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనకు, పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013లోని సెక్షన్ 11 (1) అనుసరించి భూసేకరణ నిమిత్తము ప్రకటన జారీ చేయనైనది.

భూసేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013 సవరణ కొరకు ఉద్దేశించి జారీ చేసిన ఆర్డినెన్సు నెం. 4/2015 తేది: 03.04.2015 సెక్షన్ 10A (1) (ఇ) చట్టమును అనుసరించి సెక్షన్ 3(ఇ) ఆఫ్ ఆర్.ఎఫ్.ఎల్.ఎ.ఆర్.ఆర్. యాక్ట్, 2013 రిలీఫ్ విత్ రూల్ 2(1) (బి) ఆఫ్ టి.యస్.ఆర్.యస్.పి.టి.లోని ఎల్.ఎ.ఆర్. రూల్స్ 2014 ద్వారా సంక్రమించిన అధికారములతో చాప్టర్-2లోని సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు చాప్టర్-3 ప్రకారం అపార భద్రత పరిరక్షణ మినహాయింపు (The Telangana Gazette Part-I Extraordinary No. 258, Dated 16.09.2017) ఇచ్చి అనుబంధములో పేర్కొనిన భూములకై భూసేకరణ ప్రకటన జారీ చేయనైనది.

షెడ్యూల్
గ్రామము: సింగాపూర్ మండలం: నస్పూర్ జిల్లా: మంచిర్యాల

క్ర. సం.	సర్వే నెం. as per SDR	సర్వే నెం.	విస్తీర్ణం ఎ.గుం.	ప్రభుత్వం /పట్టా/ ఇనాం	భూమి రకం (మెట్ట/తడి మొ)	పట్టాదారు పేరు/ తండ్రి/ భర్త పేరు	అనుభవదారు/ తండ్రి/ భర్త	నెత్తి/ కట్టడాలు మరియు ఇతర మూలు
1		2	3	4		5	6	7
1	52/1	52	1.02	లావుని పట్టా	మెట్ట	అట్కుపరం దుర్గమ్మ భర్త నారాయణ	స్వంతం	లేవు
2	52/32	52	5.00	లావుని పట్టా	మెట్ట	అట్కుపరం రాము లింగు తండ్రి లింగయ్య	స్వంతం	లేవు
మొత్తం			6.02					
పూర్తి రకు			6.02					

జిల్లా ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) అనుసరించి సంబంధిత వ్యక్తులందరికీ తెలియజేయు నిమిత్తం మరియు సరియైన నష్టపరిహారం చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు ఎప్పైనా పని దినము మరియు పనివేళలలో జిల్లా కలెక్టర్, మంచిర్యాల / రాజస్వ మండల అధికారి, మంచిర్యాల వారి కార్యాలయములో తనిఖీ చేసుకోవచ్చును. తదుపరి తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్ మరియు భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండల అధికారి గారు ఎంత భూమిని స్వాధీనం చేసుకోవాలో నిర్ణయించుకొనే క్రమంలో సెక్షన్ 12 ప్రకారం అధికారులు, ఉద్యోగులు వారి పద్ద పని చేసే కార్మికులు పైన చూపిన భూములలో గల ఎప్పైనా ప్రవేశంలోకి ప్రవేశించి, సర్వ జరిపి భూమిపట్టాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా భూస్వరూపం తెలుపు బోర్ చేయటానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారము భూసేకరణకు ప్రతిపాదించిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, మంచిర్యాల గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి లావాదేవీలు అనగా అమ్మకాలు, కొనుగోలు / అద్దెకు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సెక్షన్ (15) ప్రకారం, ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపించిన భూములలో భూసేకరణ విషయంలో భూయజమానులకు ఎప్పైనా అభ్యంతరములున్నచో ఇట్టి వ్యక్తులు, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలోపు జిల్లా కలెక్టర్, మంచిర్యాల మరియు భూసేకరణ అధికారి / రాజస్వ మండల అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకముగా / ఆధారములతో తెలియజేయవచ్చును.

ప్రదేశం: మంచిర్యాల
తేది : -01-2020
సం/- భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండల అధికారి, మంచిర్యాల
సం/- సంయుక్త కలెక్టర్ మంచిర్యాల
సం/- జిల్లా కలెక్టర్ మంచిర్యాల
DIPR Ro.No.1311/LA/PP/Agency/2019-20

టెల్కోలకు మళ్లీ నోటీసులు!

ఏజీఆర్ బకాయిలను పూర్తిగా చెల్లించాలంటూ
టెలికం సంస్థలకు తాఖీదులు ఇవ్వనున్న టెలికం శాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: టెలికం సంస్థలకు టెలికం శాఖ మరోసారి నోటీసులను జారీ చేయనున్నది. ఏజీఆర్ బకాయిలు పూర్తిగా చెల్లించనందుకుగాను ఈ వారం వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్, టాటా టెలీసర్వీసెస్‌లకు టెలికం శాఖ నోటీసులు ఇవ్వనుందని సంబంధిత వర్గాల సమాచారం. సోమవారం భారతీ ఎయిర్‌టెల్ రూ.10,000 కోట్లు, వొడాఫోన్ ఐడియా రూ.2,500 కోట్లు, టాటా టెలీ సర్వీసెస్ రూ.2,197 కోట్లు చెల్లించిన విషయం తెలిసిందే. వొడాఫోన్ ఐడియా బకాయిలు రూ.53,038 కోట్లుగా ఉంటే, భారతీ ఎయిర్‌టెల్ బకాయిలు రూ.35,586 కోట్లుగా ఉన్న సంగతి విదితమే. దీంతో మిగతా బాకీల వసూలులో భాగంగా టెలికం శాఖ ఒకటి, రెండ్రోజుల్లో మళ్లీ నోటీసులు ఇవ్వనుంది. టాటా టెలీసర్వీసెస్ తమ పూర్తి, తుది చెల్లింపుగానే రూ.2,197 కోట్లు ఇవ్వడంతో కేంద్ర ప్రభుత్వ లెక్కింపు ప్రకారం పూర్తి బకాయిలు చెల్లించాలని కోరుతూ ఈ సంస్థకు టెలికం శాఖ ప్రత్యేకంగా నోటీసులు జారీ చేయనుంది. బాకీ మొత్తం చెల్లించకుండా టాటా టెలీసర్వీసెస్ తప్పించుకోలేదని టెలికం శాఖకు చెందిన ఓ అధికారి అన్నారు. సంస్థ ఇటీవల చెల్లించిన రూ.2,197 కోట్లు కేవలం అసలేనని, దీనిపై వడ్డీ, జరిమానాలతోపాటు జరిమానాపై వడ్డీని కూడా చెల్లించాల్సి ఉందని చెప్పారు. మొత్తం బకాయి రూ.14,000 కోట్లపైనే ఉంటుందని అంటున్నారు.

న్యాయ సలహాలు

ఏజీఆర్ బకాయిల అంశంలో న్యాయపరమైన సలహాలనూ టెలికం శాఖ తీసుకుంటున్నది. 'ఇప్పటికిప్పుడే టెలికం సంస్థల బ్యాంక్ గ్యారెంటీలను మేము స్వాధీనం చేసుకోగలం. అయినప్పటికీ వచ్చే నెల 17కు ముందే ఈ చర్యకు దిగొచ్చా? ఆ తర్వాత చేయవచ్చా? అన్నదానిపై న్యాయ నిపుణుల అభిప్రాయాన్ని తీసుకుంటున్నాం' అని టెలికం శాఖ అధికారి అన్నారు. టెలికం సంస్థల వార్షిక సవరణ స్థూల ఆదాయం (ఏజీఆర్) లెక్కింపులో నాన్-కోర్ బిజినెస్‌ల ద్వారా వచ్చే ఆదాయాన్నీ కలుపాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను సుప్రీం కోర్టు గతేడాది అక్టోబర్‌లో సమర్థించడంతో ఏజీఆర్ బకాయిలు ఈ స్థాయిలో పెరిగాయి. మొత్తం 15 సంస్థలు టెలికం శాఖకు ఇవ్వాల్సిన ఏజీఆర్ బకాయిలు రూ.1.47 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇందులో స్పెక్ట్రం వినియోగ చార్జీల బకాయిలు రూ.55,054 కోట్లైతే, రూ. 92,642 కోట్లు లైసెన్స్ ఫీజు బాకీలు. గత నెల 23కల్లా ఏజీఆర్ బకాయిలన్నింటినీ తీర్చాలని టెలికం సంస్థలకు సుప్రీం గడువిచ్చింది. అయితే ఈ దిశగా ఎలాంటి అడుగులు పడకపోవడంపై ఆరా తీసిన సుప్రీం.. తామిచ్చిన తీర్పుపై టెలికం శాఖ డెస్క్ అధికారి స్టే విధిస్తారా అంటూ ఈ నెల 14న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో టెలికం శాఖ అదేరోజున టెలికం సంస్థలకు నోటీసులు జారీ చేయగా, సోమవారం దాదాపు రూ.15 వేల కోట్ల చెల్లింపులు జరిగాయి. తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేసిన సుప్రీం కోర్టు.. ఆలోగా బకాయిలు చెల్లించకపోతే సదరు సంస్థల ఎండీలు ధర్మాసనం ముందు వ్యక్తిగతంగా హాజరు కావాలని స్పష్టం చేసింది. దీంతో బాకీల వసూలుకు సంబంధించి కఠిన చర్యల కోసం వచ్చే నెల 17 వరకు ఆగాలా? లేదా? అన్నదానిపై టెలికం శాఖ న్యాయ సలహాలను తీసుకుంటున్నది.

పన్నులు తగ్గించాలి: మిట్టల్

ఏజీఆర్ సంక్షోభం నేపథ్యంలో టెలికం రంగంపై పన్నుల భారాన్ని తగ్గించాలని భారతీ ఎయిర్‌టెల్ చైర్మన్ సునీల్ మిట్టల్ కేంద్రాన్ని కోరారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన టెలికం శాఖ మంత్రి రవి శంకర్ ప్రసాద్‌ను కలిశారు. ఈ సందర్భంగా టెలికం రంగంపై విధిస్తున్న పన్నులు, వేస్తున్న సుంకాలకు కోత పెట్టాలని విజ్ఞప్తి చేశారు. సుప్రీం కోర్టు ఆదేశానుసారం ఏజీఆర్ బకాయిలను మార్చి 17కల్లా ఎయిర్‌టెల్ చెల్లిస్తుందన్న ఆయన వీలైనంత త్వరగానే మొత్తం చెల్లించేస్తామని స్పష్టం చేశారు. 'దేశీయ టెలికం పరిశ్రమ మునుపెన్నడూ ఎదుర్కోని సంక్షోభం.. ఏజీఆర్ బకాయిలు. దీనిపై ప్రభుత్వంతో చర్చిస్తున్నాం' అని అన్నారు. బుధవారం మిట్టల్‌తోపాటు వొడాఫోన్ ఐడియా చైర్మన్ కుమార్ మంగళం బిర్లా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన విషయం తెలిసిందే. ఏజీఆర్ కష్టాలను మంత్రి తో ఈ ఇరువురు చర్చించినట్లు తెలుస్తుండగా, బకాయిల చెల్లింపుల కోసం మరింత గడువును కోరినట్లు సమాచారం. కాగా, గడిచిన మూడున్నరేండ్లుగా టెలికం పరిశ్రమ ఒత్తిడిలో ఉందని, ఆదుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు మిట్టల్ సమావేశం అనంతరం చెప్పారు. అంతకుముందే టెలికం శాఖ కార్యదర్శి అన్షు ప్రకాశ్ తోనూ మిట్టల్ భేటీ అయ్యారు.

మరో వెయ్యి కోట్లిచ్చిన వొడాఫోన్

వొడాఫోన్ ఐడియా గురువారం తమ ఏజీఆర్ బకాయిల్లో మరో రూ.1,000 కోట్లను టెలికం శాఖకు చెల్లించింది. ఈ మేరకు ఓ సీనియర్ అధికారి తెలియజేశారు. ఇప్పటికే ఈ సంస్థ రూ.2,500 కోట్లను చెల్లించినది తెలిసిందే. దీంతో మొత్తం ఈ వారం రూ.3,500 కోట్లు ఇచ్చినట్లైంది. టెలికం శాఖకు వొడాఫోన్ ఐడియా రూ.53,000 కోట్లకుపైగా బకాయిపడగా, ఇందులో రూ.24,729 కోట్లు స్పెక్ట్రం బకాయిలు, మరో రూ.28,309 కోట్లు లైసెన్స్ ఫీజు ఉన్నాయి. బకాయిల చెల్లింపుపై సుప్రీం కోర్టును ఆశ్రయించిన వొడాఫోన్ ఐడియాకు నిరాశే మిగిలినది విదితమే. నిధుల సమీకరణలో అష్టకష్టాలు పడుతున్న సంస్థ.. తమకు ఊరట లభించకపోతే మనుగడే కష్టమన్న సంకేతాలను ఇస్తుండటం గమనార్హం. మరోవైపు బకాయి లెక్కలన్నీ నిరుడు జూలై వరకే కావడంతో ఇప్పటిదాకా బాకీలెంత? అన్నదానిపై టెలికం శాఖ మదింపు చేస్తున్నది. మార్చి 17లోగా సమగ్రంగా లెక్కించనున్నట్లు తెలుస్తున్నది. వచ్చే 7-8 రోజుల్లో మరింతగా చెల్లింపులు జరుగవచ్చన్న అంచనా లున్నాయి. సుప్రీం కోర్టు ఆదేశం, టెలికం రంగ పరిస్థితులు, వినియోగదారుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ అంశంలో నిర్ణయం తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

వడ్డీ, జరిమానాలే రూ.70 వేల కోట్లు

ఏజీఆర్ బకాయిల్లో లైసెన్స్ ఫీజుకు సంబంధించిన బాకీల్లో 74 శాతం వడ్డీ, జరిమానాలు, జరిమానాలపై వడ్డీనే ఉండటం గమనార్హం. టెలికం శాఖకు టెలికం సంస్థల లైసెన్స్ ఫీజు బాకీలు రూ. 92,641 కోట్లుగా ఉన్నాయి. ఇందులో రూ. 22,589 కోట్లు లైసెన్స్ ఫీజు బకాయి అవగా, మిగతాదంతా దీనిపై వడ్డీ, జరిమానాలు, ఆ జరిమానాలపై మళ్లీ వడ్డీనేనని సంబంధిత వర్గాల సమాచారం. కాగా, లైసెన్స్ ఫీజు బకాయిల్లో భారతీ ఎయిర్‌టెల్ వాటా రూ.5,528.52 కోట్లుగా ఉంటే, వొడాఫోన్ ఐడియాది రూ.6,870.69 కోట్లుగా ఉన్నది. టాటా గ్రూప్ రూ.2,321.31 కోట్లు, టెలినార్ (ఎయిర్‌టెల్‌లో విలీనమైంది) రూ.529.02 కోట్లు, బీఎస్ఎన్ఎల్ రూ.614 కోట్లు, ఎంటీఎన్ఎల్ రూ.876.39 కోట్ల బకాయిలున్నాయి. గతేడాది జూలై నాటికి టెలికం సంస్థల మొత్తం ఏజీఆర్ బకాయిలు రూ.1.47 లక్షల కోట్లు. ఇందులో రూ.92,641 కోట్లు లైసెన్స్ ఫీజులకు సంబంధించినవి అవగా, మిగతా రూ.55,054 కోట్లు స్పెక్ట్రం వినియోగ చార్జీలు. ఇదిలావుంటే నిరుడు జూలై నాటికే ఈ లెక్కలని, ఇప్పటిదాకా లెక్కిస్తే బకాయిలు పెరుగుతాయని, ప్రస్తుతం అదే పనిలో ఉన్నామని సంబంధిత అధికారి ఒకరు తెలిపారు.

File No. REV/G1/LACC/0004/2019-G-Section
తెలంగాణ ప్రభుత్వం
కలెక్టరేట్ : నారాయణపేట్
ఫారం -VII
(చట్టం 30/2013లోని సెక్షన్ 19(1)లోని సబ్ రూల్ (1) రూల్ (25) ప్రకారం)
ప్రకటన
నెం.జి/554/ఎల్ఎ/2019 తేది: 05-02-2020
జిల్లా గెజిట్ నెం. 03/2020 తేది: 08-02-2020

తెలంగాణ ప్రభుత్వము / కలెక్టర్ వారు నారాయణపేట జిల్లా, నారాయణపేట మరియు మున్సిపాలిటీలో భూమిస్థిరం మొత్తం 252 చ.గజాల భూమి ప్రజా ప్రయోజనము నిమిత్తము అనగా సత్యనారాయణ దౌరస్తా నుండి మార్కెండేయ దేవాలయం వరకు (పట్లబుజుర్గి) పద్ద ఆర్& బి రోడ్డు వెడల్పు కోసం కావలసి ఉందని భావిస్తున్నారు.

అందువలన నారాయణపేట్ జిల్లా, నారాయణపేట మరియు & మున్సిపాలిటీలో సదరు ప్రాజెక్టు కోసం దిగువ వివరంగా ఇచ్చిన ప్రాదాశిక కొలతలు గల కొంచెం ఎక్కువ లేదా తక్కువ 252 చ.గజాలు విస్తీర్ణం గల భూమి సేకరణ కోసం ఉందని ప్రకటించబడుతున్నది. వాటి వివరాలు ఈ దిగువ విధంగా ఉన్నాయి.

క్ర.సం.	ఖాతా నెం. / సర్వే నెం.	పైకోర్ రకం	పై / కమామీ / ఓపెన్ స్థలం	చ.గజాలు	ఆసక్తి గల వ్యక్తి పేరు మరియు చిరునామా	పరిహారములు ఉ	ద	తూ	ప	నెత్తి	కట్టడాలు
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1	4-8-74/120/21	స్వంతం	కంపెనీ	8	జానకి రాములు తండ్రి బి. కాలప్ప	ఎం. హనుమంతరావు	దా. మల్లి భార్గవ్	ఆర్& బి రోడ్డు	ఇంద్రభవన్ హోటల్	-	ఆర్ సిసి
2	4-8-74/19	స్వంతం	కంపెనీ	3	దా. మల్లి భార్గవ్ తండ్రి వై. ప్రేమప్ప	ఇంద్రభవన్ రాములు	టి. మాలప్ప	ఆర్& బి రోడ్డు	దా. మల్లి భార్గవ్	-	ఆర్ సిసి
3	4-8-74/15/16/1/7/178	స్వంతం	కంపెనీ	5	తమ్మలి మాలప్ప తండ్రి టి. నాగ్	దా. మల్లి భార్గవ్	టి. మాలప్ప	ఆర్& బి రోడ్డు	టి. మాలప్ప	-	ఆర్ సిసి
4	2-3-21/1	స్వంతం	కంపెనీ	148	సావిత్రమ్మ భర్త బాస్కప్ప స్వా: జి. అన్నపూర్ణ	వాకిల్ తిప్పన్న	నర్సు బాయి	సావిత్రమ్మ	ఆర్& బి రోడ్డు	-	రేకుల షెడ్
5	1-3-116/1, 116/2, 116/3	స్వంతం	కంపెనీ	61	సావిత్రమ్మ భర్త బాస్కప్ప స్వా: జి. అన్నపూర్ణ	గుడి	ఆర్& బి	సావిత్రమ్మ	ఆర్& బి రోడ్డు	-	ఆర్ సిసి
6	3/14/1968	స్వంతం	రెసి	27	వడ్డే నారప్ప స్వా: వి నారాయణ	ఖాళీ స్థలం	ఆర్& బి	క మ్యూనిటీ హాల్	లింగప్ప	-	ఆర్ సిసి

చట్టం నెం. 30/2013లోని సెక్షన్ 15 క్రింద ఆసక్తి గల వ్యక్తులను విచారించి తగు విచారణ చేసిన తరువాత ఈ ప్రకటన జారీ చేయనైనది. భూసేకరణ కారణంగా పునరావాసం కల్పించనున్న కుటుంబాలు లేవు.

భూసేకరణ తలపెట్టిన సదరు ప్రాజెక్టు నిర్మాణ దశలో త్రవ్వబడినవి తొలగించవలసిన లేదా ఉపయోగించవలసిన గనులు లేదా ఖనిజాలలో ఇట్టి భాగం సదరు భూమి నిర్దిష్ట భాగంలో ఉన్న, బొగ్గు, ఇనుము, రాయి, పలక లేదా ఇతర ఖనిజాల గనులు అవసరం లేదు.

పైన భూమిని భూసేకరణ చేయు భూములు యొక్క నమూనా భూసేకరణ అధికారి & రెవిన్యూ డివిజనల్ అధికారి, నారాయణపేట నందు ఏదేని పని దినమున కార్యాలయపు పనివేళల నందు చూసుకొనవచ్చును.
ప్రదేశం: నారాయణపేట
తేది: 05-02-2020
సం/- జిల్లా రెవిన్యూ అధికారి నారాయణపేట
సం/- జిల్లా కలెక్టర్ నారాయణపేట
DIPR Ro.No.1317/LA/PP/Agency/2019-20

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజినీర్, ఇరిగేషన్ సర్కిల్, మహబూబ్‌నగర్
T.N. No. 04, 07/2019-20, తేది: 24-07-2019, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన 16, 17/2019-20, తేది: 10-02-2020
పనుల సంఖ్య: (04), పనుల పేరు: దిగువ సంతకందారు పథిలో మైనర్ ఇరిగేషన్-నాగర్ కర్నూల్ జిల్లా, కల్వకుర్తి (మం), గండూర్ (గ్రా) పద్ద చిన్నవాగుపై కొత్త చెక్‌డ్యామ్ నిర్మాణం, మైనర్ ఇరిగేషన్-నాగర్ కర్నూల్ జిల్లా, కల్వకుర్తి (మం), చేపూర్ (గ్రా) పద్ద డింటి వాగుపై చెక్‌డ్యామ్ నిర్మాణం, మైనర్ ఇరిగేషన్-నాగర్ కర్నూల్ జిల్లా, తాడూర్ (మం), ఆకునెల్లికదురు (గ్రా) పద్ద దుందుభి వాగుపై చెక్‌డ్యామ్ నిర్మాణం మరియు మైనర్ ఇరిగేషన్-నాగర్ కర్నూల్ జిల్లా, తాడూర్ (మం), మేడిపూర్ (గ్రా) పద్ద దుందుభి వాగుపై చెక్‌డ్యామ్ నిర్మాణం మరియు ఇతర సివిల్ పనులు. మొత్తం ECV: రూ. 19.57 కోట్లు. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ & సమయం: 02-03-2020న సా॥ 5.00 గం. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూమెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.inలో చూడవచ్చును. ఫోన్ నెం: 9177306253, 7093604056.
DIPR RO.No. 2488-DP/CL/ADVT/1/2019-20, Dt: 20-02-2020 సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్

తెలంగాణ ప్రభుత్వం
సాగు నీటి పారుదల వలయము, నిర్మల్, నిర్మల్ జిల్లా
టెండరు ప్రకటన
టెండరు నోటీసు నంబర్లు No.26/2019-20, నుండి 36/2019-20, తేది: 15-02-2020 లభ్యమగు తేది: 19-02-2020 నుండి 26-02-2020 మరియు 37/2019-20 తేది: 17-02-2020 లభ్యమగు తేది: 19-02-2020 నుండి 05-03-2020వరకు పనులకు గాను రూ: 3370.92 లక్షలకు టెండర్లు ఆహ్వానించనైనది. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.inలో చూడగలరు. పర్యవేక్షక అభియంత, సాగు నీటి పారుదల వలయము, నిర్మల్
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్ I & CADD ఇరిగేషన్ సర్కిల్, నిర్మల్.
DIPR R.O.No. 688-PP/CL/ Advt/1/2019-20, Dt: 20/02/2020.

తెలంగాణ ప్రభుత్వం
తెలంగాణ మైనారిటీల గురుకుల విద్యాలయాల సంస్థ
NIT No. E/2692/TMREIS/2020 ఇ-టెండరు ప్రకటన తేది: 19-02-2020
తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలోగల 204 పాఠశాలలు మరియు 83 జూనియర్ కళాశాలలు నిర్వహిస్తున్న TMREI సంస్థ (i) కంప్యూటర్లు (ii) ప్రింటర్లు (iii) డిజిటల్ కాపియర్ (iv) CCTV (16/32 కెమెరాలు) (v) సామ్‌సంగ్ TVలు (vi) బయోమెట్రిక్ డివైజెస్ (vii) U.P.S. (viii) రిఫ్రిజిరేటర్లు (ix) 4 బ్యాటరీలతో ఇన్వర్టర్లు (x) ఇన్సినిరేటర్లు (xi) వేయింగ్ స్కేల్స్ (xii) ఇన్‌సెక్ట్ కిల్లర్ డివైజెస్ (xiii) ఫైర్ ఎక్స్‌టింగ్విషర్స్ (xiv) P.A. మ్యూజిక్ సిస్ట

గజవాహనంపై ఊరేగుతున్న భ్రమరాంబ, మల్లికార్జునస్వామివార్లు

గజవాహనంపై గరళ కంఠుడు

శ్రీశైలం మహా క్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం మల్లికార్జునస్వామి, భ్రమరాంబ అమ్మవార్లకు షోడశోపచార పూజలు నిర్వహించారు. భక్తులు పాతాళగంగ వద్ద పుణ్యస్నానాలు చేసుకొని స్వామిఅమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులుదీరారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను గజవాహనంపై ఊరేగిస్తూ సాగిన గ్రామోత్సవం వైభవంగా సాగింది.

- శ్రీశైలం



దిగ్విజయంగా ఎత్తిపోతలు

కాళేశ్వరం లింక్-1, 2లో నిరంతరాయంగా నడుస్తున్న మోటర్లు

కరీంనగర్ ప్రధాన ప్రతినిధి, కరీంనగర్: కాళేశ్వరం ప్రాజెక్ట్ లింక్-1, 2లలో గోదావరి జలాల ఎత్తిపోతలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. గురువారం పెద్దపల్లి జిల్లా కాసిపేట లోని సరస్వతి పంప్‌హౌజ్‌లో అధికారులు 6, 7 పంపులు నడిపిస్తూ పార్వతి బరాజ్‌లోకి నీటిని ఎత్తిపోస్తున్నారు. అంతర్గాం మండలంలోని గోలివాడలో నిర్మించిన పార్వతీ పంప్ హౌజ్‌లో 3, 6, 7, 8 మోటర్ల ద్వారా ఎల్లంపల్లి బరాజ్‌లోకి నీటిని ఎత్తిపోస్తున్నారు. పెద్ద పల్లి జిల్లా నంది మేడారంలోని నంది పంప్‌హౌజ్‌లోనూ ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. బుధవారం రాత్రి వరకు 4, 5, 6 మోటర్ల ద్వారా నీటిని ఎత్తిపోసిన అధికారులు, గురు వారం 4వ మోటర్‌ను నిలిపివేసి, 5, 6 మోటర్ల ద్వారా 6,300 క్యూసెక్కుల నీటిని నంది రిజర్వాయర్‌లోకి ఎత్తిపోస్తున్నారు. ఇక్కడి నుంచి జంట సొరంగాల ద్వారా 8 ప్యాకేజీలోని కరీంనగర్ జిల్లా లక్ష్మీపూర్‌లోని గాయత్రి పంప్‌హౌజ్‌కు తరలుతున్నాయి. ఇక్కడా 2, 3 పంపుల ద్వారా 6,300 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు. ఇక్కడి నుంచి అటు ఎస్సా రార్‌తో పాటు ఎస్సారెస్పీ పునర్జీవ పథకానికి నీటిని తరలిస్తున్నారు. ఎస్సారార్ నుంచి ఎల్ ఎండీకి గురువారం 8,100 క్యూసెక్కుల నీటిని పం పించారు. ప్రస్తుతం జలాశయంలో 25 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎస్సారార్ జలాశయం స్లూయిస్ నుంచి ఇన్‌ఫ్లో కొనసా గుతుండడంతో తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండీలో నీటిమట్టం పెరుగుతున్నది. ప్రస్తుతం ఎల్ఎండీ రిజర్వాయర్‌లోకి 9,004 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో రూపంగా వస్తుం డగా, 3,773 క్యూసెక్కుల నీరు అవుట్‌ఫ్లో రూపంలో బయటికి వెళ్తున్నది. ఎల్ఎండీలో 11.166 టీఎంసీలు ఉన్నది. గాయత్రి పంప్‌హౌస్‌లో 2, 3 పంపుల ద్వారా నీటిని పంపింగ్ చేస్తుండగా, వరదకాలువకు 99 కిలోమీటర్ వద్ద ఏర్పాటు చేసిన జంక్షన్‌పాయింట్ చేరు కొని అక్కడి నుంచి కుడి, ఎడమలకు తరలుతున్నాయి. ఇటు ఎస్సారార్‌కు సుమారు 2వేల క్యూసెక్కులు, పునర్జీవపథకంలో భాగంగా ఎగువన రాంపూర్ పంప్‌హౌజ్‌కు 4,500 క్యూసె క్కులు తరలుతున్నాయని వరద కాల్వ ఏఈఈ తిరుపతి తెలిపారు.

పంచాయతీ కార్యదర్శి దుర్మరణం

బూడిద వెంకటనర్సు

వలిగొండ: రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శి ప్రాణాలు కోల్పోయిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకులసోమారం సమీపంలో గురు వారం చోటుచేసుకున్నది.వెల్వర్తి గ్రామానికి చెందిన బూడిద వెంకటనర్సు (30).. ఆత్మకూరు మండలం లింగ రాజుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తి స్తున్నాడు. గురువారం భువనగిరిలోని జయలక్ష్మి గార్డెన్స్‌లో నిర్వహించిన పంచాయతీ సమ్మేళనానికి హాజరై తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కేసునమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ దవాఖా నకు తరలించారు. వెంటకనర్సుకు భార్య, ఒక కుమారుడు(1) ఉన్నారు.



నమస్తే తెలంగాణ
WWW. NTNEWS.COM
జిందగీ
శుక్రవారం 21 ఫిబ్రవరి 2020
/nt.zindagi

పోషక విలువల అవిసెలు

అవిసె గింజలు గ్రామీణ నేపథ్యమున్న ప్రతి ఒక్కరికీ సుపరిచితమే. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. అవిసె లడ్డూలు, గింజల పొడి, బర్ఫీ, ఇలా ఎన్నో రుచికరమైన పదార్థాలు తయారు చేసుకోవచ్చు. అవిసెల్ని తింటే ఆరోగ్యానికి లాభమెలా చేకూరుతుందంటే..

- ఆరోగ్యకరమైన కొవ్వు, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, ప్రోటీన్స్, ఎసెన్షియల్ ఫ్యాటీ ఆసిడ్స్ ఇలా ఎన్నో అవిసె గింజల్లో దాగుంటాయి. ఈ గింజలు జీర్ణ వ్యవస్థ మెరుగుదల, బ్లడ్ ప్రెషర్ తగ్గింపు, గుండె జబ్బులను నివారించడం వంటి ఎన్నో ప్రయోజనాల్ని కల్పిస్తుంది.
- అవిసె గింజల్లోని పోషకాలు గుండె రక్తనాళాలలో కొవ్వు పేరుకుపోకుండా ఉండేందుకు సహాయపడుతాయి. ధమనుల్లో మంటను తగ్గిస్తాయి. కణతుల పెరుగుదలను తగ్గిస్తాయి. తరచూ అవిసెలు తినే వారికి గుండెపోటు వచ్చే ప్రమాదం తక్కువ.
- అవిసె గింజల్ని ఉడికించి ప్రతిరోజూ ఉదయం పూట తీసుకోవడం వల్ల అలసట నుంచి ఉపశమనం పొందవచ్చు. శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. అవిసె గింజలను క్రమంగా తినడం వల్ల స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది.
- ప్రతి రోజూ రాత్రి పూట ఒక చెంచా అవిసె గింజలను ఒక గ్లాసులో నానబెట్టి ఉదయం నీళ్లను వడగట్టి గింజలను తినడం వల్ల అలసట మాత్రమే కాదు అధికంగా పేరుకుపోయిన కొవ్వుకూడా తగ్గుతుంది.
- అవిసె గింజల్లోని ఫైబర్ జీర్ణ సమస్యలను పోగొడుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా చేస్తుంది. రోజూ అవిసెల్ని ఆహారంలో తీసుకుంటే మధుమేహం అదుపులో ఉంటుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

పండుగపూట పట్టు!

బ్రహ్మముురారి సురార్చిత లింగం.. అంటూ ఆ దేవదేవుడిని పూజించే రోజు రానే వచ్చింది.. మహా శివరాత్రి సందర్భంగా.. భక్తిగా దేవుడిని కొలుస్తారు.. పైగా వచ్చేదంతా పెండ్లిళ్ల కాలం.. ఈ సందర్భంలో మనసు పట్టు కట్టాలని ఆశపడుతుంది.. గుడికైనా.. ఇంట్లోనైనా పట్టుదే ప్రథమస్థానం.. అందుకే గద్వాల్ పట్టుచీరలు మీకోసం..

ఎర్రని గద్వాల్ పట్టుకి క్లాసిక్ బ్లూ బార్డర్ క్లాసిక్ టచ్ ఇచ్చింది. అక్కడక్కడా గోల్డెన్, సిల్వర్ జరీ బుటీస్ వచ్చాయి. ఒక వైపు చిన్న బార్డర్, మరో వైపు పెద్ద బార్డర్ వచ్చి మరింత కళగా కనిపిస్తున్నది. బ్లూ కలర్ పల్లూ మీద గోల్డెన్ జరీ డిజైన్ సూపర్‌గా కనిపిస్తున్నది. బ్లూ కలర్ సిల్క్ బ్లౌజ్ మీద గోల్డెన్ జరీ బుటీస్ వచ్చాయి. వర్క్ ఏమీ చేయకుండా సింపుల్‌గా బ్లౌజ్‌ని డిజైన్ చేశాం.

నల్లని రంగు చాలా క్లాస్‌గా కనిపిస్తుంది. నల్లని గద్వాల్ పట్టుకి ఎర్రని జరీ బార్డర్ సరిగ్గా సరిపోయింది. దీని మీద టెంపుల్ బార్డర్ చూడచక్కగా మెరిసి పోతున్నది. ఎర్రని పల్లూ మీద వచ్చిన నెమలి డిజైన్, ఫుల్ జరీ డిజైన్ రాయల్ లుక్ తెచ్చింది. చీర మొత్తం అక్కడక్కడా గోల్డెన్ జరీ బుటీస్ వచ్చాయి. నల్లని సిల్క్ బ్లౌజ్ మీద గోల్డెన్ జరీ, సీక్వెన్స్‌తో వర్క్ చేశాం.

పర్పుల్ కలర్ గద్వాల్ పట్టు చీర ఇది. దీని మీద అక్కడక్కడా గోల్డెన్, సిల్వర్ జరీలతో నెమలి బుటీస్ వచ్చాయి. చీరకి ఆరెంజ్ కలర్ బార్డర్ నప్పినట్టుగా ఉంది. పైన చిన్నగా, కింద వైపు డబుల్ బార్డర్ ఆకట్టుకునేలా ఉంది. అన్నింటికి మించి ఆరెంజ్ మీద గోల్డెన్ జరీ పల్లూ అదనపు ఆకర్షణగా నిలిచింది. ఆరెంజ్ కలర్ పట్టు బ్లౌజ్ పర్‌ఫెక్ట్ మ్యాచ్.

అరుదైన కాంబినేషన్లలో ఇది ఒకటి. ఎర్రని గద్వాల్ పట్టుకి నెమలి బ్లూ కలర్ అంచు వచ్చింది. దీని మీద కూడా ఏనుగులు, నెమళ్లు నాట్యమాడుతున్నాయి. డబుల్ బార్డర్, కింద పర్పుల్ కలర్ డిఫరెంట్ లుక్‌ని తెచ్చింది. పల్లూ కూడా రిచ్‌గా వచ్చింది. అక్కడక్కడా సిల్వర్, గోల్డెన్ నెమళ్ల బుటీస్ వచ్చాయి. బ్లౌజ్ మొత్తానికి కాంట్రాస్ట్ తీసుకున్నాం. తెల్లని పట్టుకి గోల్డెన్ జరీతో గళ్ల డిజైన్ వచ్చింది. దీన్ని బ్లౌజ్‌గా ఎంచుకున్నాం.

సింపుల్‌గా మెరిసిపోయేందుకు ఈ చీర కట్టాల్సిందే! ఆకుపచ్చని గద్వాల్ పట్టుకి పింక్ కలర్ బార్డర్ వచ్చింది. ఈ బార్డర్‌కి కింద పైన చిన్న గోల్డెన్ జరీ బార్డర్, ఆపైన టెంపుల్ బార్డర్ చీర అందాన్ని రెట్టింపు చేసింది. పల్లూ కూడా సింపుల్‌గా వచ్చింది. దీనికి ఆకుపచ్చని సిల్క్ బ్లౌజ్ ఎంచుకున్నాం. మొత్తం సీక్వెన్, జర్దోసీతో హెవీగా డిజైన్ చేశాం.

పవులూరి నాగతేజ
ఫ్యాషన్ డిజైనర్, తేజ శారీస్
కూకట్‌పల్లి, హైదరాబాద్
tejasarees@yahoo.com

మనోడు చెక్కిన.. మరాఠా చిత్రం!

తెలంగాణకు సినీ ధ్యాస ఎక్కువే. చూస్తున్నాం కదా? మంచి ఫామ్‌లో ఉన్న డైరెక్టర్లు.. యాక్టర్లు.. ప్రొడ్యూసర్లలో మనోళ్లూ ఉన్నారు. టాలీవుడ్‌లోనే కాదు.. అన్నివుడ్‌లలోనూ మన ప్రతిభావంతులు ఉన్నారు. అలాంటివారిలో దేశబోయిన నవీన్ ఒకరు. కొందరికి తెలియకపోయి ఉండొచ్చు. మరాఠీ సినీ పరిశ్రమలో నవీన్ ఇప్పుడొక సంచలనం. ఇంతకీ ఎవరా నవీన్? ఎక్కడ్నుంచి వచ్చాడు? ఏ సినిమాలు తీశాడు?



అది 2000 సంవత్సరం. కొద్దిరోజుల్లో పదో తరగతి పరీక్షలు. అంతా పరీక్షలలో రాయాలి? ఎన్ని మార్కులు సంపాదించాలి? అని ఆలోచిస్తున్నారు. ఒక పిలగాడు మాత్రం పరీక్షలే ప్రపంచమా? విద్యార్థి దశ నుంచే ఓ లక్ష్యం ఉండాలి కదా? అనుకున్నాడు. సినిమాలు అతడి ఆప్షన్. అది కూడా డైరెక్షన్. చెప్తే ఇంటా.. బయటా తిట్టారు. ఏం చేయాలి? అని ఆలోచించీ.. చించీ.. ఇంటి నుంచి పారిపోయాడు.

2020 జనవరి 17.. మరాఠీలో ఒక సినిమా విడుదలైంది. పేరు 'లతా భగవాన్ కరే'. డైరెక్టెడ్ బై దేశబోయిన నవీన్. ఈ సినిమా సంచలనం రేపింది. దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. అనూహ్య స్పందన వచ్చింది. మన రాష్ట్రం కాదు. మన చిత్ర పరిశ్రమ కాదు. మన భాష కాదు. కానీ యథార్థ కథను పాయింట్‌గా తీసుకొని సినిమా తీశాడు నవీన్. 2000 సంవత్సరంలో పరీక్షలు ఎగ్గొట్టి ఇంటి నుంచి పారిపోయిన ఆ పిలగాడే ఈ కరీంనగర్ జిల్లా మానకొండూరు నవీన్.

జీవితమే సినిమాగా : లతది మహారాష్ట్రలోని బుల్దానా జిల్లా పెంప్లీ గ్రామం. లత.. భర్త భగవాన్ కూలీ పని చేసేవారు. వీరికి నలుగురు ఆడపిల్లలు. అప్పు చేసి పిల్లల పెండ్లిళ్లు చేశారు. ఇక ఆ అప్పు తీర్చాలి. రెండు మూడేండ్లు బాగా కష్టపడి ఎవరి డబ్బులు వాళ్లకు ఇవ్వాలనుకున్నారు. కానీ ఉన్నట్టుండి భగవాన్ అనారోగ్యం పాలయ్యాడు. ఇక చేసేది లత ఒక్కరే. అందులోనూ ఆడమనిషాయె. పరేషాన్‌తో ఉన్న లతకు ఒక పేపర్ ప్రకటన ఊరటనిచ్చింది.

ఏమిటా ప్రకటన? : 'మూడు మీటర్ల పరుగు పందెంలో పాల్గొనండీ.. మూడు వేల రూపాయలు గెల్చుకోండి. శరత్ మారథాన్ మంచి అవకాశం కల్పిస్తున్నది' అనేది ఆ ప్రకటన సారాంశం. లతకు ఆశ కలిగింది. పరుగు పందెంలో గెలిచి భర్తను కాపాడుకోవాలనుకున్నది. అప్పుడామె వయసు 65 సంవత్సరాలు. మారథాన్ నిర్వహకులు వద్దన్నారు. లత తన పరిస్థితి వివరించగా వారు తెలిసింది. ఆమెను కలిశాడు. లత కుటుంబ పరిస్థితి ప్రత్యక్షంగా చూసి బాధపడ్డాడు. వారి జీవితాన్ని సినిమాగా చిత్రీకరిస్తానని చెప్తే వాళ్లు వినలేదు. నవీన్ పట్టు వదలకుండా కొద్ది రోజులు వారితోనే ఉంటూ నమ్మకం ఏర్పరుచుకున్నాడు. మొత్తానికి లత వాళ్లు ఒప్పుకొన్నారు.

తెలుగులో రీమేక్ చేస్తాం: దేశబోయిన నవీన్

దర్శకుడు కావాలనే నా కళ నెరవేరింది. ఈ స్థాయికి రావడానికి చాలా కష్టపడ్డా. శ్యామ్ బెనగల్ నా అభిమాన దర్శకుడు. ఆయన్ను కలవడానికి ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పుణేకు వెళ్లి మూడ్రోజులు ఎదురుచూశా. కానీ కలువలేకపోయా. లాభం లేదనుకొని అదే ఇనిస్టిట్యూట్ ముందున్న హోటళ్లలో పనిచేశా. వరంగల్‌కు చెందిన మిత్రుడు గోపాల్ సహకారంతో ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌లో చేరా. నాకు 'మా భూమి' డైరెక్టర్ బి.నర్సింగరావు స్ఫూర్తి. లతా భగవాన్ కరే సినిమాను తెలుగులోకి రీమేక్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

ఏముంది కథలో? : నిరుపేద మహిళా జీవితం ఉంది. కుటుంబాన్ని పోషించేందుకు పడిన పాట్లు ఉన్నాయి. ఎలాగైనా జీవితాన్ని గెలువాలనే తెగువ ఉంది. సమస్యలను అధిగమించి పోరాడే ధైర్యం.. పట్టుదల ఉన్నాయి. ఇవి సినిమాలో లీడ్‌రోల్ చేసిన లతా భగవాన్ జీవితంలో అనుభవించినవే. అంటే ఇదొక పేద మహిళ బయోపిక్. సెలెబ్రిటీల బయోపిక్‌లే కాదు.. చెమటోడ్చి పనిచేసే మహిళ బయోపిక్ తీసి చూపిద్దాం అనుకున్నాడు నవీన్. తాను అనుకున్నది కాకుండా.. లత జీవితంలో జరిగిందే సినిమాగా తీశాడు.

దయదలిచారు. 2013 డిసెంబర్ 17న మూడు కిలోమీటర్ల శరత్ మారథాన్‌లో విజయం సాధించి మూడు వేల రూపాయలు గెల్చుకుంది. ఇలా వరుసగా మూడుసార్లు పరుగు పందెంలో పాల్గొని భర్త ఆరోగ్యాన్ని కాపాడుకుంది.

ఒప్పించి.. ఓదార్చి : లతా భగవాన్ గురించి మీడియాలో కథనాలు వచ్చాయి. అప్పటికే తస్లీమా నస్రీన్ 'లజ్జ' నవల ఆధారంగా సినిమా తీసినప్పటికీ తెరపైకి రాలేదు. మరో మంచి కథ కోసం ఎదురుచూస్తున్న నవీన్‌కు లతా భగవాన్ గురించి

చలింపజేసే కథనం: కథ తెలుసు. ఒరిజినల్ క్యారెక్టర్లే ఉండాలి అనేది నవీన్ ఆలోచన. కానీ ప్రొడ్యూసర్లు ముందుకు రాలేదు. ముసలోళ్లను పెట్టి సినిమా తీస్తే డబ్బులెట్లా వస్తాయన్నారు. తన స్నేహితుడు ఆరబోతు కృష్ణకు విషయం చెప్పాడు. చలించిపోయిన అతను సినిమాకు ఓకే అన్నాడు. లత షూటింగ్‌లో మూడుసార్లు గాయపడింది. సినిమా ఆగిపోయే దాకా వచ్చింది. కానీ నవీన్ తాపత్రయం చూసిన లత రిస్క్ చేసింది. అరవైయేండ్ల వయసులోనూ సినిమా కోసం 200 కిలోమీటర్లకు పైనే పరుగులు తీసింది.

శభాష్ నవీన్: సినిమా ప్రశంసలు అందుకుంది. బ్రిటీష్ బ్రాడ్ కాస్టింగ్ వాళ్ల దృష్టికెళ్లడంతో అంతర్జాతీయ స్థాయిలో పేరు సంపాదించింది. ఇప్పుడు నవీన్‌తో సినిమా తీయడానికి నిర్మాతలు ముందుకొస్తున్నారు. భిన్నమైన కథాంశంతో సినిమా వస్తే ప్రేక్షకులు ఆదరిస్తారని రుజువైంది. మానకొండూరు నుంచి పారిపోయిన నవీన్ మరాఠీ సినిమా దర్శకుడిగా ప్రత్యక్షం అవడంతో స్థానికులు శభాష్ అంటున్నారు.

...గడ్డం సతీష్

విజయ్ దేవరకొండ, అనన్యపాండే

'ఫైటర్' జోడీ కుదిరింది!

'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్-2', 'పతి పత్ని ఔర్ వో' చిత్రాల్లో గ్లామర్ తళుకులతో బాలీవుడ్ ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నది అనన్యపాండే. తాజాగా ఆమె విజయ్‌దేవరకొండ సినిమాతో తెలుగులో అరంగేట్రం చేస్తున్నది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ధర్మా ప్రొడక్షన్స్ సమర్పణలో పూరి కనెక్ట్స్ పతాకాలపై పూరి జగన్నాథ్, ఛార్మి, కరణ్ జోహార్, అపూర్వ మెహతా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో అనన్య పాండే కథానాయికగా నటిస్తున్నట్లు నిర్మాతలు గురువారం ప్రకటించారు. 'పాన్ ఇండియన్ సినిమాలో నటించనున్న అనన్య పాండేకు స్వాగతం' అంటూ పూరి జగన్నాథ్ ట్విట్టర్ ద్వారా పేర్కొన్నారు. ప్రస్తుతం ముంబయిలో చిత్రీకరణ జరుగుతున్నది. అనన్యపాండే చిత్రీకరణలో చేరింది. ఈ చిత్రానికి 'ఫైటర్' పేరును ఖరారు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.


మురళీమోహన్, మహేష్‌బాబు, కృష్ణ, నరేష్, కృష్ణంరాజు

విజయనిర్మల నా భార్య కావడం అదృష్టం

- సీనియర్ హీరో కృష్ణ

'గొప్ప దర్శకురాలు, నటి విజయనిర్మల నా భార్య కావడం అదృష్టం. ఆమె మన మధ్యన లేకపోవడం బాధాకరం' అని అన్నారు సీనియర్ హీరో కృష్ణ. విజయనిర్మల తొలి జయంతి వేడుకలు గురువారం హైదరాబాద్‌లో జరిగాయి. నానక్‌రాంగూడలోని స్వగృహంలో ఆమె విగ్రహాన్ని కృష్ణ ఆవిష్కరించారు. ఈ వేడుకలో విజయనిర్మల స్త్రీశక్తి అవార్డును దర్శకురాలు నందిని రెడ్డికి మహేష్‌బాబు అందజేశారు. సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్..విజయనిర్మల విగ్రహానికి అంజలి ఘటించారు. కృష్ణ మాట్లాడుతూ 'ఐదారు సినిమాల్లో నటించిన తర్వాత దర్శకత్వబాధ్యతలు చేపట్టాలనుందని విజయనిర్మల నాతో చెప్పింది. ఇప్పుడే తొందరపడవద్దు. వంద సినిమాల్లో నటించిన తర్వాత దర్శకత్వం వైపు అడుగులు వేయమని తనకు సలహా ఇచ్చాను. ఆ సలహాను పాటిస్తూ నటిగా వంద సినిమాలు పూర్తిచేసిన అనంతరం దర్శకురాలిగా తొలుత మలయాళంలో తక్కువ బడ్జెట్‌లో 'కవిత' అనే సినిమా తీసింది. ఈ సినిమా అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఆ విజయోత్సాహంతో తెలుగులో 'మీనా' సినిమాను తెరకెక్కించింది. ఈ సినిమా వంద రోజులు ఆడి సూపర్‌హిట్‌గా నిలిచింది. ఈ విజయం తర్వాత వెనక్కి తిరిగి చూసుకోకుండా 46 సినిమాలకు దర్శకత్వం వహించింది. వీటిలో 95శాతం విజయవంతమయ్యాయి' అని అన్నారు. మహేష్‌బాబు మాట్లాడుతూ 'విజయనిర్మల గొప్ప వ్యక్తిత్వమున్న మహామనిషి. నా సినిమాలు విడుదలైనప్పుడు ఉదయపు ఆట చూసి నాన్న ఫోన్ చేస్తుంటారు. ఆయన తర్వాత విజయనిర్మల నాతో మాట్లాడి అభినందించేవారు. ఇటీవల 'సరిలేరు నీకెవ్వరు' విడుదలైన తర్వాత నాన్న ఫోన్ చేశారు. ఆ తర్వాత విజయనిర్మల మాట్లాడుతారని అనుకున్నాను. వెంటనే ఆమె లేరనే నిజం గుర్తుకువచ్చింది. విజయనిర్మల లేని లోటు కనిపించింది. తన పుట్టినరోజుల్ని ఘనంగా జరుపుకునేవారు విజయనిర్మల. ఈ విగ్రహావిష్కరణ రూపంలో ఆమెకు మేము ఇస్తున్న చిన్న నివాళి ఇది. ఆవిడ ఎక్కడున్నా సంతోషంగా ఉండాలి' అని తెలిపారు. కృష్ణంరాజు మాట్లాడుతూ 'నాకు అత్యంత ఇష్టురాలు, స్నేహితురాలు విజయనిర్మల. నన్ను అన్నయ్య అంటూ ప్రేమగా పిలిచేది. పేరులోనే విజయత్వం, నిర్మలత్వం ఉన్నాయి. ప్రతి ఒక్కరికి ఆమె జీవితం స్ఫూర్తిదాయకం' అని చెప్పారు. విజయనిర్మల పేరుమీద ఏర్పాటుచేసిన అవార్డును తొలుత తాను స్వీకరించడం ఆనందంగా ఉందని దర్శకురాలు నందినిరెడ్డి చెప్పింది. 'అంతరించి పోతున్న కళలను కాపాడుతున్న కళాకారులతో పాటు సినీ నటులకు అమ్మ పేరుమీద ప్రతి ఏటా అవార్డులు అందజేస్తాను' అని నరేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో నమ్రత శిరోడ్కర్, ఎంపీ గల్లా జయదేవ్, మురళీమోహన్, ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి, పరుచూరి గోపాలకృష్ణ, రేలంగి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


విజయనిర్మల విగ్రహానికి అంజలిఘటిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, నరేష్

ప్రమాద మృతులకు కమల్ హాసన్ మూడుకోట్ల ఆర్థిక సాయం


కమల్‌హాసన్

షూటింగ్‌లో జరిగిన ప్రమాదం నుంచి తాను, డైరెక్టర్ శంకర్ తృటిలో తప్పించుకున్నామని, లేకపోతే తన స్థానంలో మరొకరు మాట్లాడేవారంటూ విలక్షణ నటుడు కమల్ హాసన్ ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులోని చెన్నైలో ఓ ప్రైవేట్ స్టూడియోలో 'భారతీయుడు 2' చిత్రం షూటింగ్ సందర్భంగా బుధవారం రాత్రి సెట్ క్రేన్ కూలిన ప్రమాదంలో ముగ్గురు మరణించిన సంగతి తెలిసినదే. ఈ ఘటనలో 9 మంది గాయపడ్డారు. అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ, ఆర్ట్ అసిస్టెంట్ చంద్రన్, ప్రొడక్షన్ అసిస్టెంట్ మధు మరణించారని చిత్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తెలిపింది. బాధిత కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేసింది. ఈ సినిమాలో నటీనటులైన కాజల్ అగర్వాల్, కమల్ హాసన్ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 'నేను, డైరెక్టర్ శంకర్ చావు నుంచి తృటిలో తప్పించుకున్నాం. ప్రమాదానికి నాలుగు సెకండ్ల ముందు డైరెక్టర్, కెమెరామెన్ పక్కకు వెళ్లారు. నేను హీరోయిన్ (కాజల్) వద్ద నిల్చొని ఉన్నాను. కొంచెం ముందుకు వెళ్లి ఉంటే, ఇవాళ నా స్థానంలో (మీడియా ముందు) మరొకరు మాట్లాడేవారు' అంటూ కమల్ హాసన్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రమాదాలు సునామీలాంటివని, ఎవరు ధనికులు, ఎవరు పేదలు అనే భేదం వాటికి తెలియదన్నారు. 'నేను ఎన్నో ప్రమాదాలకు గురైనా ప్రాణాలతో బయటపడ్డాను. ఇవాళ జరిగిన దుర్ఘటన చాలా భయంకరమైనది. ముగ్గురు సహచరులను కోల్పోయాను' అంటూ ఘటన అనంతరం కమల్ ట్వీట్ చేశారు. బాధిత కుటుంబాలతోపాటు గాయపడిన వారికి తక్షణ సహాయం కింద ఒక్కొక్కరికి రూ.కోటి విరాళం ప్రకటించారు. చిత్ర పరిశ్రమకు చెందిన వారికి సినీ పెద్దలు అండగా నిలువాలని పిలుపునిచ్చారు. నటి కాజల్ అగర్వాల్ కూడా తాను ఎదుర్కొన్న అనుభవాన్ని ట్విట్టర్‌లో వెల్లడించారు. 'గత రాత్రి జరిగిన భయానక ప్రమాదంపై చాలా దిగ్భ్రాంతికి గురయ్యాను. అంతా క్షణాల్లో జరిగిపోయింది. తృటిలో ప్రాణాలతో బయటపడిన నేను ఈ ట్వీట్ చేయగలుగుతున్నా' అని పేర్కొన్నారు. సహచరుల మరణం గుండెను పిండేస్తున్నదన్న కాజల్, బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు. కాగా, ప్రమాదంలో మరణించిన వారి లోటు పూడ్చలేనిదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని నటుడు ధనుష్ ట్వీట్ చేశారు. మరోవైపు నిర్లక్ష్యంగా వ్యవహరించి పలువురి మృతికి కారణమైన క్రేన్ ఆపరేటర్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన అనంతరం నుంచి అతడు పరారీలోఉన్నట్లు పేర్కొన్నారు.

త్రివిక్రమ్ నా సెంటిమెంట్!

'ఛలో' చిత్రం ద్వారా ప్రతిభావంతుడైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు వెంకీ కుడుముల. తనదైన శైలి వినోదంతో ప్రత్యేకతను చాటారు. ఆయన దర్శకత్వంలో రూపొందించిన తాజా చిత్రం 'భీష్మ'. నితిన్, రష్మిక మందన్న జంటగా నటించారు. సూర్యదేవర నాగవంశీ నిర్మాత. నేడు ప్రేక్షకులముందుకురానుంది. ఈ సందర్భంగా వెంకీ కుడుముల పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి..

'ఛలో' తర్వాత రెండు కథల్ని రాసుకున్నా. అవి నితిన్ ఇమేజ్‌కు సరిపోవు అనిపించింది. దాంతో లవ్ స్టోరీకి సేంద్రియ వ్యవసాయం అనే వినూత్నమైన అంశాన్ని జోడించి 'భీష్మ' స్క్రిప్ట్ తయారుచేశాను. ఆద్యంతం ఆహ్లాదభరితంగా సాగే ప్రేమకథా చిత్రమిది. ఇందులో ఆర్గానిక్ ఫార్మింగ్ విషయాన్ని అంతర్లీనంగా స్పృశించాం. కథానాయిక ఆర్గానిక్ ఫార్మ్‌లో పనిచేస్తుంటుంది. ఈ నేపథ్యంలో నాయకానాయికల పరిచయం, వారి ప్రేమాయణం ఏంటనేది ఆసక్తికరంగా ఉంటుంది.

ఆహార కల్తీ వార్తలు కదిలించాయి..

నేను అగ్రికల్చరల్ బీఎస్సీ చేశాను. దాంతో వ్యవసాయం గురించి మంచి అవగాహన ఉంది. మా సొంత ఊరిలో నాన్న ఇప్పటికీ వ్యవసాయం చేస్తుంటాడు. చాలా మంది రైతులకు ఫెస్టిసైడ్స్ వాడటం మీద సరైన అవగాహన ఉండదు. పంట దిగుబడిని ఎక్కువగా ఆశిస్తూ అనవసరమైన పురుగు మందుల్ని వాడుతుంటారు. దీని వల్ల ఆహారం మొత్తం కలుషితమయ్యే పరిస్థితి వస్తుంది. మీడియాలో వచ్చే ఇలాంటి వార్తలు నన్ను కదిలించాయి. ఈ సినిమాలో సేంద్రియ వ్యవసాయాన్ని చర్చించడానికి అదో కారణంగా చెప్పొచ్చు.

ప్రతిదీ మొదటి చిత్రమే..

ప్రతి సినిమాను నేను ఓ పరీక్షలా భావిస్తా. తొలి చిత్రంలా ఫీలవుతా. అందుకే పూర్తిస్థాయి స్క్రిప్ట్ సిద్ధం అయ్యాకే 'భీష్మ' చిత్రాన్ని సెట్స్‌మీదకు తీసుకొచ్చాం. రష్మిక మందన్న ప్రతిభావంతురాలైన నటి. నా దర్శకత్వంలో తొలి చిత్రం 'ఛలో'లో నటించింది. ఇప్పుడామె అగ్రనాయికగా ఎదిగింది. అయినా కథ నచ్చి సినిమాకు వెంటనే ఒప్పుకుంది. నితిన్‌కు నేను అభిమానిని. ఆయన్ని కొత్త పంథాలో ఆవిష్కరించే ప్రయత్నం చేశా.

అందుకే ఈ టైటిల్ పెట్టాం..

ఈ సినిమాలో కన్నడ సీనియర్ నటుడు అనంత్‌నాగ్ ప్రధానాకర్షణగా నిలుస్తారు. గత కొంతకాలంగా ఆయన పరభాషా చిత్రాల్లో నటించలేదు. 'భీష్మ' కథ నచ్చడంతో వెంటనే అంగీకరించారు. ఆయన పాత్రను స్ఫురించేలా సినిమాకు 'భీష్మ' టైటిల్ పెట్టాం. సినిమాలో అనంత్‌నాగ్, నితిన్ పాత్రల మధ్య సంబంధం ఏమిటన్నది ఆసక్తికరంగా ఉంటుంది. అనంత్‌నాగ్ స్థాయికి తగిన మంచి పాత్రను డిజైన్ చేసినందుకు ఆనందంగా ఉంది. నేను త్రివిక్రమ్ దగ్గర సహాయ దర్శకుడిగా పనిచేశాను. నా సినిమా సంభాషణలు, పంచ్‌డైలాగ్‌లు, కొన్ని సన్నివేశాల్లో ఎక్కడో ఓ చోట త్రివిక్రమ్‌గారి ప్రభావం కనిపిస్తుంది. త్రివిక్రమ్‌గారు నాకు సెంటిమెంట్. 'ఛలో' ట్రైలర్‌ను ఆయనే ఆవిష్కరించారు. ఆ చిత్రం సక్సెస్ అయింది. 'భీష్మ' చిత్రానికి ఆయన ఆశీస్సులున్నాయి. తప్పకుండా విజయం సాధిస్తుందని నమ్ముతున్నా. మైత్రీ మూవీమేకర్స్, యు.వి.క్రియేషన్స్ సంస్థల్లో నా తదుపరి చిత్రాల కమిట్‌మెంట్స్ ఉన్నాయి. వాటి వివరాల్ని త్వరలో తెలియజేస్తా.

గ్యాంగ్‌స్టర్ తంత్రం

ధనుష్

ధనుష్ కథానాయకుడిగా నటిస్తున్న ఓ తమిళ చిత్రాన్ని 'జగమే తంత్రం' పేరుతో తెలుగులోకి అనువదిస్తున్నారు. కార్తీక్ సుబ్బరాజు దర్శకుడు. శశికాంత్ నిర్మాత. ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, యు.వి.క్రియేషన్స్ సంస్థలు తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నాయి. ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించడంతో పాటు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ధనుష్ నటిస్తున్న 40వ చిత్రమిది కావడం విశేషం. చెన్నై బ్యాక్‌డ్రాప్‌లో నడిచే ఈ చిత్రంలో ధనుష్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించబోతున్నాడని సమాచారం. ఈ సినిమాకు సంతోష్‌నారాయణ్ సంగీతాన్నందిస్తున్నారు.

రాజకీయ కథ

కవిత, గోపాల్

సుమన్, కవిత, రమాకాంత్, సిరిచందన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'రైట్ రైట్ బగ్గిడి గోపాల్'. అర్జున్‌కుమార్ దర్శకుడు. బగ్గిడిగోపాల్ నిర్మిస్తున్నారు. ఈ నెలాఖరున విడుదల కానుంది. నిర్మాత చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'బస్ కండక్టర్‌గా నా జీవితాన్ని మొదలుపెట్టి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాను.1982లో జరిగిన రాజకీయ పరిణామాల తర్వాత ఎన్టీఆర్ వెంట నడిచాను. ఆయన నన్ను ఎలా ఎమ్మెల్యేను చేశారు? ఆ తర్వాత నా రాజకీయ ప్రయాణం ఏ మలుపులు తిరిగిందన్నది ఇందులో చూపించాం. ఈ నెల 23వ తేదీన చిత్తూరు జిల్లా పుంగనూరులో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించనున్నాం. ఈ వేడుకకు ప్రహ్లాద్ మోడీ దామోదర్ దాస్, పి.రామచంద్రరారెడ్డి తదితరులు హాజరు కానున్నారు' అని తెలిపారు. ప్రభావతి, మహేష్, తేజ ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జయసూర్య, కెమెరామెన్: ప్రవీణ్‌కుమార్.

మహిళా 'స్వేచ్ఛ'ను కోరుతూ..

మంగ్లీ

'సమాజానికి ఉపయోగపడే మంచి సినిమా ఇది. స్వేచ్ఛ ఉన్నప్పుడే ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తారు' అని చెప్పింది గాయని మంగ్లీ. ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'స్వేచ్ఛ'. రాజు నాయక్ నిర్మాత. కె.పి.ఎన్ చౌహాన్ దర్శకుడు. ఈ నెల 28న విడుదలకానుంది. ట్రైలర్‌ను బుధవారం చిత్రబృందం విడుదలచేసింది. ఈ సందర్భంగా మంగ్లీ మాట్లాడుతూ 'దేవుడు పక్షులకు రెక్కలను స్వేచ్ఛగా ఎగరడానికే ఇచ్చాడు. వాటిని పంజరంలో బంధించకూడదు. అలాగే ఆడపిల్లల్ని అణిచివేయకుండా స్వేచ్ఛనివ్వాలి. మగవారితో సమానంగా చదివించాలనే సందేశంతో స్ఫూర్తివంతంగా దర్శకుడు సినిమాను తెరకెక్కించారు. ఓ ఆడపిల్లను ఆమె తండ్రి అమ్మేస్తాడు. ఆ తర్వాత ఆ యువతి బాగా చదువుకొని తాను పుట్టిన ఊరును ఎలా సంస్కరించిందనే కథాంశంతో రూపొందిన చిత్రమిది. 'బంజారే బంజారే' పాటకు మంచి స్పందన లభిస్తున్నది. బంజారా కమ్యూనిటీలో 'గోరేజీవన్' పేరుతో విడుదలై పెద్ద విజయాన్ని సాధించిన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది' అని చెప్పింది. బంజారా 'బాహుబలి'గా గుర్తింపును సొంతం చేసుకున్న చిత్రమిదని, ఇందులో మహిళలకు సమాజంలో లభిస్తున్న స్వేచ్ఛను గురించి దర్శకుడు సందేశాత్మకంగా ఆవిష్కరించారని సంగీత దర్శకుడు బోలే అన్నారు. ఈ కార్యక్రమంలో రాజునాయక్ పాల్గొన్నారు.

అందమైన ప్రేమకథతో స్క్రీన్‌ప్లే

ప్రగతి, విక్రమ్‌శివ

ప్రగతి యాదాటి, విక్రమ్ శివ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'స్క్రీన్‌ప్లే'. 'ఆఫ్ ఎన్ ఇండియన్ లవ్‌స్టోరీ' ఉపశీర్షిక. కె.ఎల్.ప్రసాద్ దర్శకుడు. కె.అరుణకుమారి నిర్మించారు. ఈ చిత్ర ట్రైలర్‌ను ఇటీవల హైదరాబాద్‌లో రమేష్‌ప్రసాద్ ఆవిష్కరించారు. సినిమాలోని ఏకైక గీతాన్ని ఆర్.నారాయణమూర్తి విడుదలచేశారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ 'స్త్రీ పక్షపాతి అయిన కె.ఎల్.ప్రసాద్ మహిళా దృక్కోణం నుంచి ఈ ప్రేమకథా చిత్రాన్ని తెరకెక్కించారు. విమర్శకుడిగా, విశ్లేషకుడిగా మంచి పేరున్న ప్రసాద్ ఈ సినిమాతో దర్శకుడిగా విజయాన్ని అందుకోవాలి' అని చెప్పారు. చాలా కాలం తర్వాత తాను సంగీతాన్ని సమకూర్చిన అందమైన ప్రేమకథా చిత్రమిదని ఎమ్.ఎమ్. శ్రీలేఖ చెప్పింది. 'భార్యభర్తల మధ్య ఉండే స్క్రీన్‌ప్లేను అందంగా ఆవిష్కరించారు దర్శకుడు. నాకు నచ్చిన, నేను మెచ్చిన సినిమా ఇది' అని రచయిత పరుచూరి గోపాలకృష్ణ పేర్కొన్నారు. బాహ్య రూపం కంటే హృదయ సౌందర్యం గొప్పదని నమ్మి తాను ఈ సినిమాలో నటించానని, ఎన్నో మధురమైన జ్ఞాపకాల్ని మిగిల్చిందని ప్రగతి చెప్పింది. దర్శకుడు మాట్లాడుతూ 'ఐదు అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ఈ సినిమా ప్రదర్శితమైంది. పెద్ద సినిమాలో చెప్పలేని గొప్ప అంశాన్ని ఈ చిన్న చిత్రం చెబుతుంది. మూడు పాత్రల నేపథ్యంలో తక్కువ బడ్జెట్‌లో అత్యున్నతమైన సినిమా తీయొచ్చని నిరూపిస్తుంది. త్వరలో సినిమాను విడుదలచేస్తాం ' అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ప్రభాకర్, జె.కె.భారవి, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

నిపుణ — విద్య ఉద్యోగ సమాచారం

తెలంగాణ ఎంసెట్ ప్రకటనను జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ) హైదరాబాద్ విడుదల చేసింది.

ఎంవోఐఎల్‌లో

మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంవోఐఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **పోస్టు:** గ్రాడ్యుయేట్ ట్రెయినీ & మేనేజ్‌మెంట్ ట్రెయినీ
- **మొత్తం ఖాళీలు:** 36
- **విభాగాలు:** మైనింగ్, పర్సనల్, మార్కెటింగ్, మెటీరియల్, కెమికల్, మెటలర్జీ, మినరల్ ప్రాసెసింగ్ తదితరాలు.
- **అర్హతలు:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/ బీటెక్, ఎంబీఏ, సీఏ/ ఐసీడబ్ల్యూఏ/ సీఎంఏ, ఎంటెక్ ఉత్తీర్ణత.
- **వయస్సు:** మార్చి 9 నాటికి 30 ఏండ్లు మించరాదు.
- **ఎంపిక విధానం:** కంప్యూటర్ బేస్డ్ ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
- **పరీక్షతేదీ:** మార్చి 29
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 9
- **వెబ్‌సైట్:** http://www.moil.nic.in

ఎంసెట్-2020

- **ఎగ్జామ్ పేరు:** టీఎస్ ఎంసెట్ (తెలంగాణ స్టేట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ మెడికల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ - 2020
- **ప్రవేశాలు కల్పించే కోర్సులు:** ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీలలో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు.
- **అర్హతలు:** సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్ ఉత్తీర్ణత.
- **ఎంపిక:** ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఎంసెట్) ర్యాంకు ఆధారంగా.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి 21 నుంచి
- **చివరితేదీ:** మార్చి 30
- **ఫీజు:** ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.400, మిగిలినవారికి రూ.800.
- **హాల్‌టికెట్ల డౌన్‌లోడ్:** 2020 ఏప్రిల్ 06 నుంచి 09 వరకు.
- **ఇంజినీరింగ్ పరీక్షతేదీలు:** మే 4, 5, 7
- **అగ్రికల్చర్, ఫార్మా పరీక్షతేదీలు:** మే 9, 11
- **వెబ్‌సైట్:** https://eamcet.tsche.ac.in

బార్క్‌లో అప్రెంటిస్

బాబా అటామిక్ రిసెర్చ్ సెంటర్ (బార్క్)లో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 8
- మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్-4, ఎక్స్‌రే టెక్నీషియన్-3, ఆప్తాల్మాలిక్ టెక్నీషియన్-1 ఉన్నాయి.
- **కాలవ్యవధి:** ఏడాది
- **స్టయిఫండ్:** నెలకు రూ.7,000/-
- **అర్హతలు:** సంబంధిత ట్రేడ్‌లో 10+2 వొకేషనల్ కోర్సు ఉత్తీర్ణత.
- **దరఖాస్తు:** నిర్ణీత నమూనాలో
- **చివరితేదీ:** మార్చి 6
- **వెబ్‌సైట్:** http://www.barc.gov.in

గెయిల్‌లో ఈటీ పోస్టులు

గెయిల్ (ఇండియా) లిమిటెడ్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **పోస్టు:** ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ
- **పేస్కేల్:** నెలకు రూ.60,000-1,80,000/-
- **మొత్తం ఖాళీలు:** 25
- **పోస్టులవారీగా ఖాళీలు:** ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ (కెమికల్)-15, ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ (ఇన్‌స్ట్రుమెంటేషన్)-10 ఉన్నాయి.
- **అర్హతలు:** బీఈ/బీటెక్ కెమికల్/ పెట్రోకెమికల్ లేదా కెమికల్ టెక్నాలజీ/పెట్రోకెమికల్ టెక్నాలజీ లేదా ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఈఐ, ఈఈఈ లో కనీసం 65 శాతం ఉత్తీర్ణత.
- **వయస్సు:** మార్చి 3 నాటికి 28 ఏండ్లు మించరాదు.
- **ఎంపిక విధానం:** గేట్-2020 స్కోర్ ఆధారంగా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 12
- **వెబ్‌సైట్:** https://gailonline.com

సైన్యంలో అందరికీ సమాన అవకాశాలు

మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తాం.. సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నాం: సైన్యాధిపతి నరవనె

న్యూఢిల్లీ: సైన్యంలో కులం, మతం, ప్రాంతం, లింగం ఆధారంగా వివక్ష ఉండదని, మహిళలతోపాటు అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్నామని సైన్యాధిపతి ఎంఎం నరవనె తెలిపారు. సైన్యంలో మహిళా అధికారులకు సైనికదళాల కమాండర్లుగా అవకాశం ఇవ్వాలని, వారికోసం శాశ్వతకమిషన్ ఏర్పాటుచేయాలని సోమవారం సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో గురువారం నరవనె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నామని, సైన్యం లో మహిళలకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో 1993లోనే వారిని చేర్చుకోవడం ప్రారంభించామని చెప్పారు. మహిళలను ఉన్నతస్థాయి పోస్టుల్లో నియమించడానికి చొరవ తీసుకుంటున్నామని, ఇప్పటికే వంద మంది మహిళా సైనికుల్లో తొలిబృందం మిలిటరీ పోలీస్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్నదని వివరించారు.

మహిళా అధికారులకు లేఖలు పంపుతాం

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు శాశ్వత కమిషన్ ఏర్పాటుపై అభిప్రాయాలు తెలుసుకోవటానికి మహిళా అధికారులకు లేఖలు పంపుతున్నట్టు నరవనె చెప్పారు. జమ్ముకశ్మీర్‌లో సైన్యం ఒత్తిడితో ఉగ్రవాద ఘటనలు తగ్గుముఖం పట్టాయని, సరిహద్దులో ఉగ్రవాదం తగ్గడానికి బాహ్యకోణం కూడా ఉన్నదని, పరోక్షంగా పాకిస్థాన్‌లో ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్(ఎఫ్ ఏటీఎఫ్) సమావేశాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ తన వ్యూహాన్ని పునరాలోచించుకోవాల్సి ఉన్నదని, మిత్ర దేశమైన చైనా ఎల్లప్పుడూ సహకరించదనే విషయాన్ని గుర్తించిందని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు ఆర్థిక సహకారం లభించకుండా నిరోధించే ఎఫ్ఏటీఎఫ్, పాకిస్థాన్‌ను గ్రే లిస్టులో కొనసాగించాలని మంగళవారం సిఫారసు చేసిందని గుర్తుచేశారు.

ఆర్టికల్ 371ను రద్దుచేయబోం: అమిత్‌షా

ఈటానగర్, ఫిబ్రవరి 20: ఈశాన్య రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించే ఆర్టికల్ 371ను రద్దుచేయబోమని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టంచేశారు. ఈశాన్య రాష్ట్రాల ప్రత్యేక సంస్కృతిని కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని పునరుద్ఘాటించారు. అరుణాచల్‌ప్రదేశ్ 34వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గురువారం ఈటానగర్‌లో ఏర్పాటుచేసిన సభలో అమిత్‌షా మాట్లాడుతూ.. నరేంద్రమోదీ ప్రధానమంత్రి పదవి చేపట్టడానికి ముందే భౌగోళికంగా ఈశాన్య ప్రాంతం భారతదేశంలో అంతర్భాగంగా ఉన్నప్పటికీ మోదీ ప్రభుత్వం వచ్చాకే దేశంలోని మిగిలిన ప్రాంతాలతో నిజమైన భావోద్వేగ సమైక్యతను పెంచుకున్నదన్నారు. 'జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ని రద్దుచేసిన తర్వాత ఆర్టికల్ 371ను కూడా రద్దుచేస్తారని తప్పుడు ప్రచారం జరిగింది. ఇది ఎప్పటికీ జరిగేది కాదు. అలాంటి ఉద్దేశం ఎవరికీ లేదు' అని అమిత్‌షా స్పష్టంచేశారు. ఈ ప్రాంతంలో అంతర్రాష్ట్ర సరిహద్దు వివాదాలు, తీవ్రవాద సమస్యల పరిష్కారానికి మోదీ సర్కారు కట్టుబడి ఉన్నదని చెప్పారు. శాంతిని నెలకొల్పడానికి వివిధ తీవ్రవాద సంస్థలతో చర్చలను ప్రారంభించామని, ఇటీవల జరిగిన బోడో శాంతి ఒప్పందమే దీనికి ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈశాన్య ప్రాంత అభివృద్ధికి ప్రధాని ప్రాధాన్యమిస్తున్నారని చెప్పారు.

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం పెద్దతండాలో మిరపకాయలు ఏరుతున్న మంత్రి సత్యవతి రాథోడ్

పల్లెప్రగతితో గాంధీజీ కలలు సాకారం

- గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్
- మహబూబాబాద్ జిల్లా కురవి మండలం పెద్దతండాలో పల్లెనిద్ర

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ: సీఎం కేసీఆర్ రూపొందించిన పల్లెప్రగతి కార్యక్రమంతో జాతిపిత మహాత్మా గాంధీ కలలు సాకారమవుతున్నాయని గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం పెద్దతండాలో బుధవారం రాత్రి ఆమె పల్లె నిద్రచేశారు. గురువారం ఉదయం 6 గంటలకు తండాలో మంత్రి సత్యవతిరాథోడ్, జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, స్థానిక సర్పంచి వనజ ప్రతి కాలనీలో కలియదిరిగి ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తండాలోని ప్రతి ఒక్కరిని పలకరిస్తూ మంత్రి సమస్యలు తెలుసుకున్నారు. ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్నానని చెప్పారు. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు సుమారు మూడుగంటలపాటు కాలినడకన గ్రామంలో పర్యటించారు. కొంతమంది ఇంటి ఎదుట పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంలో వారిని పిలిచి వెంటనే శుభ్రం చేయాలని సూచించారు. అనంతరం స్థానిక అధికారులతో గ్రామసమస్యలపై చర్చించారు. వారంలోగా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామంలో సీసీరోడ్ల కోసం వెంటనే నిధులు మంజూరు చేయనున్నట్టు ప్రకటించారు. మంత్రి వెంట పలువురు అధికారులు, టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

చంద్రబాబు ఆస్తి రూ.9 కోట్లు

- మొత్తం కుటుంబ ఆస్తి రూ.119.42 కోట్లు
- కుటుంబసభ్యుల ఆస్తులు ప్రకటించిన నారా లోకేశ్

అమరావతి: టీడీపీ నేత నారా లోకేశ్ గురువారం తమ కుటుంబసభ్యుల ఆస్తుల వివరాలను ప్రకటించారు. ఏపీలోని మంగళగిరిలో గల టీడీపీ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. మొత్తం కుటుంబ ఆస్తి 119.42 కోట్లు కాగా, అప్పులు రూ.26.4 కోట్లుగా ప్రకటించారు. ఇందులో చంద్రబాబు ఆస్తి రూ.9 కోట్లు.. అప్పులు రూ.5.13 కోట్లు కాగా, ఆయన నికర ఆస్తి రూ.3.87 కోట్లు అని తెలిపారు. గతేడాదితో పోలిస్తే చంద్రబాబు ఆస్తులు రూ.87 లక్షలు పెరిగాయన్నారు. తన తల్లి భువనేశ్వరి ఆస్తులు రూ.50.62 కోట్లు కాగా, గతం కంటే ఆమె ఆస్తులు రూ.3 కోట్లు తగ్గాయని చెప్పారు. తన ఆస్తులు రూ.24.70 కోట్లు కాగా, తన ఆస్తి గతం కంటే రూ.2.40 కోట్లు తగ్గిందని వివరించారు. బ్రాహ్మణి ఆస్తి రూ.15.68 కోట్లు అని, తన కుమారుడు దేవాన్ష్ ఆస్తి రూ.19.42 కోట్లుగా లోకేశ్ ప్రకటించారు. తన పేరిట ఉన్న షేర్లను బ్రాహ్మణికి బహుమతిగా ఇచ్చానని పేర్కొన్నారు.

పోలవరం ముంపు అధ్యయనానికి కమిటీ

- పోలవరం పిటిషన్‌పై విచారించిన ఎన్జీటీ
- తెలంగాణలో అధ్యయనానికి ఆదేశం
- ఏప్రిల్ 1కి విచారణ వాయిదా

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పోలవరం ముంపు ప్రాంతంపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశించింది. దీనికోసం కమిటీని వేసింది. పోలవరం ముంపు ప్రాంతాల అంశంపై దాఖలైన పిటిషన్‌ను ఎన్జీటీ గురువారం విచారణకు స్వీకరించింది. ఇప్పటివరకు దీనిపై ఎలాంటి నివేదికలు ఇవ్వకపోవడంతో విచారణ ఏం చేస్తామంటూ ప్రశ్నించింది. విచారణకు ముందు ముంపు ప్రాంతాలపై సమగ్ర విచారణ చేయాలని సూచించింది. అధ్యయనం చేసేందుకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, కేంద్ర పర్యావరణశాఖ, పోలవరం ప్రాజెక్టు అథారిటీతో పాటు ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో కమిటీ నియమిస్తున్నట్టు ఎన్జీటీ ప్రకటించింది. ముంపు ప్రాంతాలు, చర్యలన్నింటినీ అధ్యయనం చేయాలని ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను ఏప్రిల్ 1కి వాయిదా వేస్తున్నట్టు ఎన్జీటీ ధర్మాసనం ప్రకటించింది. అధ్యయనంచేసి ఇచ్చిన నివేదిక అనంతరం తదుపరి విచారణ చేపడుతామని స్పష్టంచేసింది.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

సీడీఎంఏ సత్యనారాయణ హామీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పురపాలక కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనంచేసి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) డాక్టర్ ఎన్ సత్యనారాయణ హామీ ఇచ్చారు. గురువారం ఆయనను హైదరాబాద్‌లో తెలంగాణ మున్సిపల్, కార్పొరేషన్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ వర్కర్లు, ఉద్యోగుల యూనియన్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సీడీఎంఏగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సంఘం అధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ సీడీఎంఏకు వినతిపత్రం సమర్పించారు. అన్ని పురపాలక సంఘాల ఉద్యోగులకు పీఎఫ్, ఈఎస్ఐ అమలుచేయాలని కోరారు. కార్మికులు మరణిస్తే ఖర్చుల కింద రూ.20 వేలు ఇవ్వాలని అభ్యర్థించారు. ఇలా పలు సమస్యలను సీడీఎంఏ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో కుమార స్వామి, మల్లారెడ్డి, మహేశ్, రమేశ్‌గౌడ్, గాదె కుమారస్వామి, శ్రీను, ఏ స్వామి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ వర్సిటీలో

'అగ్రిటెక్ సౌత్-2020'

- రేపు ప్రారంభించనున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- మూడురోజులపాటు జరుగనున్న ప్రదర్శన, సదస్సులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో శనివారం (ఈ నెల 22) నుంచి 24 వరకు అగ్రిటెక్ సౌత్-2020, అగ్రివిజన్-2020 ప్రదర్శన, సదస్సు జరగనున్నాయి. పీజీటీఎస్ఏయూ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్న సదస్సు, ప్రదర్శనలను శనివారం ఉదయం 10 గంటలకు వర్సిటీ ఆడిటోరియంలో ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు ప్రారంభిస్తారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ ఏపీసీ బీ జనార్దన్‌రెడ్డి, వర్సిటీ వీసీ డాక్టర్ వీ ప్రవీణ్‌రావు తదితరులు పాల్గొంటారు. ఈ సందర్భంగా వ్యవసాయరంగంలో టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఇంటెలిజెంట్ అగ్రికల్చర్, రోబోటిక్స్, ఫార్మ్‌మెషినరీ, వాతావరణ మార్పులు, నేల, నీటి సమర్థ యాజమాన్యం, పశుపోషణ, హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, పోస్ట్‌హార్వెస్ట్ మేనేజ్‌మెంట్, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, రైతుల విజయగాథలు తదితరాలపై చర్చిస్తారు. వివిధరంగాల నిపుణులు, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వివిధ విభాగాల శాస్త్రవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు, రైతులు పాల్గొననున్నారు. వ్యవసాయ ప్రదర్శనను వర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించనున్నారు.

1.9 లక్షల ఇండ్లు సిద్ధం

నెరవేరుతున్న పేదల సొంతింటి కల

- గ్రేటర్‌తోసహా రాష్ట్రంలో పంపిణీకి డబుల్ బెడ్‌రూం ఇండ్లు
- కేంద్రం నుంచి రూపాయి రాకున్నా ప్రాజెక్టు పూర్తి
- లబ్ధిదారుల ఎంపికలో పక్కాగా నిబంధనల అమలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పేదలకు రూపాయి ఖర్చులేకుండా ఇచ్చే సర్కారు ఇండ్ల నిర్మాణాలు చివరిదశకు చేరుకుంటున్నాయి. మెజార్టీ బ్లాక్‌ల నిర్మాణం దాదాపు పూర్తయింది. జీవితాంతం కష్టపడినా నెరవేర్చుకోని కలల సౌధం కండ్ల ముంగిటకు వస్తున్నది. పేదలకు రెండు పడకగదుల ఇండ్లు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.18,663 కోట్లతో బృహత్తరమైన ప్రాజెక్టును చేపట్టింది. కేంద్రం నుంచి రూపాయి సాయం రాకున్నా ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు బడ్జెట్‌లో ఎప్పటికప్పుడు నిధులు కేటాయిస్తూ సంకల్పంతో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిచేయిస్తున్నారు. ప్రభుత్వం మొత్తం 2,83,401 డబుల్‌బెడ్‌రూం ఇండ్లను కేటాయించి, పరిపాలనా అనుమతులు జారీచేసింది. ఇందులో 2,60,060 ఇండ్లకు టెండర్లు పిలవగా.. 1,99,001 ఇండ్లకు టెండర్ల ప్రక్రియను పూర్తిచేసి ఆయా కాంట్రాక్టర్లకు అగ్రిమెంట్ చేశారు. వీటిల్లో 1,79,078 ఇండ్ల పనులు ప్రారంభమయ్యాయి. ఈ నెల మొదటివారం నాటికి 1,09,725 ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. ఈ ఇండ్లకు మిషన్‌భగీరథ నల్లాలు, ఇంటిముందు మొక్కలతో సర్వాంగ సుందరంగా తయారయ్యాయి. మరో 32వేల ఇండ్ల నిర్మాణాలు 80 శాతానికి పైగా పూర్తయ్యాయి. కాగా, ఇప్పటివరకే 38,740 ఇండ్లల్లో లబ్ధిదారుల సామూహిక గృహప్రవేశాలు జరిగాయి. జీహెచ్ఎంసీ పరిధిలో 97వేల డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు మొదలుపెట్టగా.. 76,895 ఇండ్లు పూర్తిదశకు చేరుకున్నాయి. జీహెచ్ఎంసీలో 8,052 ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో 18,433 ఇండ్లు పంపిణీకి సిద్ధంగా ఉండగా.. ఇప్పటికే 15,598 ఇండ్లలో సామూహిక గృహప్రవేశాలు నిర్వహించారు. ఇక మున్సిపాలిటీల్లో 14,397 ఇండ్లు నిర్మాణాలు పూర్తిచేసుకుని తయారయ్యాయి. మున్సిపాలిటీల పరిధిలో 15,090 ఇండ్లను ఇప్పటి వరకు లబ్ధిదారులకు అందజేశారు. మరోవైపు ఆయాజిల్లాల్లో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయి. మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, నిర్మల్, సిద్దిపేట, రాజన్నసిరిసిల్ల, సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్ రూరల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేటతోపాటుగా జీహెచ్ఎంసీ పరిధిలో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయి.

దుండిగల్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం అపార్ట్‌మెంట్లు (ఫైల్)

ఇండ్ల పేరిట వసూళ్లు చేస్తే కఠినచర్యలు

డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపుల్లో ప్రభుత్వం పక్కాగా వ్యవహరిస్తున్నది. అర్హులైన లబ్ధిదారులను ఎంపికచేయడంలో పారదర్శకత పాటిస్తున్నారు. ఇటీవల గ్రేటర్‌తోపాటు పలు ప్రాంతాల్లో కొంతమంది దళారులు డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఇప్పిస్తామంటూ వసూళ్లు చేస్తున్నారనే వదంతులతో అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు తీవ్ర హెచ్చరికలు జారీచేశారు. దళారులను ఆశ్రయిస్తే ఇండ్ల కేటాయింపులు నిలిపివేస్తామని కరాఖండిగా చెన్నారు. అర్హులైనవారికి కొంత ఆలస్యమైనా విడుతలవారీగా ఇండ్లు అప్పగిస్తామని, అంతేకానీ దళారులు, ఇండ్లు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పేవారిని నమ్మవద్దని మంత్రులు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు సూచిస్తున్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఇదే విధంగా పారదర్శకత పాటిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

రూ. 18వేల కోట్లతో ప్రాజెక్టు

తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలను మొత్తం 18,663 కోట్లతో చేపట్టింది. వీటిలో ఇప్పటివరకు రూ.7,394.54 కోట్లు వెచ్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,605.05 కోట్లు, మున్సిపాలిటీల్లో రూ.1,139.49 కోట్లు, జీహెచ్ఎంసీలో రూ.4,650 కోట్లు ఖర్చుపెట్టారు. ఒక్కో ఇంటికి రూ.6.29 లక్షల చొప్పున వెచ్చిస్తున్నారు. వీటిలో రూ.5.04 లక్షలు ఇంటి నిర్మాణానికి, రూ.1.24 లక్షలు మౌలిక సదుపాయాల కోసం ఖర్చుచేస్తున్నారు. ప్రత్యేక కాలనీల్లో కొత్తఇండ్లను నిర్మిస్తున్నారు. మోడల్ కాలనీల్లో సీసీ రోడ్లు, రోడ్లకిరువైపులా చెట్లు, ప్రతీ ఇంటిముందూ మొక్కలు నాటుతున్నారు. ప్రభుత్వం నిర్మించి ఇచ్చే రెండుపడక గదుల ఇండ్లకు మిషన్ భగీరథ పైపులైన్లు వేస్తున్నారు. ఇప్పటివరకు నిర్మాణాలు పూర్తయిన ఇండ్లకు ఈ నీటినే అందిస్తున్నారు. ఇందుకోసం అదనంగా ఖర్చవుతున్నా ప్రభుత్వమే భరిస్తున్నది. ప్రతీ ఇంటికి వేర్వురుగా మెట్లు, వాటర్ ట్యాంక్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేస్తున్నారు.

డబుల్‌బెడ్‌రూం ఇండ్ల ప్రగతి నివేదిక

అంశం	మొత్తం	జీహెచ్ఎంసీ	గ్రామీణ ప్రాంతాలు	మున్సిపాలిటీ
మంజూరుచేసిన ఇండ్లు	2,83,401	-	-	-
టెండర్లు పిలిచినవి	2,60,060	1,00,000	1,07,104	52,956
టెండర్లు ఫైనల్ అయినవి	1,99,001	1,00,000	53,465	45,536
పనులు మొదలుపెట్టినవి	1,79,078	97,722	42,822	38,534
గృహప్రవేశాలు పూర్తి	38,740	8052	15,598	15,090
గృహప్రవేశాలకు సిద్ధంగా ఉన్నవి (ఈ నెల మొదటి వారం రిపోర్టు ప్రకారం)	1,09,725	76,895	18,433	14,397
ఇప్పటివరకు వెచ్చించిన ఖర్చు (రూ.కోట్లలో)	7,394.54	4,650	1605.05	1139.49

కేంద్రం సాయం చేయకున్నా..

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి కేంద్రం ఒక్కరూపాయి కూడా సాయం చేయడం లేదు. తెలంగాణ రాకముందు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలకు ఎంతోకొంత సాయం చేసిన కేంద్రప్రభుత్వం తెలంగాణలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు మాత్రం పైసా విదిల్చకుండా మోకాలడ్డుతున్నది. అయినప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పంతో బడ్జెట్‌లో ప్రతిఏటా నిధులు కేటాయిస్తున్నారు. కేంద్రం నిబంధనల ప్రకారం కేవలం ఒక్కగది నిర్మాణానికి మాత్రమే డబ్బులు చెల్లిస్తుంది. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ. 50వేలు, పట్టణప్రాంతాల్లో రూ.75 వేలు వెచ్చించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించారు. ఇవి చాలా ఇరుకుగానూ ఉండేవి. గత పాలకులు నిర్మాణాలు చేయకుండానే బిల్లులు తీసుకున్నారు. కానీ, తెలంగాణ ప్రభుత్వం లబ్ధిదారుల నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయకుండా లక్షలు వెచ్చించి రెండు పడక గదుల ఇంటిని అందజేస్తున్నది. ఈ పథకం దేశ స్థాయిలో గుర్తింపు పొందింది. మన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల టెక్నాలజీని జాతీయస్థాయిలో అభినందించారు. బీజేపీ అధికారంలోఉన్న రాష్ట్రాల కంటే ఎక్కువ నిధులతో చేపట్టిన రాష్ట్రంలోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలే వేగంగా సాగుతున్నట్టు కేంద్రం గతంలో నివేదికల్లో వెల్లడించింది.

రాజస్థాన్‌లో దళితులపై హింస

ఏడుగురు అరెస్ట్.. పోలీసుల అదుపులో మరో ఏడుగురు అనుమానితులు

ఘటనపై దద్దరిల్లిన అసెంబ్లీ.. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి.. రాహుల్ ట్వీట్

జైపూర్, ఫిబ్రవరి 20: రాజస్థాన్‌లో ఇద్దరు దళితులను తీవ్రంగా హింసించిన ఘటనలో ఏడుగురిని అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరో ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు. నాగౌర్ జిల్లా పంచౌడీ పోలీస్ స్టేషన్ పరిధిలోని కరను గ్రామంలో ఈ నెల 16న ఈ ఘటన జరిగింది. స్థానిక బైక్ సర్వీస్ ఏజెన్సీలో దొంగతనం చేశారనే నెపంతో ఇద్దరు దళిత యువకులను సిబ్బంది కట్టేసి బెల్టులతో తీవ్రంగా కొట్టారు. ఆ తర్వాత మర్మాంగాలపై పెట్రోల్ చల్లి హింసించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇప్పటివరకు ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశామని, మరో ఏడుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నామని నాగౌర్ డీఎస్పీ ముకుల్ శర్మ తెలిపారు. అదేసమయంలో బైక్ సర్వీస్ ఏజెన్సీ నుంచి డబ్బులు చోరీ అయిన కేసు కూడా నమోదైందని చెప్పారు. మరోవైపు ఈ ఘటనపై గురువారం రాజస్థాన్ అసెంబ్లీలో చర్చ జరిగింది. ప్రతిపక్ష రాష్ట్రీయ లోక్‌తంత్ర పార్టీ (ఆర్ఎల్పీ) సభ్యులు నారాయణ్ బేణివాల్, పుఖ్రా జ్, ఇంద్రా దేవి అసెంబ్లీ హాల్‌లో ప్లకార్డులు ప్రదర్శించారు. బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. అనంతరం వాకౌట్ చేశారు. అసెంబ్లీ ఆవరణలో బైఠాయించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని బీజేపీ విమర్శించింది. ఈ నేపథ్యంలో సీఎం అశోక్ గెహ్లోట్ స్పందిస్తూ.. నిందితులపై చర్యలు తీసుకుంటున్నామని, ఎవరినీ వదిలేది లేదని స్పష్టం చేశారు. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నదని డిప్యూటీ సీఎం సచిన్ పైలట్ ట్వీట్ చేశారు. మరోవైపు నాగౌర్ ఘటనను కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఖండించారు. దళితులపై దాడిని క్రూరమైన చర్యగా అభివర్ణించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ ట్వీట్ చేశారు. రాహుల్ ట్వీట్‌పై బీజేపీ మండిపడింది. 'రాహుల్ గాంధీ కేవలం ట్వీట్లతోనే పనిచేస్తారు. ఆయన మాటలను రాష్ట్రప్రభుత్వంలోని ఎంత మంది.. ఎన్నిసార్లు విన్నారో మనం చూస్తూనే ఉన్నాం. కనీసం రాహుల్ ట్వీట్ తర్వాతైనా గెహ్లోట్ ప్రభుత్వం స్పందిస్తే ప్రజలకు న్యాయం లభిస్తుంది' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సతీశ్ పూనియా మీడియాతో పేర్కొన్నారు.

దళిత యువకుడిని తాళ్లతో కట్టేసిన దృశ్యం

పార్టీ నాయకత్వానికి ఎన్నికలు నిర్వహించాలి

సీడబ్ల్యూసీని కోరిన కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్

న్యూఢిల్లీ: కార్యకర్తల్లో ఉత్సాహం పెంచేందుకు.. ఓటర్లకు స్ఫూర్తి కలిగించేలా పార్టీలో నాయకత్వ స్థానాలకు ఎన్నికలను నిర్వహించాలని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)ని గురువారం కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వ లేమి అనే పెద్ద సవాలును ఎదుర్కొంటున్నదని, నెలలు గడుస్తున్నా కొత్త అధ్యక్షుడిని వెతకడంలో సీనియర్ నాయకులు విఫలమయ్యారని, వారంతా 'పిల్లి మెడలో గంట ఎవరు కట్టాలని భయపడుతున్నారు' అంటూ పార్టీలో తన సహచరుడు, మాజీ ఎంపీ సందీప్‌దీక్షిత్ వ్యాఖ్యల అనంతరం శశిథరూర్ పైవిధంగా ట్వీట్ చేశారు. సందీప్‌దీక్షిత్ బహిరంగంగా చెప్పిందే, పార్టీలో బాధ్యతగల ఉన్నత పదవుల్లో ఉన్నవారు, దేశవ్యాప్తంగా ఉన్న డజన్లకొద్దీ నాయకులు చాటుగా అంటున్నారని ఆయన తెలిపారు. కార్యకర్తల్లో ఉత్సాహం పెంచేందుకు, ఓటర్లలో ప్రేరణ కలిగించేందుకు పార్టీలో నాయకత్వ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని తాను సీడబ్ల్యూసీని మరోసారి కోరుతున్నానని థరూర్ చెప్పారు. 'ఎవరు ఓటెయ్యాలి, దేని కోసం అని కొందరు ప్రశ్నించారని, దానికి ఏఐసీసీ తోపాటు పీసీసీ ప్రతినిధుల జాబితాలోని 10,000 మంది పార్టీ కార్యకర్తల మధ్య ఎన్నికలు జరుగాలని ఎనిమిది నెలల కిందట చెప్పినదే మళ్లీ సూచిస్తానని చెప్పారు. ఢిల్లీ అసెంబ్లీకి జరిగిన తాజా ఎన్నికల్లో పార్టీ నిరాశాజనక పనితీరుతో కొందరు నాయకులు బహిరంగంగానే విమర్శలకు దిగడం పార్టీ నాయకత్వ ఎన్నికలపై చర్చకు కారణమైంది.

పెండ్లి ట్రాక్టర్ బోల్తా..

నలుగురి మృతి

ఏపీలోని గుంటూరు జిల్లాలో ఘోరం

అమరావతి: పెండ్లి ట్రాక్టర్ బోల్తా పడి నలుగురు మృత్యువాతపడిన ఘటన ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో గురువారం చోటుచేసుకున్నది. జిల్లాలోని చుండూరు మండలం మాలపల్లికి చెందిన 50 మంది ట్రాక్టర్‌లో తెనాలి మండలంలోని చినరావూరుకు పెండ్లికి వెళ్లి తిరిగి వస్తున్నారు. కూచిపూడి- పరిమి రోడ్డులో చినపరిమి వద్దకు రాగానే మూలమలుపు వద్ద పెండ్లి బృందంతో వెళ్తున్న ట్రాక్టర్ ఒక్కసారిగా బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృత్యువాతపడగా, కొ

VIACOM 18 STUDIOS
మహా శివరాత్రి శుభాకాంక్షలు
RELEASING ON FEB 28TH
VIACOM18 STUDIOS PRESENTS IN ASSOCIATION WITH ANTO JOSEPH FILM COMPANY
DULQUER SALMAAN IN
కనులు కనులను దోచాయంటే
PRODUCED BY VIACOM18 STUDIOS & ANTO JOSEPH FILM COMPANY
WRITTEN AND DIRECTED BY DESINGH PERIYASAMY
KFC
KFC ENTERTAINMENT RELEASE

YNOT STUDIOS
YNOT STUDIOS & RELIANCE ENTERTAINMENT PRESENT
RELIANCE Entertainment
DHANUSH
జగమే తంత్రం
A KARTHIK SUBBARAJ CHITRAM
PRODUCED BY S SASHIKANTH
MUSIC SANTHOSH NARAYANAN CO PRODUCER CHAKRAVARTHY RAMACHANDRA
GA2UV RELEASE
MAY 2020

LAKSH & DIGANGANA IN
CHADALAVADA BROTHERS PRESENTS
వలయం
నేడే విడుదల
WRITER & DIRECTOR RAMESH KADUMULA
PRODUCER PADMAVATHI CHADALAVADA
MUSIC SHEKAR CHANDRA
D.O.P RAMAKRISHNA S
EDITING : UPENDRA
ART : BRAHMA KADALI
STUNTS : DRAGON PRAKASH
PRO : VAMSHI SEKHAR
PUBLICITY DESIGN OMKAR KADIYAM
U/A

PDV PRASAD PRESENTS
SITHARA ENTERTAINMENTS
నేడే విడుదల
ఇష్క్
SINGLE FOREVER
SURYADEVARA NAGA VAMSI VENKY KUDUMULA
SAI SRIRAM MAHATI SWARA SAGAR NAVIN NOOLI
SAHI SURESH VENKAT S.VENKATARATHNAM (VENKAT)
GEMINI ADITYA MUSIC